ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-2-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 6, పేజీలు : 10+4 వెల : 6.50

**232 చైనా యాప్‌లపై కేంద్రం వేటు!** 5లో

**కేంద్ర ఉద్యోగులకు కరవు భత్యం పెంపు**

# దేశంలో మార్పు కోసం



ఆదివారం నాందేడ్‌లో బహిరంగసభకు హాజరైన అశేష ప్రజానీకం



నాందేడ్‌లో ఆదివారం మీడియాతో సిఎం కెసిఆర్. చిత్రంలో మంత్రి ఇంద్రకరణ్ తదితరులు

## అదానీపై పార్లమెంట్‌లో జవాబివ్వాలి

### జలవిధానం మార్చేస్తాం: మీడియాతో సిఎంకెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి5:** సాధారణ వ్యాపారి అదానీ.. రెండేళ్లలోనే ప్రపంచ కుబేరుల్లో మూడో స్థానానికి ఎలా ఎదిగారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రశ్నించారు. ప్రధాని నరేంద్రమోడీ మిత్రుడైన అదానీ అంత వేగంగా ఎలా ఎదిగారని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద భీమా సంస్థ ఎల్ఐసి లాభాల్లో కొనసాగుతుండగా, దాన్ని ఎందుకు అమ్ముతున్నారని కెసిఆర్ ప్రశ్నించారు. 'అదానీ కంపెనీల్లో ఎల్ఐసి ≫7

## అధికారమిస్తే 24 గంటల విద్యుత్

### భారత్ పేద దేశం కాదు.. అమెరికా కంటే సంపన్నం

**నాగలి పట్టే చేతులు శాసనాలు చేయాలి**

**నాందేడ్ బహిరంగ సభలో సిఎం కెసిఆర్**

**బిఆర్ఎస్‌లో చేరిన పలువురు మహారాష్ట్ర నేతలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి5:** దేశ పరిస్థితులను చూసిన తర్వాత టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చామని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. దేశంలో మార్పు తీసుకొచ్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పార్టీని దేశమంతటా విస్తరించాలనే లక్ష్యంతో ఆదివారం నాందేడ్‌లోని సచ్‌ఖండ్ బోడ్ మైదానంలో ఏర్పాటు చేసిన ≫2



## రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ నేడే

### ఆమోదించిన కేబినెట్

**వృద్ధిరేటు 15 శాతం పైనే**

**కెటిఆర్ ప్రసంగానికి మంత్రులు, అధికారులు అభినందన**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి5:** ఈ ఏడాది ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఈ దఫాలో కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న చివరి బడ్జెట్ ఇదే. దీంతో ఎన్నికల బడ్జెట్‌ను ప్రవేశ పెట్టేందుకు సర్కార్ సిద్ధమైంది. ఎన్నికల కోణంలో మరోమారు భారీ పద్దునే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చివరి త్రైమాసికం కొనసాగుతోంది. మొదటి తొమ్మిది నెలల ఆదాయం,రాబడులు,కేంద్రం నుంచి వచ్చిన నిధులు,వచ్చేందుకు అవకాశం ఉన్న మొత్తం,తదితరాలను బేరీజు వేసుకొని..రానున్న ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ తీసుకురానున్నారు. ఈ మేరకు 2023-24 వార్షిక సంవత్సరానికి భారీ అంచనాలతో దాదాపుగా 3 లక్షల కోట్ల వరకు లేదా 3 లక్షల 10 కోట్ల వరకు బడ్జెట్‌ను ప్రవేశ పెట్టే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం నడుస్తున్న 2022-23 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం భారీ అంచనాలతో 2లక్షల 56వేల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది, ఈ ఏడాది లక్షా 93వేల 29 కోట్ల రెవెన్యూ రాబడులు అంచనా వేయగా, డిసెంబర్ చివరి నాటికి అంచనాలకు అనుగుణంగానే ఖజానాకు సమకూరాయి. వాణిజ్య పన్నులు,ఎక్సైజ్,స్టాంపులు- రిజిస్ట్రేషన్లు, రవాణా పన్ను తదితరాల ద్వారా ఆశించిన ఆదాయం ఖజానకు ≫2



**పాక్ మాజీ అధ్యక్షుడు**

## ముషార్రఫ్ కన్నుమూత

### దుబాయ్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస

**దుబాయి, ఫిబ్రవరి 5:** పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్‌ముషారఫ్(79) కన్నుమూసారు. దుబాయ్‌లోని అమెరికన్ ఆసుపత్రిలోచికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గడచిన కొంతకాలంగా అనారోగ్యంతో ఆయన బాధపడుతున్నారు. ముషారఫ్ మృతితో పాకిస్థాన్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతికి పలువురు సంతాపాలుప్రకటించారు. ఆయన కుటుంబానికి తమ ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేసారు. 1943 ఆగస్టు 11వతేదీ ముషారఫ్ దేశ విభజనకు ముందు ఢిల్లీలో పుట్టారు. దేశ విభజన తర్వాత ముషారఫ్ కుటుంబం పాకిస్తాన్‌కు వెళ్లిపోయి అక్కడ స్థిరపడిందిజ. 2001నుంచి 2008 వరకూ పాకిస్తాన్ అధ్యక్షుడిగా ముషారఫ్ పనిచేసారు. సైన్యంలో చేరిన ముషారఫ్ అక్కడ అంచలంచెలుగా ఎదిగి పాక్‌సైనిక దళాల ప్రధాన అధిపతిగాపనిచేసారు. 1999లో ఆర్మీచీఫ్‌గా ఉన్న సమయంలో అప్పటి ప్రధానినవాజ్‌షరీఫ్ ఆధ్వర్యంలోని ముస్లింలీగ్‌ప్రభుత్వంపై తిరుగుబాటు చేసారు. రెండేళ్లపాటు సైనికపాలకునిగా పనిచేసిన ముషారఫ్ ఆ ≫2

## నిజామాబాద్‌లో భూప్రకంపనలు

రిక్టర్ స్కేలుపై 3.1గా నమోదు 3లో

హైదరాబాద్ పేలుళ్ల కేసు

## ఎన్ఐఎకు బదిలీ

### ముగ్గురు ఉగ్రవాదులు ఇప్పటికే జైల్లోకి

### పాక్‌లోని వారి సమాచరులపై నిఘా



**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ముంబాయి తరహాలో హైదరాబాద్‌లో వరుస బాంబు దాడులకు జరిగిన కుట్ర కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ)కు బదిలీ చేశారు. దీంతో పాటు ఇప్పటి వరకు ఈ కేసుకు సంబంధించి హైదరాబాద్ పోలీసుల విచారణలో వెలుగు చూసిన అంశాలను ఎన్ఐఎకు అప్పగించారు. దేశ వ్యాప్తంగా ఉగ్ర దాడులకు పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఐ) పన్నిన కుట్రలను గత ఏడాది దసరా పండగ సందర్భంగా భగ్నం చేసిన పోలీసులు ఈ క్ర మంలో ఇతర ఉగ్ర సంస్థలతో పాటు వాటి సానుభూతిపరులపై నిఘా వుంచగా హైదరాబాద్ పోలీసులకు ముగ్గురు కరుడుగట్టిన ఐఎస్ఐ ఉగ్రవాదులు పట్టుబడడం తె లిసిందే. మలక్‌పేట్‌లోని మూసారాంబాగ్‌కు చెందిన అబ్దుల్ జాహెద్ అలియాస్ మోటు (40), అదే ప్రాంతంలోని అక్బర్‌బాగ్‌కు చెందిన మహమ్మద్ సమీరుద్దీన్ అలి యాస్ అబ్దుల్ సమీ (39), హుమాయూన్ నగర్‌కు చెందిన మాజ్ హసన్ ఫారూక్ అలియాస్ మాజ్ (29) అనే ముగ్గురు ఉగ్రవాదులు జంట నగరాలలో దసరా పండగ వేళ నగరంలో జనం ఎక్కువగా వుండే ప్రాంతాలలో గ్రేనేడ్లతో దాడులు చేసి మారణహోమం సృష్టించాలని వ్యూహం రచించి చివరి నిమిషంలో దొరికిపోవడం విదిత మే. ఈ ముఠాకు జాహెద్ నాయకుడు. ఇతనిపై అనేక ఉగ్ర కేసులున్నాయి. ఇందులో 2005లో బేగంపేట్‌లో అప్పట్లో వున్న సిటీ టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై జరిగిన ఆత్మాహుతి దాడి కేసు కూడా వుంది. ఈ కేసులో ఆత్మాహుతి బాంబర్‌గా వున్న బంగ్లాదేశ్‌కు చెందిన దాలిన్‌తో పాటు ఇతన్ని అడ్డుకున్న హోం గార్డు సత్యనారాయణ కూడా బలయ్యాడు. ఈ ఘటన అప్పట్లో సంచలనం రేపింది. ఈ కేసులో జాహెద్ సహా అనేక మంది నిందితులున్నారు. కాగా ఈ ఘటన తరువాత జాహెద్ అరెస్ట యి బెయిలుపై విడుదలై పారిపోయి అజ్ఞాతంలో వుంటూ పాకిస్తాన్‌లోని ఐఎస్ఐ ఉగ్రవాదులతో కలిసి హైదరాబాద్‌లో బాంబు దాడులకు కుట్రలు పన్నుతూనే వున్నా డు. ఈ క్రమంలో పాకిస్తాన్‌లోని ఉగ్రవాదుల నుంచి జాహెద్‌కు భారీగా నిధులతో పాటు హ్యాండ్ గ్రానేడ్లు అందాయి. ఈ గ్రానేడ్లను వాడి దసరా రోజున జంట నగరా లలో విధ్వంసం సృష్టించేందుకు జాహెద్ వ్యూహం రచించాడు. ఇందుకుగానూ తనకు ≫2



## నేటి నుంచి 'హాత్ సే హాత్'

### జోడో యాత్రకు రేవంత్ సిద్ధం

**రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు థాకరే**

**హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హాత్ సే హాథ్ జోడో అభియాన్ పాదయాత్రలు సోమవారం నుంచి ప్రారంభం అవుతున్నాయని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే తెలిపారు. ఆదివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మేడారంలో టిపిసిసి అధ్యక్షులు అక్కడ ముఖ్య నాయకులు పాదయాత్రలో పాల్గొంటారన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రలో చేసిన ప్రధాన ప్రసంగాలను బిజెపి ఎనిమిదేళ్లలో దేశంలో చేసిన ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను చార్జ్‌షీట్ రూపంలో జనంలోకి తీసుకుని వెళ్తామన్నారు. ఇక్కడ కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన, అవినీతి, అక్రమాలు, ప్రజావ్యతిరేక పనులపై చార్జ్ షీట్ విడుదల చేశామని, వీటిని ప్రజల్లోకి తీసుకుని వెళ్తామన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ సమావేశాలు కొనసాగున్న దృష్ట్యా ఆయా సభ్యులు ఇప్పుడు పాదయాత్రంలో వెసులుబాటు తీసుకుని పాల్గొంటారన్నారు. రేవంత్‌రెడ్డి పాదయాత్రలో పాల్గొంటున్నందున పార్లమెంటులో పాల్గొనే అవకాశం లేదన్నారు. అందరూ నాయకులు వారివారి నియోజకవర్గ వర్గాల్లో పాదయాత్ర చేస్తారన్నారు. వారివారి అవకాశాలను బట్టి ఇతర ప్రాంతాలలో కూడాపాల్గొంటారన్నారు. పాదయాత్రంలో జనంతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుంటారన్నారు. ప్రతిఇంటికి హాత్ సే హాత్ జోడో పోస్టర్‌ను అంటించి ఈ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎదిరించడానికి కాంగ్రెస్‌తో హాత్ చేయి కలపాలనికోరుతున్నామని, పాదయాత్ర పెద్ద ఎత్తున విజయవంతం అవుతుందన్నారు.

టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సోమవారం నుంచి పాదయాత్ర చేపట్టనున్నారు. హాత్ సే హాత్ జోడో అభియాన్‌లో భాగంగా ఈ పాదయాత్రను చేపడుతున్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయం నుంచి పాదయాత్ర ప్రారంభం కానుంది. ఉదయం 8గంటలకు హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి పాదయాత్రకు బయలు దేరనున్నారు. వరంగల్ హైవే మీదుగా ≫2

## ఔటర్‌పై డివైడర్‌ను ఢీకొన్న కారు..

ఇద్దరు మృతి 3లో

## నాందేడ్‌లో తుస్సుమన్న బిఆర్ఎస్ జాతీయ సభ

### పట్టించుకోని మహారాష్ట్ర జనం

**బిజెపి రాష్ట్ర చీఫ్ సంజయ్‌కుమార్**



**హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని నాందేడ్‌లో బిఆర్ఎస్ నిర్వహించిన జాతీయ సభ తుస్సుమందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. బిఆర్ఎస్ సభను మహారాష్ట్ర ప్రజలు పట్టించుకోలేదన్నారు. 30 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులు, ఇద్దరు ఎంపిలు 25రోజులుగా నాందేడ్‌లో మకాం వేసి ఏర్పాట్లు చేసినా అట్టర్ ప్లాప్ అయిందన్నారు. చివరకు తెలంగాణ సరిహద్దు జిల్లాల నుంచి ఒక్కొక్కరికి రూ.500లు ఇచ్చి జనాన్ని పట్టుకొచ్చి నాందేడ్ వేదికగా కెసిఆర్ పెద్ద డ్రామా చేశారన్నారు. తెలంగాణలోనే అతీగతీ లేదు, నాందేడ్‌లో బిఆర్ఎస్‌ను ఎవరు పట్టించుకుంటారన్నారు. పెద్దపెదద నాయకులు ఎవరెవరో చేరతానని ప్రచారం చేసుకున్నా, చివరకు చేరిని అరకొక నాయకులంతా అవుట్ డేడెట్ వాళ్లే అన్నారు. సొంత ఊరిలోనూ 10 ఓట్లు కూడా వేసుకోలేని నాయకులే ఉన్నారు. వేల సంఖ్యంలో బిఆర్ఎస్ కండువాలు తీసుకుపోతే ఆ కండువాలు పట్టుకుని కెసిఆర్ నిలబడ్డా, ఎవరూ రాక విసుక్కున్నారంటూ బిఆర్ఎస్ పరిస్థితి ఏమిటో అర్థమవుతుందన్నారు. మహారాష్ట్రలోని రైతులు ఆత్మహత్యల గురించి కెసిఆర్ ప్రస్తావించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది. తెలంగాణ జనాభాలో పోలిస్తే మహారాష్ట్ర జనాభా మూడు రెట్లు ఎక్కువ అన్నారు. రైతు ఆత్మహత్యల్లో తెలంగాణ దేశంలోనే 4వ స్థానంలో ఉందన్నారు. రెండుసార్లు అధికారమిస్తే ఆత్మహత్యలను నిలువరించలేకపోయిన అసమర్థుడు ≫2


## కేంద్రం చేతుల్లోకి జెన్‌కోలు?

**ఆదేశాల మేరకే ఉత్పత్తి, సరఫరా**

**రికార్డు స్థాయికి విద్యుత్ డిమాండ్**

**బొగ్గు ఉత్పత్తిలో 12.94 శాతం వృద్ధి**

### పూర్తి సామర్థ్యంతో బొగ్గు ఆధారిత పవర్ ప్రాజెక్టులు



**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** దేశంలో వచ్చే కొద్ది రోజుల్లో విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయిలో పెరుగుతుందని విద్యుత్ మంత్రిత్వ శాఖ అంచనా వేస్తోంది. ఈ వేసవి కాలంలో విద్యుత్ డిమాండ్ దాదాపు 225 గిగావాట్లకు చేరుతుందని లెక్కకట్టింది. వేసవి రాకముందే ఈ ఏడాది జనవరి నెలలోనే విద్యుత్ వినియోగం 13 శాతం వృద్ధితో 126.16 బిలియన్ యూనిట్లకు చేరింది. ఇక ఎండలు తీవ్రతరం అయితే విద్యుత్‌కు మరింత డిమాండ్ పెరిగి బొగ్గు అత్యవసరం కాబోతోంది. ఈ నేపథ్యంలో ఇందుకు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తిని పెంచడం, విదేశాల నుండి 6 శాతం దిగుమతి చేసుకోవడం వంటి వాటి ప్రత్యమ్నాయ చర్యలు చేపట్టింది. దేశంలో కేవలం దిగుమతి చేసుకున్న బొగ్గు ద్వారానే 17600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ నేపథ్యంలో దేశంలోని అన్ని థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు కరెంటు ఉత్పత్తి చేయాలని ఇటీవల ఆదేశించింది. అనివార్య కారణాల వల్ల ఏదేని పరిస్థితుల్లో విద్యుత్ సంక్షోభం తలెత్తితే అవసరమైతే విద్యుత్ చట్టంలోని సెక్షన్ 11 ప్రకారం చర్యలు చేపట్టాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఆ శాఖ అధికారవర్గాల ద్వారాతెలిసింది. ఈ సెక్షను అమల్లోకి తీసుకువచ్చినట్లయితే దేశంలోని విద్యుత్ ఉత్పత్తి సంస్థలు (జెన్‌కోలు) నియంత్రణ మొత్తం కేంద్ర విద్యుత్ మంత్రత్వ శాఖ చేతుల్లోకి వెళుతుంది. విద్యుత్ ఉత్పత్త నుండి సరఫరా వరకూ అన్నీ కేంద్రం ఆదేశాల మేరకే జరుగుతాయి. కాగా వేసవిలో విద్యుత్ డిమాండ్ 225 గిగావాట్లకు చేరుకునే వీలుండటంతో, దీన్ని దృష్టిలో ఉంచుకుని పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు బొగ్గు దిగుమతికి, బ్లెండింగ్‌కు కేంద్రం సిద్ధమైంది. కాగా 2023-24 ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో బొగ్గు నిల్వల్లో 24 మిలియన్ టన్నుల వరకూ లోటు ఉంటుందని అంచనా. వీటన్నింటి దృష్ట్యా దేశీయ బొగ్గుతో పాటు, దిగుమతి చేసుకున్న వాటితో సహా బొగ్గు ఆధారిత (ఐసిబి) పవర్ ప్లాంట్లు పూర్తి సామర్థ్యంతో పనిచేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటికే ఈ ఏడాది విద్యుత్ ≫2

## ముషార్రఫ్ కన్నుమూత

≫ తర్వాత పాకిస్థాన్ పగ్గాలుచేపట్టారు. అభిశంసనను తప్పించుకునేందుకు ఆయన తన పదవికి రాజీనామాచేసారు. షరీఫ్ తిరిగి అధికారంలోకి వచ్చాక ముషారఫ్ పాకిస్థాన్‌నుంచి పారిపోయి దుబాయ్‌లో తలదాచుకున్నారు. 2016 నుంచి ముషారఫ్ దుబాయిలోనే ఆశ్రయం పొందుతున్నారు. గడచిన కొద్దికాలంగా అమైలా యిడోసిస్ అనే అత్యంత అరుదైన అస్వస్థతతో ముషారఫ్ బాధపడుతున్నారు. చికిత్స పొందు తూనే ఆయన మరణించినట్లు కుటుంబసభ్యులు ప్రకటించారు. కార్గిల్‌యుద్ధానికి ప్రధాన కారకుడు ముషారఫ్ అని చెడుతూ ఉంటారు. .

## నేటి నుంచి 'హాత్ సే హాత్'

≫ ములుగుకు రేవంత్‌రెడ్డి బయలుదేరనున్నారు. ఉదయం ములుగులో గట్టమ్మ, సాయిబాబా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టి, 12గంటలకు పాదయాత్ర నప్రారంభం కానుంది. మేడారం నుంచి కొత్తూరు, నార్లాపూర్, ప్రాజెక్టు నగర్ వరకు పాదయాత్ర చేపట్టి, మధ్యాహ్నం 2 నుంచి 2.30 వరకు ప్రాజెక్టునగర్‌లో భోజన విరామం చేపట్టారు. ప్రాజెక్టునగర్ నుంచి మధ్యాహ్నం 2.30గంటలకు పాదయాత్ర ప్రారంభమై, 4.40 గంటల నుంచి 5.గంటల వరకు టీ విరామం, తరువాత పస్రా జంక్షన్‌లో సాయంత్రం 5గంటల నుంచి 6గంటల వరకు కార్నర్ మీటింగ్ నిర్వహించనున్నారు. తిరిగి సాయంత్రం 6గంటలకు పస్రా నుంచి పాదయాత్ర ప్రారంభం కానుంది.

## తుస్సుమన్న బిఆర్ఎస్ సభ

≫ అన్నారు. సొంత నియోజకవర్గమైన గజ్వేల్‌లోనే రైతు ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో సగటున రెండు రోజులకో రైతు ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. ఇవన్నీ దారి పెట్టి రైతులను ఉద్ధరిస్తానని చెబుతుంటే తెలంగాణ రైతులు నవ్వుకుంటున్నారన్నారు. శివాజీ జన్మస్థలం నుంచి బిఆర్ఎస్ యాత్రలు స్టార్ట్ చేస్తారనడం సిగ్గుచేటు అన్నారు. శివాజీహిందూ సామ్రాజ్యాన్ని స్థాపించడాన్నారు. లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఒక్క పిలుపునిస్తే దేశమంతా కదిలింది. కెసిఆర్ ఈ రోజు ఒక్కటి మాత్రం నిజం చెప్పారన్నారు. బిఆర్ఎస్ పార్టీ కాదు, మిషన్ అని అన్నాడు. ఇది నిజమేనని, ఒక అవినీతి మిషన్, ప్యామిలీ మిషన్, కమిషన్ మిషన్, మీ కటుంబం అంతా అబద్దాలకోరులే అన్నారు. తెలంగాణ ప్రజలకు కెసిఆర్ సంగతి అర్ధమైందన్నారు. ఇది తెలిసి తట్టాబుట్ట సర్దుకుని కొత్త దుకాణం పేరుతో కెసిఆర్ దేశమంతా తిరుగుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణాలో బిఆర్ఎస్‌ను సమాధి చేయడం ఖాయం అన్నారు.



ఆదివారం నాందేడ్‌లో సిఎం కెసిఆర్‌కు కరవాలం అందజేస్తున్న దృశ్యం



నాందేడ్ గురుద్వారాలో సిక్కు వేషధారణలో కెసిఆర్



నాందేడ్‌లో ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేస్తున్న దృశ్యం

# మార్పు కోసం

≫ బహిరంగ సభకు కెసిఆర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మహారాష్ట్రలోని పలువురు నాయకులకు బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ.... ఛత్రపతి శివాజీ,అంబేద్కర్,పూలే వంటి మహనీయులకు జన్మనిచ్చిన పుణ్యభూమి మహారాష్ట్రలో సభ నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. 'దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లయింది. ఎన్నో ప్రభుత్వాలు మారాయి. ఎందరో నేతలు ఎన్నో మాటలు చెప్పారు. కానీ, ఆ మేరకు మార్పులు రాలేదు. 75 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా కనీసం తాగునీరు,విద్యుత్ ఇవ్వలేని పరిస్థితులు ఉన్నాయి. మహారాష్ట్రలో ఎందరో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. రైతులు ఎంతో కష్టపడి పంటలు పండించినప్పటికీ ఆత్మహత్యలు తప్పట్లేదు. అందుకే అబ్‌కీ బార్.. కిసాన్ సర్కార్' నినాదంతో బిఆర్ఎస్ వచ్చింది. ఎన్నాళ్లో ఎదురు చూశాం,ఇప్పుడు సమయం వచ్చింది. నాగలి పట్టే చేతులు... శాసనాలు చేయాల్సిన రోజులు వచ్చాయి' అని కెసిఆర్ అన్నారు.మంత్రులు, ప్రధాన మంత్రులు,ముఖ్యమంత్రులు ఎందరో మారారు.మనమే వాళ్లను పదవుల్లో కూర్చోబెట్టాం, వారు భారీ భారీ ప్రసంగాలు ఇస్తారు, కానీ జరిగింది శూన్యం పేర్కొన్నారు. పార్టీలు మారినా దేశంలో మార్పు రాలేదు. బిఆర్ఎస్‌కు దేశ వ్యాప్తంగా మద్దతు లభిస్తోందని,. దేశంలో మార్పు తీసుకురావడానికే జాతీయ రాజకీయాల్లోకి వచ్చామని,

**రాజకీయ పోరాటం కాదు... జీవన్మరణ పోరాటం**

ఎన్నికల్లో గెలవాల్సింది నేతలు కాదని, ప్రజలు,రైతులు గెలవాలని సిఎం కెసిఆర్ అన్నారు. 'భారత్ పేదదేశం ఎంత మాత్రం కాదు, భారత్ అమెరికా కంటే ధనిక దేశం. భారత్‌లో సమృద్ధిగా వనరులు ఉన్నప్పటికీ... ప్రజలు వంచనకు గురవుతున్నారు. భారత్‌లో ఉన్నంత సాగుయోగ్యమైన భూమి ఇంకెక్కడా లేదు. భౌగోళికంగా అమెరికా మన కంటే రెండున్నర రెట్లు పెద్దది, కానీ వవారి వద్ద వ్యవసాయ యోగ్యమైన భూమి 29శాతం మాత్రమే ఉంది, చైనా మనకంటే ఒకటిన్నర రెట్లు పెద్దది కానీ వ్యవసాయయోగ్య భూమి కేవలం 16శాతం మాత్రమే ఉంది. మొత్తం ప్రపంచంలో భారత దేశంలో మాత్రమే 50శాతం వ్యవసాయ యోగ్యమైన భూమి ఉంది. దేశం భౌగోళిక విస్తీర్ణం 83 కోట్లఎకరాలు,ఇందులో 41 కోట్ల ఎకరాలు భూమి వ్యవసాయ యోగ్యంగాఉంది. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం తేల్చిన గణాంకాలు, 50వేల టిఎంసీల నీరు సముద్రం పాలవుతుంటే నాయకులు తమాషా చూస్తున్నారు. ఎన్నోచోట్ల తాగునీటి కటకట. మహారాష్ట్రలో గోదావరి, కృష్ణా, ప్రవర, పూర్ణ, పెన్‌గంగ, వార్ధా,ఘట ప్రభా, మంజీర,భీమా, ప్రాణహిత, ఇంద్రావతి వంటి ఎన్నో నదులు ప్రవహిస్తున్నా నీటి కరువు ఎందుకు? స్వాతంత్ర్యం తర్వాత 54 ఏళ్ల కాంగ్రెస్. 16 ఏళ్ల బిజెపి పాలించాయి. ఆ పార్టీలు ఏం సాధించాయి.ఆ రెండు పార్టీలు పరస్పరం అవినీతి ఆరోపణలు చేసుకుంటూ ఉంటాయి. నువ్వు అంత తిన్నావంటే.. నువ్వు ఇంత తిన్నావని తిట్టుకుంటాయి' అని కెసిఆర్ విమర్శించారు. మాంజాలు,పతంగులు,దైవ ప్రతిమలు చివరకు జాతీయ జెండాలు కూడా చైనా నుంచే వస్తున్నాయన్న కెసిఆర్.. దేశమంతటా చైనా బజార్లు ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. నాందేడ్‌లో ఎన్ని చైనా బజార్లు ఉన్నాయో లెక్క పెట్టారా? అని అన్నారు. బిఆర్ఎస్ చేస్తున్నది. రాజకీయ పోరాటం కాదని... జీవన్మరణ పోరాటమని అన్నారు.

**తెలంగాణలో సాధ్యం.... ఇక్కడెందుకు అసాధ్యం?**

ప్రపంచంలోనే అతిపెద్ద రిజర్వాయర్ చిన్న దేశంలో ఉందన్న కెసిఆర్... సువిశాల భారత్‌లో కనీసం 2వేల టిఎంసీల రిజర్వాయర్ ఎందుకు లేదని ప్రశ్నించారు.' కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల మధ్య జల వివాదాలను పరిష్కరించడం లేదు. ట్రిబ్యునళ్ల పేరుతో సంవత్సరాల కొద్దీ జల వివాదాలు పెండింగ్‌లో పెడుతున్నారు. ప్రాజెక్టులకు అనుమతివ్వకుండా తిప్పుతున్నారు. చిత్తశుద్ధితో కృషి చేస్తే దేశంలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వొచ్చు. గట్టిగా అనుకుంటే ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు ఇవ్వొచ్చు. 8 ఏళ్ల క్రితం తెలంగాణలోనూ ఎన్నో సమస్యలు ఉండేవి. సాగునీరు,తాగునీరు, విద్యుత్ కొరత ఉండేది.క్రమంగా అన్ని సమస్యలను అధిగమించాం. తెలంగాణలో సాగుకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. రైతులకు ఏడాదికి ఎకరానికి రూ.10వేల చొప్పున రైతు బంధు ఇస్తున్నాం. రైతు ఏ కారణంతో చనిపోయినా రూ.5లక్షల బీమా ఇస్తున్నాం. తెలంగాణలో ఇంటింటికి నల్లా ద్వారా మంచినీళ్లు ఇస్తున్నాం. ఇవన్నీ తెలంగాణలో సాధ్యమైనప్పుడు.. మహారాష్ట్రలో ఎందుకు సాధ్యం కాదు' అని కెసిఆర్ ప్రశ్నించారు. ఇలాంటి పథకాలు కావాలంటే రైతు సర్కార్ రావాలన పిలుపునిచ్చారు.

**అధికారమిస్తే.... 24 గంటల విద్యుత్**

దేశంలో బొగ్గు నిల్వలు పుష్కలంగా ఉన్నాయని సిఎం కెసిఆర్ అన్నారు. కేవలం బొగ్గుతోనే దేశమంతటా 24 గంటల విద్యుత్ ఇవ్వొచ్చని ఆయన తెలిపారు. బిఆర్ఎస్‌కు అధికారం ఇస్తే రెండేళ్లలో మహారాష్ట్రలో 24 గంటల విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో వచ్చిన మార్పు దేశమంతా రావాల్సిన అవసరముందన్నారు. వచ్చే పరిషత్ ఎన్నికల్లో మరాఠా ప్రజలు బిఆర్ఎస్‌ను గెలిపించాలని కెసిఆర్ కోరారు .దేశమంతా గులాబీ జెండా ఎగరాలనీ,కిసాన్ సర్కార్ రావాలనీ అన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే దేశమంతా రైతుబంధు,దళితబంధు అమలు చేస్తామని కెసిఆర్ హామీ ఇచ్చారు. మహారాష్ట్ర రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయి. రైతులు ఆత్మహత్యకు ఎలాంటి పరిస్థితుల్లో పాల్పడుతారు? అన్ని దారులు మూసుకుపోయి,అత్యంత బలహీన పరిస్థితుల్లో,ఆక్రోషంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వారి ఆత్మలు ఎంత ఘోషిస్తున్నాయో? ఎంత వేదనను అనుభవిస్తున్నాయో? ఒక రైతు తన కుటుంబాన్ని పిల్లలను వదిలి ఆత్మహత్య ఎందుకు చేసుకుంటాడు? ఆరుగాలం శ్రమించి దేశానికి అన్నం పెట్టి, జీవితాన్ని ప్రసాదించే రైతున్నలు ఈ దేశంలో ఆత్మహత్యలు చేసుకోవాల్సిన ఆగత్యం ఎందుకు ఏర్పడింది? ఇది ఆలోచించాల్సిన విషయమన్నారు. అందుకే బిఆర్ఎస్ పార్టీ దేశంలోనే మొట్టమొదటి సారిగా ఏ పార్టీ ఇవ్వని అబ్ కి బార్ కిసాన్ సర్కార్ నినాదంతో ప్రజల ముందుకు వచ్చిందన్నారు.

దేశంలో రైతుల సంఖ్య జనాభాలో 42శాతం కంటే అధికంగా ఉంది, వ్యవసాయ కార్మికులను కూడా కలిపితే ఇది 50శాతం కంటే ఎక్కువగా ఉంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు దీని కన్నా బలం అవసర లేదన్నారు. భారత దేశం బుద్దిజీవుల(మేధావుల) దేశం,తెలివిలేని వారు దేశం కాదు, సమయం వచ్చినప్పుడు ప్రజలు మహామహా నాయకులను గద్దె దించారని, దేశంలో ఎమెర్జెన్సీ విధించినప్పుడు నిషేధాలు విధించినప్పుడు మహానేత జయప్రకాశ్ నారాయణగారి పిలుపు మేరకు ప్రజలు గొప్పగొప్ప నాయకులను పెకిలి పారేసారన్నారు. ఇప్పటికే 75 సంవత్సరాల సుదీర్ఘకాలం వేచి చూశామని, ఇప్పుడు రైతుల సమయం వచ్చిందన్నారు. నేటి వరకు మనం హలాన్ని(నాగలిని) పట్టి, కలాన్ని వేరే వాళ్లకు అప్పగించామని, రైతులు కేవలం నాగలిని పట్టడమే కాదు, కలాన్ని పట్టి చట్టం చేసే అవకాశాలను కూడా పొందాలన్నారు. రైతులు కేవలం మాటలు,నినాదాలకే పరిమితం కాకుండా ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా ఎన్నికవ్వాలి.అప్పుడే రైతు రాజ్యం నిర్మితమవుతుంది, ఈ చైతన్య రావాలని ఆయన పిలుపునిచ్చారు. మహారాష్ట్ర వ్యాప్తంగా రైతు కమిటీలు ఏర్పాటు చేసే ప్రక్రియ ప్రారంభిస్తామని, పశ్చిమ మహారాష్ట్ర,విదర్భ,ఉత్తర మహారాష్ట్ర అన్ని ప్రాంతాల్లో పర్యటనలు చేపట్టి బిఆర్ఎస్‌ను బలోపేతం చేస్తామని చెలిపారు. చివరలో జై మహారాష్ట్ర, జై భారత్,జై హింద్ నినాదంతో ప్రసంగం ముగించారు.

## వారం - వర్జ్యం

**6-2-2023 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తె ధనిష్ఠ
పాడ్యమి రా.01-05; ఆశ్లేష మ.02-21
వర్జ్యం తె.03-33 ల 05-18
రా.కా.ఉ.7-30 – 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** భూ తగాదాలు తీవ్రమవుతాయి. సంయమనంతో వ్యవహరించండి.

**వృషభం:** సన్నిహితుల సహకారం లభిస్తుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**మిథునం:** సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. వాహన యోగం.

**కర్కాటకం:** చిరకాల కోరిక తీరుతుంది. కుటుంబంలో కలతలకు ఆస్కారం.

**సింహం:** అనుకోని అవాంతరాలు ఎదురైనా ముఖ్యమైన పనులు పూర్తి.

**కన్య:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వ్యాపారులకు పోటీ అధికం.

**తుల:** విదేశాల్లో వున్న ఆత్మీయుల నుండి శుభ సమాచారం అందుకుంటారు.

**వృశ్చికం:** విద్యార్థులకు అధిక శ్రమ ఉంటుంది. అనాథలకు ఆశ్రయమిస్తారు.

**ధనుస్సు:** కుటుంబ సమేతంగా శుభ కార్యాలకు హాజరవుతారు. రుణాలు మంజూరు.

**మకరం:** కుటుంబ సౌఖ్యం. ఆదాయానికి మించిన ఖర్చులు అసహనం కలిగిస్తాయి.

**కుంభం:** తీర్థ యాత్రలు చేస్తారు. ముఖ్యమైన పనుల్లో అవాంతరాలుంటాయి.

**మీనం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభించక పోవచ్చు. సహనంతో ప్రవర్తించండి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:05/02/23

DAY - SINGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 534253
2nd Prize Rs.7000/- 33576
3rd Prize Rs.3500/-
16348 18766 32057 33529 40458
55491 58660 70422 78926 98696
4th Prize Rs.200/-
3310 4490 4610 5945 6680 6962 7225
8044 8553 9705
5th Prize Rs.100/-
0725 1301 4042 6683 7007 7272 7469
7485 8128 8867
6th Prize Rs.50/-
0309 1921 3557 5250 6554 8018 9075
0324 2012 3881 5327 6593 8040 9085
0348 2098 3890 5406 6607 8367 9099
0388 2109 3892 5505 6648 8508 9104
0667 2198 3953 5567 6742 8521 9265
0810 2236 3983 5613 6818 8604 9487
1037 2462 4169 5805 6864 8628 9594
1054 2641 4233 5826 6889 8630 9620
1218 2723 4592 5848 6950 8702 9651
1326 2757 4606 6032 6975 8843 9730
1370 2858 4650 6084 7089 8879
1400 2912 4760 6144 7314 9016
1422 3102 4839 6194 7429 9027
1448 3388 5107 6233 7740 9045
1627 3496 5147 6451 7784 9058

DAY - KUIL SERIES Dr No:172
1st Prize Rs.100000/- 692587
2nd Prize Rs.7000/- 84807
3rd Prize Rs.3500/-
38714 46472 48330 48729 54506
69247 69872 80686 90485 97640
4th Prize Rs.200/-
0131 3182 3497 5744 7622 7662 7734
7945 8339 9126
5th Prize Rs.100/-
0390 1023 2586 3107 4797 5835 6165
7247 7586 8883
6th Prize Rs.50/-
0000 1605 3541 4597 5874 7506 9114
0138 1609 3655 4703 5952 7597 9248
0277 1744 3727 4825 6002 7825 9267
0315 1889 3904 4890 6078 7864 9286
0440 1966 3919 4926 6130 7871 9452
0676 2047 4137 4956 6436 7927 9669
1016 2175 4139 5016 6512 8022 9799
1148 2184 4148 5134 6708 8055 9864
1182 2248 4342 5205 6761 8063 9904
1209 2809 4373 5276 6823 8207 9998
1341 2847 4444 5427 6884 8281
1398 3265 4445 5507 6944 8443
1499 3316 4522 5609 7116 8447
1529 3327 4539 5666 7128 8756
1576 3416 4556 5798 7464 8893

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:05/02/23

DAY - ROSA SERIES Dr No:172
1st Prize Rs.100000/- 952746
2nd Prize Rs.7000/- 50467
3rd Prize Rs.3500/-
02308 42055 45584 49132 57153
71588 73283 77341 86435 98403
4th Prize Rs.200/-
0483 1213 1416 2089 3920 5122 5559
6019 8267 8774
5th Prize Rs.100/-
0244 1827 3629 3969 5086 7841 7872
7951 8363 9474
6th Prize Rs.50/-
0010 2202 3576 4822 6024 7348 8868
0262 2322 3630 4953 6238 7393 8926
0283 2402 3682 4970 6282 7423 9300
0340 2488 3793 5012 6345 7564 9487
0498 2543 3829 5080 6503 7774 9627
0499 2749 3860 5123 6567 7936 9735
0527 2751 3922 5234 6633 8072 9834
0601 2882 3939 5369 6670 8085 9856
0931 3121 4115 5419 6671 8160 9866
0942 3153 4276 5472 6887 8206 9905
1038 3182 4356 5505 7059 8373
1709 3242 4371 5578 7119 8375
1851 3394 4565 5696 7195 8377
1904 3404 4669 5832 7212 8454
2008 3535 4809 5953 7305 8754

DAY - DEAR SERIES Dr No:172
1st Prize Rs.100000/- 384269
2nd Prize Rs.7000/- 90670
3rd Prize Rs.3500/-
01512 10050 16738 18656 27864
32104 34505 49202 66298 79723
4th Prize Rs.200/-
1430 2229 3505 4210 5202 7771 7995
8094 8603 8916
5th Prize Rs.100/-
1827 2457 2902 6099 7160 7431 7492
8971 9686 9750
6th Prize Rs.50/-
0016 1632 3155 4849 6297 7823 9114
0017 1657 3230 4905 6321 7862 9243
0167 1731 3502 4970 6450 7867 9299
0239 1743 3643 4981 6583 7896 9304
0256 1989 3680 4989 6727 7920 9512
0306 2139 3838 5013 6895 7942 9735
0318 2217 4114 5195 7012 7983 9856
0320 2316 4387 5306 7232 8137 9905
0377 2340 4397 5467 7299 8517 9966
0533 2366 4489 5705 7507 8664 9995
0804 2418 4587 5813 7682 8691
0815 2588 4651 6026 7706 8711
1243 2692 4783 6173 7777 8851
1250 2745 4809 6194 7797 9025
1619 3147 4829 6251 7815 9079

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:05/02/23

DAY - THANGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 479125
2nd Prize Rs.7000/- 61126
3rd Prize Rs.3500/-
00031 00429 02867 30211 49849
54692 80387 92093 95620 99365
4th Prize Rs.200/-
1626 2510 3162 3715 3903 4037 4458
5307 6022 9267
5th Prize Rs.100/-
0616 1072 1768 1825 3212 3378 3536
4103 6329 9033
6th Prize Rs.50/-
0290 1940 3553 5790 6671 7467 9131
0304 1958 3609 5913 6707 7598 9224
0331 1962 4021 5958 6782 7843 9334
0343 2112 4146 5966 6810 7979 9504
0405 2130 4718 6006 6825 7988 9584
0610 2216 4724 6088 6848 7995 9664
0909 2751 5028 6158 6866 8033 9683
0916 2789 5034 6184 6891 8234 9716
0996 3002 5145 6187 7007 8398 9798
1066 3105 5177 6250 7010 8504 9982
1122 3279 5323 6343 7030 8524
1250 3399 5500 6506 7058 8787
1507 3424 5673 6511 7320 8886
1612 3449 5680 6525 7439 9054
1837 3480 5693 6669 7449 9075

DAY - VAIRAM SERIES Dr No:31
1st Prize Rs.50000/- 217354
2nd Prize Rs.7000/- 33701
3rd Prize Rs.3500/-
18280 25598 41538 42339 42505
43131 49754 68826 71953 93471
4th Prize Rs.200/-
0006 0239 2079 2289 3018 3192 4157
4630 7428 9380
5th Prize Rs.100/-
1016 1404 1667 2877 3688 4112 4616
4837 8988 8992
6th Prize Rs.50/-
0181 1336 3674 4891 5975 7526 8547
0327 1429 3760 5104 5979 7712 8651
0415 1481 3776 5110 5989 7794 8666
0657 1635 3829 5128 6013 7824 8848
0746 1780 3925 5148 6257 7835 8996
0845 1974 4222 5184 6505 7911 9531
0915 1998 4284 5370 7053 7988 9596
0953 2676 4302 5475 7058 8001 9650
1054 2950 4375 5542 7236 8091 9658
1104 2998 4448 5564 7239 8190 9957
1190 3005 4472 5657 7300 8251
1205 3206 4676 5668 7321 8358
1235 3491 4681 5696 7344 8367
1267 3548 4754 5735 7427 8414
1315 3584 4794 5920 7493 8483

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:05/02/23

DAY - NALLANERAM SERIES Dr No:172
1st Prize Rs.50000/- 715368
2nd Prize Rs.7000/- 77027
3rd Prize Rs.3500/-
15468 18848 38364 39806 51888
62627 70531 72922 75622 79502
4th Prize Rs.200/-
1168 1381 2300 3644 4808 4980 7955
8871 9591 9751
5th Prize Rs.100/-
1960 2010 3069 3673 4412 5821 6819
7002 7820 7845
6th Prize Rs.50/-
0343 1822 3567 4876 6946 8134 9249
0344 1929 3690 4996 7241 8219 9313
0474 1992 3738 5053 7264 8336 9322
0584 2086 3849 5141 7267 8556 9456
0706 2146 3923 5201 7392 8854 9461
0907 2179 4059 5207 7396 8918 9511
1018 2184 4076 5232 7465 8942 9541
1280 2234 4122 5309 7499 9013 9603
1295 2268 4221 5805 7660 9045 9716
1332 2624 4296 5900 7871 9065 9743
1449 2741 4478 6081 7904 9079
1470 3133 4490 6465 7987 9096
1554 3146 4527 6555 7989 9167
1589 3298 4558 6618 8029 9218
1821 3478 4614 6919 8031 9225

DAY - MANI SERIES Dr No:31
1st Prize Rs.50000/- 751283
2nd Prize Rs.7000/- 36245
3rd Prize Rs.3500/-
06391 14027 15325 17374 23072
29350 30842 85368 92414 99617
4th Prize Rs.200/-
0687 0723 2719 4573 5542 6528 7149
8823 9143 9954
5th Prize Rs.100/-
1105 3094 3137 3566 6188 6417 6809
7967 9512 9997
6th Prize Rs.50/-
0003 2203 3577 5389 6372 8131 9221
0013 2307 3612 5393 6415 8251 9240
0211 2416 3991 5543 6639 8277 9390
0271 2462 4026 5646 6682 8287 9411
0565 2551 4045 5647 6753 8347 9578
0667 2633 4051 5677 6873 8435 9686
0693 2659 4179 5681 6965 8467 9912
0744 2692 4191 5694 7142 8511 9918
0837 2704 4231 5793 7459 8602 9963
1233 2798 4241 5800 7475 8653 9976
1423 3010 4367 5835 7611 8668
1455 3124 4383 5889 7637 8685
1718 3467 5090 5951 7872 8747
1781 3474 5183 6026 7945 8755
2137 3561 5327 6199 7969 8890

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:05/02/23

DAY - KUMARAN SERIES Dr No:172
1st Prize Rs.50000/- 132323
2nd Prize Rs.7000/- 66731
3rd Prize Rs.3500/-
14120 18525 18904 26831 28937
32925 36567 37154 75164 79942
4th Prize Rs.200/-
0710 2815 3418 4757 4854 6524 6754
7101 9036 9714
5th Prize Rs.100/-
2274 2986 4053 4879 5127 5273 9131
9373 9724 9896
6th Prize Rs.50/-
0158 2288 3689 4974 6621 7876 9261
0447 2434 4024 4979 6657 7941 9357
0837 2548 4199 5160 6675 7960 9445
0915 2679 4293 5194 6745 8527 9542
0972 2849 4394 5328 6851 8767 9601
1241 2880 4572 5496 6914 8772 9650
1650 3096 4610 5610 6918 8866 9824
1919 3288 4655 5942 7007 8894 9830
1990 3340 4668 5973 7014 8942 9887
1994 3377 4693 6032 7015 9005 9895
2028 3522 4696 6084 7160 9037
2046 3552 4715 6133 7298 9056
2058 3569 4801 6140 7553 9117
2261 3665 4947 6227 7682 9184
2275 3674 4970 6397 7830 9218

DAY - VISHNU SERIES Dr No:172
1st Prize Rs.50000/- 546347
2nd Prize Rs.7000/- 63738
3rd Prize Rs.3500/-
18148 23024 27314 27822 30572
32157 33339 35945 38162 70262
4th Prize Rs.200/-
0585 2318 2461 2950 4669 4888 5055
7221 7248 9819
5th Prize Rs.100/-
0693 3460 3603 3980 4826 4981 5841
8536 8612 8978
6th Prize Rs.50/-
0302 2203 4037 5404 6916 7969 9155
0414 2228 4202 5405 6990 8187 9193
0764 2283 4204 5658 7049 8230 9329
0807 2439 4220 5862 7261 8262 9330
0812 2678 4375 5970 7288 8263 9340
0818 2695 4384 6067 7411 8386 9359
0896 2810 4595 6236 7535 8734 9790
0908 2814 4689 6348 7569 8773 9807
0999 2856 4737 6357 7608 8779 9852
1083 2897 4741 6378 7641 8816 9920
1282 3018 4856 6379 7780 8936
1417 3064 4863 6636 7790 8998
1792 3834 4875 6715 7894 9078
1938 3925 5172 6845 7901 9084
1967 3943 5336 6846 7936 9104

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:05/02/23

SWARNALAXMI SERIES Dr No:172
1st Prize Rs.50000/- 831436
2nd Prize Rs.7000/- 42642
3rd Prize Rs.3500/-
18908 29436 31239 31768 42238
53624 64426 75523 86415 97629
4th Prize Rs.200/-
0161 2229 3097 3834 4358 5434 7277
7617 8107 9052
5th Prize Rs.100/-
0651 2422 2731 4431 5543 6217 6299
6389 6819 6832
6th Prize Rs.50/-
0018 1669 3238 4422 5327 7391 9234
0103 1739 3339 4470 5346 7685 9304
0284 2003 3392 4572 5471 7806 9328
0289 2153 3428 4736 5474 7904 9382
0364 2249 3453 4764 5537 7949 9502
0387 2265 3602 4814 5540 7977 9573
0494 2324 3865 4854 5731 8036 9691
0868 2344 3942 4898 6000 8110 9749
1067 2397 3953 4918 6288 8345 9812
1093 2404 3987 5033 6292 8610 9956
1165 2411 4192 5034 6388 8623
1216 2438 4284 5083 6727 8691
1315 2530 4314 5094 6730 8696
1431 2923 4379 5111 7238 8828
1487 2987 4411 5211 7330 9041

DAY - LION SERIES Dr No:31
1st Prize Rs.50000/- 241232
2nd Prize Rs.7000/- 74282
3rd Prize Rs.3500/-
17508 28477 39129 39836 41739
52119 63440 74666 85331 96351
4th Prize Rs.200/-
0021 1192 2557 4516 5326 5752 6178
6557 6733 7911
5th Prize Rs.100/-
0038 0648 1813 4458 5154 5155 6003
6881 8384 8629
6th Prize Rs.50/-
0010 1166 2685 4002 5510 7233 8922
0092 1514 2696 4078 5525 7295 9165
0115 1617 2721 4206 5572 7408 9167
0268 1699 2924 4388 5720 7444 9250
0395 1777 3006 4398 5919 7547 9299
0476 1790 3007 4547 6009 7669 9344
0539 1876 3070 4999 6076 7689 9472
0750 2058 3109 5034 6130 7832 9808
0783 2106 3394 5038 6383 7840 9948
0787 2277 3398 5204 6768 8005 9974
0794 2390 3529 5255 6921 8011
0906 2473 3618 5259 6944 8163
0939 2529 3686 5299 6960 8251
0969 2560 3746 5362 7052 8704
1078 2621 3892 5441 7217 8887

# కేంద్రం చేతుల్లోకి జెన్‌కోలు?

≫ సంక్షోభాన్ని నివారించే ప్రయత్నంలో భాగంగా సెప్టెంబరు నెల వరకూ దిగుమతి చేసుకున్న బొగ్గును 6 శాతం వరకూ కలపాలని దేశంలోని అన్ని విద్యుత్ ఉత్పత్తి సంస్థలు (జెన్‌కోలు)ను మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఆదేశించింది. అన్ని దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత పవర్ ప్లాంట్లు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు వాటి పూర్తి సామర్థ్యంతో పనిచేసి విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని నిర్దేశించింది. ఇందుకు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో బొగ్గు మంత్రిత్వ శాఖ వాణిజ్య 141 బొగ్గు బ్లాక్‌లను వేలం వేసేందుకు చర్యలు చేపట్టింది. మరోపక్క బొగ్గు ఉత్పత్తిలో 12.94 శాతం పెరుగుదల నమోదైంది.

జనవరి నెలాఖరు వరకూ దేశంలోని వివిధ సంస్థల ద్వారా 89.96 మిలియన్ టన్నులకు బొగ్గు ఉత్పత్తి చేరుకుందని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది జనవరిలో కోల్ ఇండియా 11.44 శాతం వృద్ధిని నమోదు చేయగా, సింగరేణి, క్యాప్టివ్ మైన్స్ 13.93 శాతం, ఇతర సంస్థలు 22.89 శాతం వృద్ధిని నమోదు చేశాయి. దేశంలోని 37 బొగ్గు ఉత్పత్తి చేసే గనులల్లో 28 గనులు 100 శాతం కంటే ఎక్కువ ఉత్పత్తి చేశాయి. జనవరిలో ప్రారంభించిన మరో మూడు గనుల ఉత్పత్తి 80 నుండి 100 శాతం మధ్యలో బొగ్గు ఉత్పత్తి ఉంది. కాగా అదే సమయంలో బొగ్గు పంపిణీ 8.54 శాతం పెరిగి 75.47 మిలియన్ టన్నుల నుండి 81.91 మిలియన్ టన్నులకు పెరిగింది. గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే బొగ్గు పంపిణీ 8.01 శాతం పెరిగి 67.72 మిలియన్ టన్నులకు పెరిగింది. కాగా బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి గత నెలలో 17.79 శాతం వృద్ధిని సాధించింది. గత ఏడాది జనవరిలో ఉత్పత్తి చేయబడిన విద్యుత్ కంటే ఈ ఏడాది జనవరిలో మొత్తం విద్యుత్ ఉత్పత్తి 18.33 శాతం ఎక్కువగా ఉంది. అదే విధంగా మొత్తం విద్యుత్ ఉత్పత్తి గత ఏడాది డిసెంబరు నెలలో 128 మిలియన్ యూనిట్ల నుండి ఈ ఏడాది జనవరి నెలాఖరు వరకూ 8.56 శాతం వృద్ధిని నమోదు చేసింది.

# రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ నేడే

≫ చేరుతోంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ వృద్ధి రేటు బాగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. 15శాతానికి పైగా వృద్ధి ఉండవచ్చని భావిస్తున్నారు. పన్నేతర రాబడి కూడా రూ.10వేల కోట్ల వరకు వచ్చింది. భూముల వేలం తదితరాలు కొనసాగుతున్న తరుణంలో పన్నేతర రాబడి ఇంకా పెరుగుతుందని బావిస్తున్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధుల్లో మాత్రం ఈ ఏడాది బాగా కోతపడింది. కేంద్ర పన్నుల్లో వాటా,కేంద్ర పథకాలకు సంబంధించిన నిధులు మాత్రమే వస్తున్నాయి.గ్రాంట్లను భారీగా అంచనా వేసినప్పటికీ రాష్ట్రానికి ఇప్పటికి వచ్చింది చాలా తక్కువే. రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే రుణాలకు సంబంధించి కూడా కేంద్రం ఆంక్షలు విధించింది. 2023-24లో కేంద్ర పన్నుల నుంచి రాష్ట్ర వాటాగా 21వేల కోట్లకు పైగా రానుంది. కేంద్ర ప్రభుత్వ ప్రయోజిత పథకాల నుంచి నిధులు రానున్నాయి. రాష్ట్రానికి అదనపు నిధులు,గ్రాంట్లను కేంద్రం ప్రతిపాదించలేదు. అయితే ఎన్నికల కోణంలో అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని బడ్జెట్ తీసుకురానున్నారు. ఈ బడ్జెట్‌లో ఎక్కువగా సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. దళితబందు,రైతుబంధు,సొంత స్థలంలో ఇళ్లు కట్టుకునే వారికి రూ.3 లక్షల సాయం, రైతు రుణమాఫీ, ఆసరా ఫించన్లు, షాదీముబారక్,కల్యాణలక్ష్మి తదితర పథకాలకు నిధులు అధికంగా కేటాయించనున్నారు.

తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్ 2023-24కు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఆదివారం ఉదయం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన రాష్ట్ర మండలి సమావేశమైంది. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో మంత్రివర్గం భేటీ అయ్యింది. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చించి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. బడ్జెట్ ప్రతిపాదనలను సమావేశంలో ఆర్థిక శాఖ అధికారులు వివరించారు. ఆదాయ,వ్యయాల వివరాలను సమర్పించారు. బడ్జెట్ రూపకల్పన,ప్రభుత్వ ప్రాధాన్యాలు,నిధుల కేటాయింపు,తదితరాలకు సంబంధించి మంత్రులకు ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గానిర్దేశం చేశారు. నాలుగు కొత్త ఆసుపత్రుల నిర్మాణం కోసం రుణానికి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి రూ.1200 కోట్లు.. హైదరాబాద్‌లోని మూడు ఆసుపత్రుల నిర్మాణం కోసం రూ.2800 కోట్ల అప్పు ద్వారా సమీకరించుకోనున్నారు. భద్రాచలం,సారపాక,రాజంపేట గ్రామ పంచాయతీల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మున్సిపాలిటీలుగామార్చాలన్న ప్రతిపాదనలకుట్రైబల్ అడ్వైయిజరీ కౌన్సిల్ అనుమతించకపోవడంతో తిరిగి మళ్లీ పంచాయతీలుగానే కొనసాగించాలని నిర్ణయించారు. మూడు గ్రామ పంచాయతీలుగా భద్రాచలం, రెండు పంచాయతీలుగా సారపాకను విభజించరు. రాజంపేట గ్రామ పంచాయతీగా కొనసాగనుంది. ఇందుకు సంబంధించి పంచాయతీరాజ్ శాఖ గతంలోనే ఉత్వర్వులు జారీ చేయగా.... మంత్రివర్గం ఆదివారం ఆమోదముద్ర వేసింది.అటు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సమాధానంగా చేసిన ప్రసంగం చాలా బాగుందని మంత్రులు,అధికారులు మంత్రి కెటిఆర్‌ను అభినందించారు. ఇదిలా ఉండగా, సోమవారం ఉదయం 10-30 గంటలకు అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రవేశపెట్టనున్నారు.శాసనమండలిలో రోడ్లు, భవనాలు,అసెంబ్లీ వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. రెండు సభల్లో బడ్జెట్ ప్రవేశపెట్టిన మరుసటి రోజు (మంగళవారం) అసెంబ్లీకి సెలవు ఉంటుంది. బుధవారం రెండు సభల్లోనూ బడ్జెట్‌పై సాధారణ చర్చ జరుగనుంది.

## ఎన్ఐఎకు బదలీ

≫ నమ్మకంగా వున్న సమీయుద్దీన్, హాసన్ ఫారుక్‌లను ఎంచుకున్నాడు. ఈ ఇద్దరు కూడా ఉగ్రవాదులే కావడం గమనార్హం. వీరికి కూడా పాక్‌లోని ఉగ్రవాదుల నుంచి దండిగా డబ్బులు అందాయి. ఇదే సమయంలో పాక్‌లో రహస్యంగా వున్న హైదరా బాద్‌కు చెందిన ఉగ్రవాదులు షర్వతుల్లా ఘోరీ అలియాస్ సిద్దిఖీ, సిద్దిఖీ బిన్ ఉస్మాన్ అలియాస్ రఫీక్, అబ్దుల్ హంజా అలియాస్ మజీద్‌లు జాహెద్‌కు సహకారం అందించారు. పాక్‌లో తలదాచుకున్న షర్వతుల్లా ఘోరీ, సిద్దిఖీ బిన్ ఉస్మాన్, అబ్దుల్ హంజాలు నగరంలో గతంలో జరిగిన అనేక ఉగ్రదాడుల్లో నిందితులుగా వున్నారు. 2002లో దిల్‌సుక్‌నగర్‌లోని సాయిబాబా దేవాలయం వద్ద జరిగిన బాంబు దాడి, 2005లో సిటీ టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై జరిగిన ఆత్మాహుతి దాడి, 2004లో సికింద్రాబాద్‌లోని ప్రసిద్ధ గణేష్ దేవాలయం వద్ద పేలుడుకు జరిగిన కుట్రలోనూ నిందితులుగా వున్నారు. దీంతో పాటు ముంబాయిలో జరిగిన ఉగ్రదాడుల్లో కూడా వీరి పాత్ర వెలుగు చూసింది. కాగా హైదరాబాద్‌లో దసరా పండగ వేళ వరుస దాడులకు పన్నిన కుట్ర భగ్నం అయిన తరువాత ఇందులో కీలక నిందితుడుగా వున్న జాహెద్‌ను పోలీసులు విచారించగా అనేక విషయాలను వెల్లడించాడు. పాకిస్తాన్‌లో వున్న షర్వతుల్లా ఘోరీ, సిద్దిఖీ బిన్ ఉస్మాన్, అబ్దుల్ హంజాలతో తాను నిత్యం మాట్లా డుతూనే వున్నానని, వారు తనకు అక్కడి ఉగ్రవాదులతో కలిసి భారీగా డబ్బులు పంపడంతో పాటు దసరా పండగ నాడు బాంబు దాడులకు పథకం రచించాలని ఆదేశ ంచారని వెల్లడించాడు. వీరి ఆదేశాలతోనే తాను తనతో నమ్మకంగా వుండే సమీయుద్దీన్, మాజ్ హాసన్ లను ఉగ్రవాదులుగా భర్తీ చేశానని, వారికి కూడా డబ్బుల ఆశ చూపి తనతో వుండేలా చేసుకున్నానని జాహెద్ తెలిపాడు. వీరి ఇళ్లపై దాడులు చేయగా నాలుగు హ్యాండ్ గ్రేనేడ్లతో పాటు భారీగా నగదు లభ్యమయ్యింది. ఇందులో జాహెద్ ఇంట్లో రెండు హ్యాండ్ గ్రేనేడ్లతో పాటు మూడు లక్షల 91 వేల 800 రూపాయల నగదు, రెండు సెల్‌ఫోన్లు లభించగా సమీయుద్దీన్ వద్ద ఒక హ్యాండ్ గ్రేనేడ్ లక్షా 50 వేల రూపాయల నగదు, ఒక సెల్‌ఫోన్ పట్టుబడింది. మూడవ ఉగ్రవాది మాజ్ హాసన్ వద్ద ఒక హ్యాండ్ గ్రేనేడ్‌తో పాటు రెండు సెల్‌ఫోన్లు లభించాయి. ఈ కేసులో ముగ్గురు ఉగ్రవాదులను అరెస్టు చేసిన పోలీసులు వారిని రిమాండుకు తరలించారు. ఇదే సమయంలో పాకిస్తాన్‌లో వున్న వీరి సహచరుల కదలికలపైనా నిఘా వుంచారు. ఈ కేసును సిట్ విచారిస్తుండగా దీని తీవ్రత దృష్ట్యా ఎన్ఐఎకు బదలాయించడంతో ఇకముందు దీని దర్యాప్తు బాధ్యతలను ఆ సంస్థ పర్యవేక్షించనుంది.



కీసర ఔటర్ రింగురోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కార్లు

# కీసర ఔటర్ రింగురోడ్డుపై ప్రమాదం

## డివైడర్‌ను ఢీకొన్న కారు.. ఆపై మరో కారునూ ఢీకొట్టింది

### ఇద్దరు దుర్మరణం.. మరో ఐదుగురికి తీవ్రగాయాలు

**కీసర, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** కీసర ఔటర్ రింగురోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరో ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. ఆదివారం మేడ్చల్ జిల్లా కీసర ఔటర్ రింగురోడ్డుపై ఈ ప్రమాదం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. యాదాద్రి- భువనగిరి జిల్లా మోత్కూరుకు చెందిన జహంగీర్, అతని భార్య సుల్తానా కుటుంబం మేడ్చల్ జిల్లా అల్వాల్-కొంపల్లి సమీపంలోని సుచిత్ర వద్ద నివాసం ఉంటున్నారు. అయితే వారు కారులో స్నేహితులతో కలిసి మోత్కూరు స్వగ్రామానికి ఔటర్ రింగురోడ్డు ద్వారా శామీర్‌పేట ఔటర్ రింగురోడ్డు వైపు నుంచి కీసర ఔటర్ రింగురోడ్డు వద్దకు చేరుకున్నారు. అప్పుడే ఘట్‌కేసర్ ఔటర్‌రింగురోడ్డు వైపునుంచి కీసరవైపు వస్తున్న కారు అతివేగంతో వస్తూ డివై డర్‌ను ఢీకొని ఎదురుగా వస్తున్న ఈ కారును ఢీకొన్నది. దీంతో శామీర్‌పేట వైపు నుంచి వెళ్తున్న కారులోని ప్రయాణికుల్లో ఇద్దరు జహంగీర్(45), రాపోలు సంపత్(12) తీవ్రగాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అదేకారులో ఉన్న మరో ఐదుగురు నజీర్, శ్రీను, రవి, సుల్తానా, పీర్లకు తీవ్రగాయాలయ్యాయి. ఈ సం ఘటనలో మోత్కూరుకు చెందిన జహంగీర్(45), మహబూబాద్‌కు చెందిన రాపోలు సంపత్ (12)లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మోత్కూరుకు చెందిన సుల్తానాకు, ఆమెతో పాటు ఉన్న మిగతా నలుగురు మహబూబాబాద్‌కు చెందిన వారు. వీరందరికీ తీవ్ర గాయాలు కాగా అంబులెన్స్‌లో యశోద హాస్పిటల్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో రెండుకార్లు పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపారు. కీసర పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నిజామాబాద్‌లో భూప్రకంపనలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** నిజామాబాద్‌లో భూ ప్రకంపనలు ప్రజలను బెంబేలెత్తించాయి. నిజామాబాద్ పరిసర ప్రాంతాల. భూమి కదలడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 3.1గా నమోదైంది. నిజామాబాద్‌కు 120 కిలోమీటర్ల దూరంలో, 5 కిలోమీటర్ల లోతులో మహారాష్ట్రలోని నాందేడ్‌కు సమీపంలో భూకంపం కేంద్రీకృతమైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ అధికారులు గుర్తించారు. ఆదివారం ఉదయం 8.12 గంటల ప్రాంతంలో భూకంపం వచ్చినట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. అయితే ఆదివారం సంభవించిన భూ ప్రకంపనలతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఇళ్ల నుండి బయటకు వచ్చి పరుగులు తీశారు. ఈ భూకంపనం వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగ లేదని అధికారులు ప్రకటించారు. స్వల్పంగానే భూమి కంపించడంతో ప్రమాదం తప్పిందని అంటున్నారు. ఎటువంటి నష్టాలు జరుగకపోవడంతో అటు స్థానికులు, ఇటు అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. కాగా నిజామాబాద్ పరిసర ప్రాంతాల్లో భూకంపం సంభవించడం ఇది తొలిసారి కాదు. గతంలోనూ అనేకమార్లు భూమి కనిపించింది. అలాగే గత ఏడాది డిసెంబరు 6వ తేదీన జహీరాబాద్ మండలం బిలాపూర్‌లో భూమి కంపించింది. ఇక 2021 అక్టోబరు 21వ తేదీన మంచిర్యాల, కరీంనగర్, రామగుండంలో భూప్రకంపనలు సంభవించగా, రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 4.0 డిగ్రీలుగా నమోదైంది. అంతేకాకుండా గత ఏడాది అక్టోబరు 15వ తేదీన ఆదిలాబాద్ జిల్లాలో, 2021 నవంబరు నెల 1వ తేదీన ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో భూమి కంపించింది.

# హైదరాబాద్ గ(మ)స్తీ పోలీసులు!

## సోషల్ మీడియాలో మత్తెక్కిన పంజాగుట్ట పెట్రోలింగ్ పోలీసుల తీరు వైరల్

## కట్టుతప్పిన పోలీసులపై కఠినమైన కఠినచర్యలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** హైదరాబాద్ పోలీసు విభాగం పరువు గంగలో కలిసిన ఘటన ఇది. ఆయా ప్రాంతాలలో నేరాల నివారణ, శాంతి భద్రతల స మస్యలు తలెత్తితే వెంటనే రంగంలో దిగేందుకు వున్న గస్తీ పోలీసులు మద్యం, మాంసంతో మస్తుగా ఎంజాయ్ చేసిన వైనం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతో ంది. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించినా గస్తీలో వున్న ఒక కానిస్టేబుల్, మరో హోంగార్డు గస్తీ వాహనాన్ని దూరంగా ఆపి మరోచోట మద్యం తా గుతూ, మాంసాహారం భుజిస్తున్న వీడియో వెలుగు చూడడం సంచలనం రేపింది. పోలీసులు క్రమశిక్షణను మీరితే ఉపక్రమించేది లేదని సిటీ కొత్వాల్ సహా ఇతర అధికారులు పదేపదే చెబుతున్నా ఏ సబ్ జాన్తానై...అంటూ గస్తీలో వున్న ఇద్దరు పోలీసులు మద్యం తాగి ఇష్టారీతిన వ్యవహరించారు.

హైదరాబాద్ నగరంలో ఏమూల ఏం జరిగినా నిమిషాల వ్యవధిలో పసిగట్టే వ్యవస్థ పోలీసు శాఖ వద్ద వుంది. నగరంలో వున్న నాలుగు లక్షల వరకు సిసి కెమెరాల కు తోడుగా పోలీసు గస్తీ వాహనాలకు అమర్చిన జిపిఎస్ వ్యవస్థ, ఇతర పటిష్ట వ్యవస్థలు నేరాల నివారణకు ఎంతగానో దోహదం చేస్తున్నాయనడంలో ఎలాంటి సందే హం లేదు. అయితే ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. రెండవ వైపు పోలీసుల్లో అనేక మంది క్రమశిక్షణను ఉల్లంఘించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడం ఇటీవల కాలంలో పెరిగి పోయింది. ఏడాదిన్నర క్రితం బోయిన్‌పల్లిలో ఒక వివాహిత, తన స్నేహితుడితో అభ్యంతకరరీతిలో ఒక నిర్జన ప్రదేశంలో వుండగా అదే సమయంలో అక్కడికి అనుకోకుండా వచ్చిన గస్తీ కానిస్టేబుల్ వారిని బెదిరించి 30 వేల రూపాయలు వసూలు చేయడంతో పాటు మరింత డబ్బులు కావాలని, లేకుంటే మీ బండా రం రట్టు చేస్తానని బెదిరించాడు. దీంతో వారు చేసేదిలేక తమ రంకు భాగోతంపై సిగ్గు విడిచి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసి గస్తీ కానిస్టేబుల్ నుంచి కాపాడాలని వే డుకున్నారు. దీనిపై విచారించిన కొత్వాల్ ఆనంద్ సదరు కానిస్టేబుల్‌ను ఉద్యోగం నుంచి డిస్మిస్ చేశారు. ఈ ఘటన సిటీ పోలీసు విభాగంలో సంచలనం రేపింది. ఈ ఘటన తరువాత గస్తీ పోలీసులపై పలుచోట్ల ఫిర్యాదులు అందగా వీటిపై విచారణ చేయసాగారు. ఇదే సమయంలో సిటీ టాస్క్‌ఫోర్స్‌కు చెందిన ఓ కానిస్టేబుల్‌గా నల్ల గొండ పోలీసులకు దొంగతనం కేసులో దొరికిపోవడం సంచలనం రేపింది. ఇతగాడికి పలువురు ఇన్స్పెక్టర్ల అండదండలున్నట్లు వార్తలు వచ్చాయి. దీనిపై ఆధారాలు కూడా వెలుగుచూసినా సదరు అధికారులపై చిన్నపాటి చర్యలతో సరిపుచ్చడం గమనార్హం. ఈ తరహా ఘటనలు తరచూ వెలుగు చూస్తుండడానికి అధికారుల పర్యవేక్ష ణలేమి కారణంగా విమర్శలు వున్నాయి. ఇక సిటీలోని అన్ని గస్తీ వాహనాలకు జిపిఎస్ వ్యవస్థను అమర్చడం తెలిసిందే. దీంతో ఏ గస్తీ వాహనం ఏ ఏ ప్రాంతాలలో బీట్ పెట్రోలింగ్ చేయాలనేది ముందుగానే తెలుసుకునే వీలుంది. ఇదే సమయంలో ఈ వాహనం ఎక్కడైనా ఎక్కువసేపు ఆగినా, తగిన కారణాలు లేకుండా ఇతర ప్రా ంతాలలో తిరిగినా కంట్రోల్ రూంలో వెంటనే తెలుసుకునే వీలుంటుంది. గతంతో పోలిస్తే ప్రస్తుతం బంజారాహిల్స్‌లో అందుబాటులో వచ్చిన అధునాతన కమాండ్ క ంట్రోల్ నుంచి గస్తీ వాహనాల పర్యవేక్షణ మరింత సులభతరం అయ్యిందని చెప్పాలి. ఇదే సమయంలో గస్తీ బృందంలో వున్న పోలీసుల పనితీరును ఆయా ప్రాంతాల పోలీసు అధికారులు నిత్యం గమనించాల్సి వున్నా ఇదంతా సక్రమంగా జరగడం లేదని పంజాగుట్టలో వెలుగు చూసిన గస్తీ పోలీసుల మద్యం ధావత్ ఘటన తేటతెల్లం చేసింది. ఒక ప్రాంతంలో గస్తీ నిమిత్తం కేటాయించిన కానిస్టేబుల్, హోంగార్డు ఆ ప్రాంతాన్ని వదిలి అర్ధరాత్రి సమయంలో మద్యం, మాంసాహారంతో ఎర్రమంజిల్‌లోని నీటి పారుదల శాఖ ప్రధాన కార్యాలయం బయట కూర్చుని దర్జాగా మద్యం తాగుతూ, మాంసాహారం తింటూ జల్సాగా గడిపారు. వీరి లీలను ఎవరో వీడియో తీసి సోషల్ మీడియాలో వుంచడంతో ఇదికాస్త వైరల్‌గా మారి సిటీ పోలీసు విభాగం పరువు తీసింది. కాగా ఈ ఘటనపై ఉన్నతాధికారులు తీవ్రంగా స్పందించారని తెలిసి ంది. గస్తీ విధుల్లో వున్న సమయంలో మద్యం తాగిన గస్తీ కానిస్టేబుల్, హోంగార్డును సస్పెండ్ చేసినట్లు తెలిసింది.

### గతంలోనూ అనేక ఘటనలు

ఇదిలావుండగా గస్తీ పోలీసులు అనేకసార్లు వైన్ షాపుల ముందు తమ వాహనాలను ఆపి మద్యం బాటిళ్లను తీసుకుని వెళ్లిన ఉదంతాలు గతంలో అనేకం వెలుగు చూశాయి. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు అనేకం మీడియాలో వచ్చాయి. అప్పటి ఘటనలో తూతూ మంత్రం చర్యలు తీసుకోవడం వల్లే ఈసారి ఏకం గా డ్యూటీలో వున్న సమయంలోనే ఇద్దరు గస్తీ పోలీసులు మద్యం తాగేందుకు ధైర్యం చేశారనే విమర్శలు రాసాగాయి. ఈ తరహా ఘటనల వల్ల పోలీసు శాఖ ప్రతిష్ట దిగజారే ప్రమాదం వుండడంతో వీటిని మొగ్గలోనే తుంచి వేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## అనాయాస మరణానికి అనుమతిపై

# ముందస్తు వైద్య వీలునామాకు కొత్త మార్గదర్శకాలు

- 2018 తీర్పునకు కొన్ని సవరణలు చేసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 :** ముందస్తు వైద్య వీలునామా (అడ్వాన్స్ మెడికల్ డైరెక్టివ్ (ఎఎండి)) లేదా జీవన సంకల్పం(లివింగ్ విల్)పై అనుసరించాల్సి న నూతన మార్గదర్శకాలను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తాజాగా జారీ చేసింది. ఇదే అంశంపై 2018లో ఇచ్చిన తీర్పును మరింత సరళతరం చేస్తూ కొత్త మార్గదర్శకాలను రూపొందించింది. ఈ యేడాది జనవరి 24 జారీచేసిన ఉత్తర్వులు తాజగా అందుబాటులోకి వచ్చాయి. తాజా ఉత్తర్వులను జస్టిస్ కెఎం జోసెఫ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగధర్మాసనం జారీ చేసింది.

### ముందస్తు వైద్య వీలునామా అంటే..

మృత్యువు సమీపిస్తోందని వైద్యులు నిర్ధారించిన వ్యక్తులు.. తమకు అందించే చికిత్స ను లేదా ప్రాణాధార వ్యవస్థలను ఏ దశలో నిలిపి వేయాలో వివరిస్తూ ముందస్తుగా రాసి ఇచ్చే వీలునామా.. అనాయాస మరణం (పాసివ్ యుతనేసియా)పై నిర్ణయం తీసుకునేందుకు తన తరఫున ఎవరిని సంప్రదించాలో కూడా బాధితులు అందులో పేర్కొనాలి.



### తాజా మార్గదర్శకాలు

తీవ్ర అనారోగ్యంతో బాధపడేవారు గౌరవ ప్రదంగా మరణించే హక్కును 2018 తీర్పులో సుప్రీంకోర్టు గుర్తించింది. ఆ తీర్పు ప్రకారం బాధిత వ్యక్తి వీలునామాపై జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ముందు సంతకం చేయాలి. ఈ అంశాన్ని తాజా మార్గదర్శకాల్లో సవరించారు. జ్యుడీషియల్ మెజిస్ట్రేట్‌కు బదులు గెజిటెడ్ లేదా నోడల్ అధికారి ముందు సంతకం చేస్తే సరిపోతుంది. ఆ వీలునామా ఆ వ్యక్తి ఇష్టప్రకారం, స్వచ్ఛందంగా రాయించినదేనని ధ్రువీకరిస్తూ గెజిటెడ్ లేదా నోడల్ అధికారి సంతకం చేస్తే సరిపోతుందని తాజా మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. బాధితులు నిర్ణయాలు తీసుకోలేని స్థితికి చేరినపుడు, వారి తరఫున అనాయాస మరణానికి సమ్మతి తెలిపేందుకు లేదా నిరాకరించేందుకు సంరక్షకులు లేదా సమీపం బంధువుల పేర్లను వీలునామాలో పేర్కొనాలి. చట్టపరంగా ఇలాంటి వీలునామాను రాసిచ్చినపుడు, దానిని కుటుంబవైద్యులకు ఇవ్వాలి లేదా ఆ వీలునామా విషయం తెలియజేయాలి. వీలునామాను అమలుచేయడానికి తొలుత ప్రాథమిక మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలి. గత నిబంధనల ప్రకారం బోర్డులో స్పెషలిస్ట్ వైద్యుల సంఖ్య మూడుగా ఉండేది. ఇప్పుడు దానిని రెండుకు తగ్గించారు. రోగికి సంబంధించిన ఆరోగ్య సమస్యపై స్పెషలిస్టులకు కనీసం ఐదేళ్ల అనుభవం ఉండాలి. పాత నిబంధనల్లో దీనిని 20 యేళ్లుగా నిర్దేశించారు. ప్రాథమిక మెడికల్ బోర్డు అనాయాస మరణానికి అంగీకరించకపోతే..రెండో మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని రోగి బంధువులు ఆస్పత్రిని కోరవచ్చును. మొదటి మెడికల్ బోర్డు సిఫారసులపై 48 గంటల్లోగా రెండో మెడికల్ బోర్డు నిర్ణయం తీసుకోవాలి. ఒకవేళ రెండు మెడికల్ బోర్డులు అనాయాస మరణానికి అంగీకరించకపోతే రోగి సంరక్షులు నేరుగా హైకోర్టును ఆశ్రయించవచ్చును. ఇంకో మెడికల్ బోర్డు ఏర్పాటుకు హైకోర్టు నిర్ణయం తీసుకోవచ్చునని ఈ మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. ఎఎండి లేని కేసుల్లోనూ మెడికల్ బోర్డు ఏర్పాటకు ఆదేశించే అధికారం హైకోర్టుకు ఉంటుంది.



# బెంగాల్‌లో బాంబు దాడి

## ఇద్దరు టిఎంసి కార్యకర్తల మృతి

**కోల్‌కతా, ఫిబ్రవరి 5:** పశ్చిమబెంగాల్‌లోని బీర్భూమ్ జిల్లాలో జరిగిన బాంబుదాడి ఘటనలో ఇద్దరు టిఎంసి కార్యకర్తలు మరణించారు. వీరిలో ఒకరు గ్రామ పంచాయతీ చీఫ్ సోదరుడు లట్లూషేక్ కాగా, మరొకరు అతని స్నేహితుడు న్యూటన్ షేక్. లట్లూషేక్ ఘటనా స్థలంలోనే మరణించగా, న్యూటన్ షేక్ తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మార్గ్రామ్ గ్రామం వద్ద ఈ ఘటన జరిగింది. మృతులు ఇద్దరూ బైక్‌పై వస్తుండగా కొందరు వ్యక్తులు బాంబులు విసిరారని పోలీసులు తెలిపారు. 15మందిపై కేసు నమోదు చేయగా, ఆరుగురిని ఇప్పటికే అరెస్ట్ చేశామని తెలిపారు. శనివారం రాత్రి 10 గంటల సమయంలో ఈ బాంబు దాడి జరిగింది. బెంగాల్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ఈ బాంబు దాడి జరగడం గమనార్హం. దాడికి పాల్పడింది కాంగ్రెస్ మద్దతుదారులేనని న్యూటన్ షేక్ బంధువులు ఆరోపించారు. అయితే, మార్గ్రామ్‌లో కాంగ్రెస్‌కు కార్యకర్తల బలం లేదని, తమవాళ్లు దాడులకు పాల్పడే అవకాశమే లేదని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అధీర్‌రంజన్ చౌదరి అన్నారు. దాడికి పాల్పడిందీ, దాడిలో మృతి చెందిందీ టిఎంసికి చెందిన రెండు ముఠాలకు చెందినవారని ఆయన అన్నారు. బీర్భూమ్ జిల్లా జార్ఖం డ్ సరిహద్దులో ఉండటంతో ఈ దాడి వెనక మావోయిస్టుల ప్రమేయమేమైనా ఉన్నదా అనే కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు జరుపుతారని బెంగాల్ మంత్రి ఫిర్హాద్ హాకీమ్ తెలిపారు. ఘటన జరిగిన ప్రాంతంలో మావోయిస్టుల కార్యకలాపాలు చురుగ్గా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# మావోయిస్టుల చేతిలో బిజెపి నేత హత్య

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా బిజేపీ సీనియర్ నాయకుడు కక్కెం నీలకంఠను మావోయిస్టులు హత్య చేసిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. కక్కెం నీలకంఠ అనే వ్యక్తి బీజాపూర్ జిల్లాలోని ఊసూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు. ఈయనది స్వగ్రామం పెకారంకు కాగా బంధువు వివాహానికి హాజరైన క్రమంలో కుటుంబసభ్యుల ముందే కత్తులతో, గొడ్డళ్ళతో మావోయిస్టులు దాడి చేసి చంపారు. ఈ ఘటన ఆవుపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ దుర్ఘటనను విచారించిన పోలీసులు మావోయిస్టులే హత్య చేసినట్లుగా నిర్ధారించారు.

# అప్పలు చేసి ఎక్కడెక్కడ అభివృద్ధి చేశారో చెప్పాలి

## మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** దేశంలోనే అత్యంత అవినీతిమయమైన ప్రాజెక్టు కాళేశ్వరం అని మాజీ ఎంపి బూరనర్సయ్యగౌడ్ అన్నారు. ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి ప్రభుత్వంపై మండిపడ్డారు. కాళేశ్వరం పేరుతో తప్పుడు లెక్కలు చూపించి నిధులు వెనకేసుకున్నా రన్నారు. దేశంలో అత్యంత అవినీతి ప్రాజెక్టు అన్నారు.అసలు కాళేశ్వరం డ్యామా? చెక్ డ్యామా? అన్నదానిపై చర్చకు రావాలన్నారు. ఈవిషయంలో మంత్రి కెటిఆర్ చర్చకు సిద్దమా అంటూ ప్రశ్నించారు. కాళేశ్వరం ద్వారా 30 వేల ఎకరాలకు నీరు పారితే బ్యాక్ వాటర్ ద్వారా 40వేల ఎకరాలు మునిగిపోతాయన్నారు. కాళేశ్వరం ద్వారా కొట్టేసిన డబ్బులను మహారాష్ట్ర, ఢిల్లీలో వాడుతున్నారన్నారు. హైదరాబాద్ నగరానినన కరప్షన్ సెంటర్‌గా మార్చి, రాష్ట్రాన్ని ఐదు లక్షల కోట్ల అప్పుల పాలుచేశారన్నారు. ఆరేళ్లలలో ఆరింతలు అప్పు చేసే అంత అవసరం ఏమొచ్చిందన్నారు. అప్పు చేసిన నిధులతో రాష్ట్రంలో ఎక్కడెక్కడ అభివృద్ధి పనులు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. అసలు గుజరాత్‌తో, తెలంగాణాకు పోలిక ఏమిటన్నారు. గుజరాత్‌లో మద్యపాన నిషేదం అమలులో ఉందని, మరి దీన్ని ఇక్కడ అమలు చేసే దమ్ముందా అంటూ ప్రశ్నించారు.

# నేడు డిఇఒ ఆఫీసుల ముందు పండిత జెఎసి నిరసనలు

## రేపు జిల్లా పరిషత్ ఆఫీస్ ఎదురుగా ఆందోళన

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** తమకు కూడా ప్రస్తుతం ఉపాధ్యాయులతోనే పదోన్నతులు కల్పించే వరకు పోరాటం వివిధ రూపాల్లో కొనసాగించాలని తెలంగాణ పండిత, పీఈటీ జేఏసీ నిర్ణయించింది. అందులో భాగంగా నేడు(సోమవారం) సాయంత్రం 4.30 గంటల నుంచి జిల్లా విద్యాశాఖాధికారి(డీఈవో) కార్యాలయాల్లో తమకూ పదోన్నతులు ఇవ్వా లని డిమాండ్ చేస్తూ స్లోగన్లతో నిరసన తెలియజేయాలని నిర్ణయించినట్టు పండిత, పీఈటీ జేఏసీ నేతలు అబ్దుల్లా, జగదీష్, చక్రవర్తుల శ్రీనివాస్, కాంతి కృష్ణ, నర్సింలు, గౌరీ శంకర్‌లు తెలిపారు. అలాగే మంగళవారం సాయంత్రం జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో బతుకమ్మతో నిరసన వ్యక్తం చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఇప్పటికే తాము జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలను సమర్పించామని.. 9, 10 తరగతుల విద్యార్థులకు పాఠాలు బోధించడం బహిష్కరించామని గుర్తు చేశారు. అలాగే నల్లబ్యాడ్జిలతో నిరసన ప్రదర్శనలు చేపట్టినట్టు జేఏసీ నేతలు తెలిపారు. రెండు రోజుల నిరసనల అనంతరం భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించనున్నట్టు జేఏసీ ప్రకటించింది.

# బీహార్ వారికే హైదరాబాద్ రేంజ్ పోస్టులు

- డిజిపి అంజనీకుమార్‌ను తక్షణమే ఎపికి పంపించాలి
- బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** తెలంగాణాకు చెందిన ఐపిఎస్ అధికారులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, పోస్టింగ్‌లు అన్ని బిహార్‌కు చెందిన వారికే దక్కుతున్నాయని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కీలక పోస్టుల్లో ఒక్క తెలంగాణ అధికారికి కూడా ప్రభుత్వం నియమించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపి కేడర్‌కు చెందిన డిజిపి అంజనీకుమార్‌ను తక్షణమే ఆ రాష్ట్రానికి పంపించాలన్నారు. మిగితా ఐపిఎస్‌లకు న్యాయం చేయాలని రఘునందన్ డిమాండ్‌చేశారు. ఇటీవల జరిగిన 93 మంది ఐపిఎస్‌ల బదిలీల్లో నాలుగు కీలక పోస్టులను బిహార్ అధికారులు అంజనీకుమార్, సంజయ్‌కుమార్ జైన్, షానావాజ్ ఖాసి, స్వాతిలక్రాకు కేటాయించారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. బిఆర్‌ఎస్ ఎంఐఎం బి టీమ్ అని రఘునందన్‌రావు ఆరోపించారు. తెలంగాణలో ఇటీవల జరిగిన ఐపిఎస్ బదిలీలపై బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు విమర్శలు చేశారు. అత్యంత ప్రాధాన్యత ఉన్న డిజిపి,అదనపు డిజిపి, ఐజి, హైదరాబాద్ రేంజ్ జోన్ పోస్టులను కూడా బిహార్‌కు చెందిన వ్యక్తులకే కట్టబెట్టారన్నారు. 93 మంది ఐపిఎస్ బదిలీలలో తెలంగాణ ఐపిఎస్ అధికారులకు ఒక్కరికి కూడా ప్రాధాన్యత పోస్టులు రాలేదన్నారు. స్టీఫెన్ రవీంద్ర తెలంగాణ ఉద్యమంలో జై తెలంగాణ అన్న వారిని రబ్బరు బుల్లెట్లఓ కాల్చిన వ్యక్తి అన్నారు. ఒకప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణకు చెందిన వ్యక్తి కాదని, ఆయన బీజాలన్ని బిహార్‌లోనే ఉన్నట్లు కొంత మంది ఆంధ్రాపెద్దలు ఆరోపించారన్నారు. కానీ ఇప్పుడు ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలు చేసే పనులు చూస్తుంటే నాక్కూడ అదే అనుమానం తావిస్తుందన్నారు. తెలంగాణ ఐఏఎస్ ఆఫీసర్లను పక్కకు పెట్టి చీఫ్ సెక్రటరీని చేశారో, ఒక బిహార్ చెందిన వ్యక్తిని ఆఫీసర్‌గా చేసినప్పుడే తనకు అనుమానం వచ్చిందన్నారు. కెసిఆర్ మూలం బిహార్ నుంచి ఉందని కావచ్చునన్న అనుమానం కలుగుతుందన్నారు. ఇటీవల నియమితులైన డిజిపి కూడా బిహార్‌కు చెందిన వారేనని, అందుకే తెలంగాణ బాస్ కూడా బిహార్ వాసేనన్నారు. తన పరపతి వచ్చే ఎన్నికలలో చూపించనున్నట్లు తెలిపారు. ఎంఐఎం 50 కాదు, 119 సీట్లలో పోటీచేయాలని, 15 సీట్లు గెలిచి, బిఆర్‌ఎస్ కింద పనిచేస్తానని అక్బర్ చెప్పడం సిగ్గుచేటు అన్నారు



# ఇద్దరు పిల్లలు సహా తండ్రి ఆత్మహత్య

- 35 యేళ్ల నాటి సొంతభూమి స్వాధీనం చేసుకున్న ప్రభుత్వం
- న్యాయవాది సహకారంతో కోర్టులో కేసు వేసిన గ్రామస్తులు
- నష్టపరిహారం కింద రూ.45 లక్షలు కోర్టులో జమ చేసిన సర్కారు
- పరిహారం డబ్బు కోర్టు నుండి న్యాయవాది ఇప్పించడం లేదని జలపతిరెడ్డి సూసైడ్ నోట్
- న్యాయవాది దామోదర్‌రావుపై పోలీసులు కేసు నమోదు



గడ్డం జలపతిరెడ్డి, అతడి ఇద్దరు పిల్లలు (ఫైల్)

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** తన సొంత భూమి ప్రభుత్వం స్వాధీనం చేసుకోగా కోర్టులో కేసు వేస్తే ప్రభుత్వం నష్టపరిహారం కింద కోర్టులో డబ్బులు జమ చేసింది.. అయితే కేసు వాదించిన న్యాయవాది ఆ డబ్బులు కోర్టు నుండి ఇప్పించడం లేదని సూసైడ్ నోట్ రాసి ఇద్దరు పిల్లలు సహా గడ్డం జలపతిరెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన జగిత్యాల జిల్లాలో జరిగింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లా నర్సింగాపూర్‌కు చెందిన గడ్డ జలపతిరెడ్డి భార్య కవితలకు ముగ్గురు సంతానం పెద్ద కూతురు జాస్మిత, రెండో కూతురు ప్రణీత, మూడో కూతురు మధుమిత ఉన్నారు. కాగా జలపతిరెడ్డికి గ్రామంలో 1.20 ఎ.గు భూమి ఉండగా వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. 35 యేళ్ల క్రితం టిఆర్‌నగర్‌లో జలపతిరెడ్డితోపాటు కొందరు గ్రామస్తుల 45.00 ఎకరాల భూమిని ఇండ్ల కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. 1985లో దీనికి గాను నష్టపరిహారం ఎక్కువగా ఇప్పించాలని ధరూర్‌కు చెందిన కొలుగురి దామోదర్‌రావును న్యాయవాదిగా పెట్టుకున్నారు. కాగా 2014లో ప్రభుత్వం ఎకరానికి రూ.16 వేలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ఆదేశించగా సుమారు రూ.45 లక్షలు టిఆర్‌నగర్‌లో భూమిపోయిన రైతులకు అందజేయాలని కోర్టులో డబ్బులు జమ చేశారు. కాగా ఆ డబ్బు కోర్టు నుండి ఇప్పించాలని గడ్డం జలపతిరెడ్డి న్యాయవాది ఇంటికి అనేకసార్లు తిరిగాడని, అయితే ఎన్నిమార్లు వెళ్లి కలిసినా ఇప్పిస్తామంటూ మాట దాటవేశాడని, డబ్బులు ఇప్పించకపోవడంతో జలపతిరెడ్డి ఇబ్బందులు పడాల్సి వచ్చిందని అన్నారు.

అంతేకాకుండా జలపతిరెడ్డికి ఉన్న 1.20 ఎ.గు భూమి అప్పులు కట్టడానికి అమ్మి వేశాడు. కొన్ని డబ్బులు ఇతర వ్యక్తులకు అప్పుగా ఇవ్వగా వారు ఆ డబ్బును ఇవ్వకపోవడంతో కుటుంబం ఇబ్బందులు పడుతూ మనోవేదనకు గురయ్యాడని పేర్కొన్నారు.

గడ్డం జలపతిరెడ్డి వారం రోజుల క్రితమే సూసైడ్ నోట్ రాసి తన భార్య సెల్‌ఫోన్‌వాట్సప్‌కు పెట్టగా ఆమె దాన్ని భర్త, ఇద్దరు పిల్లలు మృతి చెందేవరకు చూడలేదు. జలపతిరెడ్డి శుక్రవారం జగిత్యాల శుభ కార్యానికి వెళుతున్నానని సాయంత్రం 6.00 గంటలకు ఇంటి నుండి బయలుదేరారు. పెద్ద కూతురు జాస్మితను వెంట తీసుకెళ్తాం అని తెలుపగా నాకు హోంవర్క్ ఉన్నదని ఇంటి వద్ద ఉన్నది రెండో కూతురు ప్రణీత మూడో కూతురు మధుమితను తీసుకొని జగిత్యాలలో ఫంక్షన్‌కు వెళ్లి రాత్రి నర్సింగాపూర్ వచ్చేటప్పుడు ఊరు పక్కనే ఉన్న వ్యవసాయ బావి వద్దకు వెళ్లి ఇద్దరు కూతుళ్లను బావిలో తోసివేసి తాను విష గుళికలు తిని ఆత్మహత్య చేసుకున్నారు. రాత్రి వరకు భర్త జలపతిరెడ్డి ఇంటికి రాకపోవడంతో భార్య కవిత ఫోన్ చేయగా రింగ్ అయింది కానీ ఫోన్‌లిఫ్ట్ చేయలేదు. దీంతో రాత్రి అంతా చుట్టుప్రక్కల వెతికిన ఫలితం లేకపోవడంతో ఉదయం ఆ ప్రాంతానికి వెళ్లిన రైతులు మృతదేహం చూసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.

పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇద్దరు పిల్లల మృతదేహాలను బావి నుండి బయటకు తీసి జలపతిరెడ్డి దగ్గర ఉన్న సూసైడ్ నోటీసు స్వాధీనం చేసుకున్నారు. సూసైడ్ నోట్‌లో నా మృతికి కారణం న్యాయవాది దామోదర్‌రావు అని రాసి ఉండటంతో దామోదర్‌రావుపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అంతేకాకుండా ముగ్గురు మృతిపై పూర్తి వివరాలు సేకరిస్తున్నామని పోలీసులు తెలిపారు.

వార్త


నీ తప్పులను, నీ తెలివితక్కువ పనులను నీ ముందు నిదానంగా నివేదించేవాడే నిజమైన స్నేహితుడు.

-జాన్ రస్కిన్

# పార్లమెంటును కుదిపేస్తున్న 'అదానీ'!

దేశంలోప్రస్తుతం ఎక్కడ చూసినాఅదాని మాటే.అటు పార్లమెంటులోనూ ఇటు స్టాక్ మార్కెట్లపరంగానూ,కార్పొరేట్ రంగంలోనూ అదానీ గ్రూప్ సంస్థల్లో ఏదో కుంభకోణం జరిగిపోయిందన్న మాటే వినవస్తోంది.అమెరికాకు చెందిన షార్ట్‌సెల్లింగ్ సంస్థ హిండెన్‌బర్గ్ పరిశోధనాత్మక నివేదికను రూపొందించి అదానీపై సంచలన వివరాలను ప్రకటించడంతో ఒక్కసారిగా అదానీ షేర్లు కూడా కుప్పకూలడంతోపాటు అదానీ గ్రూప్‌ప్రతిష్ట మసకబారడం ప్రారంభించింది. ప్రపంచదేశాల్లో అనేకచోట్ల ప్రాజెక్టులను చేపట్టిన గౌతమ్ అదానీ అంటే భారతీయ కుబేరుల్లో రెండో స్థానంలో ఉన్నవ్యక్తి.ఆసియాలోనే నంబర్‌వన్ బిలియనీర్, ప్రపంచంలో టాప్‌పదిస్థానాల్లో కొనసాగిన బిలియనీర్ స్థానం ఇపుడు 21వ స్థానానికి పడిపోయింది. గడచిన వారం రోజుల్లోనే సుమారు పదిలక్షలకోట్లరూపాయలమేర కంపెనీ విలువలు పడిపోయాయి. వీటన్నింటినుంచి అధిగమించేందుకు గ్రూప్‌నుంచి వచ్చిన ఎఫ్‌పిఒ రద్దయింది. 20 వేల కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంగాచేపట్టిన ఫాలో ఆన్ ఆఫర్‌ను కూడా రద్దుచేసుకున్నారు. ఇన్వెస్టర్లకు సొమ్ములు వెంటనే రీఫండ్‌ఇస్తామని కూడా ప్రకటించారు. అదానీ గ్రూప్ పెట్టుబడులపరంగా ఎక్కడా ధోకా లేదని ఇన్వెస్టర్లకు పూర్తి భరోసా ఉందని, బ్యాంకులనుంచి 40 వేల కోట్లరూపాయలు రుణాలుపొందినా అవన్నీ పూర్తి సెక్యూరిటీలతో రక్షణపూర్వకంగానే ఉన్నట్లు చెపుతున్నా కార్పొరేట్ రంగంలో అత్యున్నతస్థాయిలో చెలామణి అయిన అదానీ ప్రతిష్టను మసకబారేలా చేసింది. అదానీ గ్రూపు భారత స్టాక్ మార్కెట్‌లో అవకతవకలకు పాల్పడిందని, అకౌంటింగ్ మోసాలు చేసిందని హిండెన్‌బర్గ్ ఆరోపించింది.గతనెల 24వ తేదీ విడుదలచేసిన ఈనివేదికలో అదానిగ్రూప్ షేర్లను భూతద్దంలో చూపిస్తోందని, అకౌంట్లు తప్పుగా చూపించి లబ్ధిపొందుతున్నట్లు ఆరోపించింది. బ్లూంబర్గ్ నివేదికప్రకారం ఒక్క పదిరోజుల్లోనే వందబిలియన్ డాలర్లవరకూ అదానిగ్రూప్‌నష్టపోయిందని సమాచారం. అంతేకాకుండా జాతీయ వాదాన్ని అడ్డుపెట్టుకుని అదానిగ్రూప్ ఇన్వెస్టర్లను మోసగిస్తోందని హిండెన్‌బర్గ్ చేసినారోపణలపై ఇపుడు ప్రతిపక్షాలు ఒక్కసారిగా విజృంభించాయి. రెండేళ్లపాటుపరిశోధనచేసి నివేదికను విడుదలచేసినట్లు వెల్లడించింది.అదానీ గ్రూప్ స్పందించాలంటూ 88 ప్రశ్నలు కూడా సంధించింది. అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు క్రెడిట్‌స్యూయిస్ వంటివి తన ప్రైవేటు బ్యాంకింగ్ కస్టమర్లకు అదానీ కంపెనీ బాండ్లను ఆమోదించడం నిలిపివేసింది. సిటీగ్రూప్‌సంస్థ కూడా ఇదే దారిలో నడిచింది.అదానీ గ్రూప్ జారీచేసిన బాండ్లు అమెరికా ట్రేడింగ్‌లో భారీగా నష్టపోయాయి. అదానీగ్రూప్‌సంస్థలకు ఇచ్చినరుణవివరాలను కోరిన రిజర్వ్‌బ్యాంకు రుణాలకు పూర్తి సెక్యూరిటీ ఉందని బ్యాంకులకు ఎలాంటి నష్టం లేదని చెప్పింది.మరోపక్క ఆర్థికమంత్రి స్వయంగా బ్యాంకులిచ్చినరుణాలకు ఎలాంటి ధోకాలేదని పూర్తిరక్షణతోనే ఇచ్చినట్లు ప్రకటించారు. అసలు హిండెన్‌బర్గ్ సంస్థ పాత్ర ఏమిటి?సంస్థ నివేదికలు పారదర్శకమేనా?గతంలో ఇచ్చిన నివేదికలు ఎక్కడయినా దర్యాప్తునకు ప్రామాణికంగా నిలిచాయా?అన్నది ఇపుడు తేలాల్సి ఉంది. మొత్తం అదానీ స్వయంగా ప్రకటించినాకూడా ఇన్వెస్టర్లలో ఇపుడు అదానీపై ఆందోళన ఏదో తెలియని అస్పష్టతతో సతమతమవుతున్నారు.అదానీ హిండెన్‌బర్గ్ వ్యవహారంఇపుడు రాజకీయంగా విపక్షాలకు ప్రధానఅస్త్రంగా మారింది. గడచిన పార్లమెంటు ఎన్నికలనుంచి కూడా కార్పొరేట్ల మిత్రుడంటూ ప్రధానిమోడీపై విమర్శలతో విరుచుకుపడిన ప్రధాన ప్రతిపక్షం ఇపుడు అదానీ హిండెన్‌బర్గ్ వ్యవహారంతో పార్లమెంటు సభాకార్యకలాపాలను కూడా స్తంభింపచేసింది. అవకతవకలు జరిగాయా? స్టాక్ మార్కెట్లలో ఏవిధమైన లోపభూయిష్ట విధానాలు అనుసరించింది? ఎంతమేర ఇన్వెస్టర్లకు నష్టంజరిగింది? వీరిలో చిన్న అంటే రిటైల్ ఇన్వెస్టర్ల పెట్టుబడులకు నష్టాలు ఎదురయ్యాయా?అన్న సందేహాలకు ఇపుడు అదానీ స్పందించాల్సిన సమయం వచ్చింది. మరోపక్క జాయింట్ పార్లమెంటరీ కమిటీకి అయినా అదానీ వ్యవహారాన్ని నివేదించాలని, లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో న్యాయమూర్తి చేత విచారణజరిపించడంతోపాటు ప్రతిరోజు విచారణ ప్రగతి నివేదికలు పారదర్శకంగా బహిరంగపరచాలని విపక్షాలు డిమాండ్‌చేస్తున్నాయి. ఓపక్క నిరుద్యోగం, ధరలపెరుగుదల, విద్వేషపూరిత పోకడలపై పార్లమెంటు ఉభయసభల సమావేశాలను స్తంభింపచేయాలన్న రాజకీయ ఎత్తుగడలతో ఉన్న సుమారు 13 ప్రతిపక్షాలకు ఇపుడు అదానీ ప్రధానఅస్త్రంగా లభించడంతో దేశంలో ఇపుడు అదానీపేరు మారుమోగుతోంది. హిండెన్‌బర్గ్ నివేదికపైదాదాపు 413పేజీల నివేదికతో అదానీ స్వయంగా స్పందించారు.ఇన్వెస్టర్లకు ఎప్పటికీ రుణపడి ఉంటామని, ఎవరికి ఇవ్వాల్సిన మొత్తం వారికి క్షణాల్లోనే రీఫండ్‌చేయడం సంస్థ ప్రతిష్టకు నిదర్శనమంటూ చెప్పుకొచ్చారు. గతంలో సత్యంరామలింగరాజు వ్యవహారం అప్పట్లో ఈక్విటీ మార్కెట్లను,కార్పొరేట్ రంగాన్ని కుదిపివేసింది. షేర్లవిలువల్లో పలు లోపభూయిష్ట విధానాలు అనుసరించింది. ఈ వ్యవహారాలను ఆనాడు సత్యం అధినేత స్వయంగాప్రకటించడంతో ఆయనపై కార్పొరేట్ రంగపరంగా ప్రభుత్వం చర్యలుతీసుకుంది. ఇపుడు మరో కుంభకోణం అటూ అదానీపై వచ్చిన ప్రచారంతో భారత్‌లోనే కాకుండా దేశవిదేశాల్లో ఉన్న ఇన్వెస్టర్లు, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకులుసైతం ఆందోళన చెందుతున్నాయి. అదానీ గ్రూప్ అంటేనే దేశంలోను విదేశాల్లోకూడా ఎంతోపేరు ప్రతిష్టలున్న సంస్థ. సంస్థ అధినేత గౌతమ్ అదానీ ఈ వ్యవహారంపై సంపూర్ణ వివరణ ఇచ్చినా ఇన్వెస్టర్లలో ఎక్కడో ఏదోఒక ఆందోళన తరుముకుంటూ వస్తోంది. వీటన్నింటినీ అధిగమించి సంస్థ ప్రతిష్టను కాపాడుకోవాల్సిన ప్రధాన బాధ్యత ఇపుడు అదానీ గ్రూప్ సంస్థలపైనే ఉందనడంలో ఎలాంటి సందేహంలేదు.

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనది కాదు. కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవడం, బాధలలో క్రుంగిపోవడం తగదు.



సోక్రటీస్

మారడం ఎంత కష్టమో అనుభవపూర్వకంగా తెలుసుకుంటే, ఇతరుల్ని మార్చడంలో నీవెంత సఫలత సాధించగలవో నీకు సులువుగా అర్థమవుతుంది.



ఆర్నాల్డ్ హెచ్. గ్లాసో

## ప్రజావాక్కు



### బాల్యాన్ని చిదిమేస్తున్న కేన్సర్

మనదేశంలో చాపకింద నీరులా కేన్సర్ భూతం విస్తరిస్తుండడం ఆందోళనకర పరిణామం. ఈ విషయంలో భారత ప్రభుత్వం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఒకప్పుడు గొప్పింట్లో కనిపించే కేన్సర్ భూతం ఇప్పుడు పేద, ధనిక, పట్టణ, గ్రామీణ ప్రాంతాలనే బేధం లేకుండా బాల్యాన్ని కూడా మింగేస్తోంది. లుకేమియా,మెదడు కేన్సర్, లింఫోమా, న్యూరోబ్లాస్టోమా, విల్మ్స్ ట్యూమర్ వంటికేన్సర్లు చిన్నారులను నులిపెడుతున్నాయి.బలహీన ఆరోగ్య వ్యవస్థ కలిగిన తక్కువ, మధ్యఆదాయ దేశాల్లోనే బాల్యకేన్సర్ల భారం అధికంగా ఉంది. మనదేశంలో మొత్తం కేన్సర్ కేసుల్లో 1.6 నుంచి 4.8 శాతం వరకుపదిహేనేళ్ల కంటే తక్కువవయస్సు పిల్లల్లో కనిపిస్తోంది. ప్రతి యేటా సుమారు 75వేల మంది పిల్లలు కేన్సర్‌కు గురవుతున్నట్లు ప్రపంచఆరోగ్య సంస్థ తెలిపింది. సరైన అవగాహన, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ ద్వారా కేన్సర్ సమస్యని అధిగమించవచ్చని అయితే ఈ దిశగా ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని ఆరోగ్య నిపుణులు తెలియచేస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఇదెక్కడి న్యాయం?

రాష్ట్రంలో గడపగడపకు ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంలో ప్రజలు సమస్యల గళంవిప్పుతుంటే, పాలకులు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోకుండా అలా ప్రశ్నించిన వారిపై కేసులు బనాయించడం దుర్మార్గం. ప్రజలకు చేసిందేమీ లేకపోవడంతో పలువురు అధికార పార్టీ ఎమ్మెల్యేలు ప్రజలకు మొహంచూపించలేమని బహిరంగంగానే ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. మరి వారిపై కేసులుపెట్టగలరా? ఇదెక్కడి ద్వంద్వ నీతి? ఇదెక్కడి ప్రజాస్వామ్యం?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పనులు పూర్తి చేయాలి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చినమన ఊరు-మనబడి కార్యక్రమంలో చాలా పాఠశాలలను ఎంపిక చేసి నిధులు మంజూరు చేసింది. స్కూళ్లలో చేపట్టాల్సిన పనులు మాత్రం అక్కడక్కడ పూర్తిగా ఇప్పటివరకూ ప్రారంభించలేదు. కొన్నిచోట్ల మొదలు పెట్టినా త్వరితగతిన పూర్తిచేయడం లేదు. ఈ పనుల్లో జాప్యంజరగకుండా వచ్చే వేసవి కల్లా రాష్ట్ర వ్యాప్తంగా పూర్తయ్యేలా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### మారుతున్న పరిస్థితులు

ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశంలో జనాభా రీత్యా యువతీయువకుల సంఖ్య ఎక్కువగా ఉంది. అందులో ప్రతిభ కనపరిచినవిద్యావంతులైన యువతఉద్యోగ,ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ విదేశాల బాట పడుతున్నారు. విదేశాలకు వెళ్లి లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నందుకు తల్లిదండ్రులకు సంతోషంగానే ఉంటుంది.అయితే వారు తమ ఉద్యోగాల్లో, వ్యాపారాలతోకొద్దికాలంలోనే బిజీకావడంతో రాకపోకలు క్రమంగా తగ్గిపోతాయి. తల్లిదండ్రులు మన దేశంలో ఒంటరి వారు అవుతున్నారు.భౌతికంగా, మానసికంగా తమ సంతానం క్రమంగా దూరం కావడం తట్టుకోలేని స్థితి. ఆ బాధను ఎవరితో పంచుకోలేం.దీనికితోడు అనారోగ్యంతో ఆస్పత్రిపాలైతే సమస్య రెట్టింపు అవుతుంది. అందుకే ఎవరికెవరూ కారు ఈ లోకంలో అని మాటలు చెప్పినంత తేలిక కాకపోయినా అన్ని పరిణామాలకు మానసికంగా సిద్ధం కావాలి.

-కె. రామ్ కిశోర్, వరంగల్

### ప్రభుత్వం నిలబడుతుందా?

చాన్నాళ్ల తరువాత ఒక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అయితే ఈ ప్రభుత్వం పూర్తికాలం అంధకారంలో ఉండగలదా అనేది అనుమానం. ఎందుకంటె కేంద్రంలో పని చేస్తున్న బిజెపి ప్రతిపక్ష ప్రభుత్వాలను కూలగొడుతూ వస్తోంది. ఇప్పటికే 8రాష్ట్రాలలోఆ పనిచేసి తమ ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకుంది.హిమాచల్‌ప్రదేశ్‌లోనూ అలాంటి ప్రయత్నం తప్పక చేసి తీరుతుంది బిజెపి. అందుకని ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ప్రభుత్వ అపసవ్య విధానాలు

దేశంలో కోట్లాది గ్రామీణ శ్రామికులకు కనీస ఉపాధిని గ్యారంటీ చేసే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి ప్రభుత్వఅపసవ్య విధానాలు శాపంగా మారాయి. ఉపాధిహామీ నిధులను సకాలంలో విడుదల చేయకుండా కేంద్రప్రభుత్వం కాలయాపన చేస్తోంది. దాదాపు రూ.10 వేల కోట్ల బకాయిలను కేంద్రం చెల్లించాలని పార్లమెంట్‌కు ప్రభుత్వం వెల్లడించిన గణాంకాలే తెలుపుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన బకాయిలు ఇప్పటివరకు రూ.700 కోట్లకు చేరుకుంది. కరోనా లాక్‌డౌన్లతో పట్టణాల్లో ఉపాధి పోయాక ఉపాధి హామీ ప్రాధాన్యత పెరిగింది. వ్యవసాయ సంక్షోభం, భారీ యంత్రాల ప్రవేశంతో వ్యవసాయ కార్మికుల పనిదినాలు తగ్గిపోయి ఉపాధి హామీ అవసరం పెరిగింది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పారిశ్రామిక విప్లవంతో పర్యావరణానికి ముప్పు!

*ఇటీవల కాలంలో వేస్ట్ మేనేజ్‌మెంట్ ద్వారా కొంతమేరకు ఉపశమనం చర్యలు చేపట్టారు. తడిచెత్త, పొడిచెత్త ద్వారా కొన్ని చర్యలు చేపట్టారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛ పేరుతో అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఓపెన్ డిఫికేషన్ (బహిరంగ మలమూత్ర విసర్జన) పూర్తిగా నివారించాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పర్యావరణ పరిరక్షణ కోసం, సంబంధిత శాఖలకు నిధులు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. ఆధునిక యంత్రాలు సమకూర్చాలి. ముఖ్యంగా మాన్యువల్ స్కేవేజింగ్ సమూలంగా నిర్మూలించాలి. ప్రపంచ దేశాలు అన్నీ తూ.చ తప్పకుండా ఐక్యరాజ్యసమితి, కాప్, ప్యారిస్ ఒప్పందాలు అనుసరించాలి. ఆధునీకరణ, అభివృద్ధి పేరుతో భవిష్యత్తు తరాలకు అంధకారంలో ఉండేటట్లు చేయరాదు. పర్యావరణ రక్షణ ద్వారానే సకల ప్రాణికోటి సుఖజీవనం సాగిస్తుంది అని అందరూ గ్రహించాలి.*



ఐ.ప్రసాదరావు

పారిశ్రామిక విప్లవం అనంతరం ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణానికి ముప్పు వాటిల్లింది. తదనంతరం ప్రపంచ దేశాలమధ్య ఆధిపత్యపోరు,ప్రపంచ యుద్ధాలు, మైనింగ్, అడవులు నరికివేత,ప్లాస్టిక్ వినియోగం, రసాయనిక ఎరువులు,పురుగుమందులు వాడకం, ఎలక్ట్రానిక్ వస్తువులు వాడకం, అధిక జనాభా, పరిశ్రమలు స్థాపించడం, పెట్రోల్, డీజిల్ గ్యాస్ ద్వారా నడిచే వాహనాలు, ఆహార వృధా, థర్మల్ విద్యుత్ ఉత్పత్తి తదితర వస్తువులు వాడకం ద్వారా భూగోళం అంతా కాలుష్యం పెరుగుతూ, పర్యావరణం విషవలయంగా మారింది. నేటి తరంతోపాటు భవిష్యత్తు తరాలకు ఈ భూమి మీద మనుగడ లేకుండా పరిస్థితి నెలకొంది. దీనికి అంతటికీ ప్రధాన కారణం మానవ తప్పిదాలు అని గ్రహించాలి. మనదేశంలో 'జోషి మఠ్' తాజా ఉదాహరణ. దీనికి అంతటికీ మించి ఆఫర్లు, డిస్కౌంట్లు పేరుతో రకరకాల వస్తువులు మార్కెట్లో విపరీతంగా అందుబాటులోకి రావడంతో అవసరానికి మించి వస్తువులు కొనడం, ప్రస్తుతం వాడుతున్న అనేక వస్తువులు, దుస్తులు కూడా స్క్రాప్ రూపంలో భూ ఉపరితలం అంతా ఆక్రమిస్తూ, వ్యర్థ అనకొండలుగా మారి విషవాయువులు వెదజల్లుతూ పర్యావరణం, ప్రజలు రకరకాల సమస్యలు, ప్రమాదాలతో సతమతం అవుతున్నారు. ఇకనైనా పౌరులు ఆలోచన చేయాలి. పర్యావరణ రక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా పిల్లలకు డబ్బులు, ఆస్తులు, అంతస్తులు ఇవ్వడమే ప్రధాన ధ్యేయంగా పయనిస్తున్న తల్లిదండ్రులారా ఇకనైనా పరిశుభ్రమైన ప్రశాంతత కలిగిన పర్యావరణం ఇవ్వడానికి ప్రయత్నాలు చేయండి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 93 కోట్ల టన్నుల ఆహార వ్యర్థాలు వస్తుండగా మనదేశంలో ఏడు కోట్ల టన్నుల ఆహారవ్యర్థాలు వస్తున్నట్లు సమాచారం. ఇక మనదేశంలో సగటున ప్రతీ కుటుంబం నుంచి సంవత్సరానికి 50కేజీల ఆహార వ్యర్థాలు వస్తున్నాయి.ఒక కేజీ ఆహార వ్యర్థాల ద్వారా 4.5 కేజీల కార్బన్ డై ఆక్సైడ్ విడుదల అవుతూ పర్యావరణ కాలుష్యం జరుగుతుంది అని ఇకనైనా గ్రహించాలి. ఒకపక్క ఆకలి కేకలతో కోట్ల మంది ప్రజలు ఆర్తనాదాలు చేస్తుండగా, మరోవైపుటన్నుల కొద్దీ వేస్ట్ చేయడం అత్యంత బాధాకరమైన విషయం. ఇకనైనా అవసరం మేరకు వినియోగం చేయాలి.ఇక పండిన పంటచేను నుండి చేతికి చేరే క్రమంలో సుమారు 30శాతం రద్దు అవుతుంది అని గ్రహించాలి. ఇకనైనా పౌరులు, రైతులు ఆహార పదార్థాలు వేస్ట్ కాకుండా, అవసరం మేరకు వినియోగం చేస్తూ ఆహార భద్రతతోపాటు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహారధాన్యాలు అధిక ఉత్పత్తి చేసేక్రమంలో ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్ వాడకంతో పర్యావరణం, భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయి. ఈ సందర్భంగా ఆహార పదార్థాలు భుజించడంలో ప్రత్యామ్నాయం ఆహారం తీసుకోవడం మంచిది. బియ్యం,గోధుమ ఆహారమేకాకుండా చిరుధాన్యాలు తృణధాన్యాలు అలవాటు చేసుకోవాలి. ఈ ఆధునిక కాలంలో ఎలక్ట్రానిక్, ఎలక్ట్రిక్ (ఈ-వేస్ట్) ప్రపంచవ్యాప్తంగా అపరిమితంగా పెరుగుతూ పర్యావరణాన్ని ప్రమాదపు అంచున నిలబెడుతుంది. కంప్యూటర్స్, సెల్‌ఫోన్లు, లాప్‌టాప్ టాబ్లెట్ రకరకాల గాడ్జెట్లు వాడి పడేయడం ద్వారా భూ ఉపరితలం మీద వ్యర్థ అనకొండలు



పెరుగుతున్నాయి. కొత్త మోడళ్లు తరచూ మార్కెట్లో రావడం వల్ల ఆ మోజులో పడి పనిచేస్తున్న వాటిని కూడా స్క్రాప్ రూపంలో బయటకు వచ్చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో జనాభా కంటే ఎక్కువగా సెల్‌ఫోన్లు, కారులు, ద్విచక్ర వాహనాలు ఉన్నట్లు సమాచారం. ఇక వివిధ రకాల రవాణా సౌకర్యాలు ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు, కార్లు వాడడం ఎక్కువగా ఉంటుంది. ప్రతి కుటుంబ సభ్యులకు సెల్, వాహన వాడకాలు పెరుగుతున్నాయి. దీంతో పెట్రోల్, డీజిల్ గ్యాస్ వాడకం పెరిగి, వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్, మోనాక్సైడ్ వంటివి పెరిగి అనారోగ్యాలు, పర్యావరణ కాలుష్యం పెరుగుతుంది.సాధ్యమైనంత వరకూ పబ్లిక్ రవాణా వాడటంద్వారా పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రయత్నాలు చేయాలి. ఇక ఆధిపత్యం కోసం చేస్తున్న యుద్ధాలు అత్యంత కాలుష్యం వెదజల్లుతుంది. అలాగే కొన్ని దేశాలు తరచూ అణు పరీక్షలు, రాకెట్లు, క్షిపణులు ప్రయోగం ద్వారా కాలుష్యానికి కారణమవుతున్నారు. ఇక ప్రపంచవ్యాప్తంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ద్వారా యేటా కొన్ని కోట్ల టన్నులవ్యర్థాలు విడుస్తున్నారు. దీంతో భూతాపం పెరుగుతుంది. మంచు పర్వతాలు కరిగి సముద్ర నీటి మట్టాలు పెరిగి అనేక పల్లపు ప్రాంతాలు మునుగుట ప్రారంభం అవుతుంది. తస్మాత్ జాగ్రత్త. రీసైక్లింగ్, రీయూజ్, రెడ్యూస్' అనే నినాదంతో ముందుకు సాగాలి. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో బ్యానర్లు, ఫ్లెక్సీలపై నిషేధం విధించారు. మంచి పరిణామం. అయితే దాని స్థానంలో గుడ్డ బ్యానర్లు, ప్రమాణాలకు తగినట్టుగా ఉండే ప్లాస్టిక్ వినియోగానికి వీలుగా నూతన విధానాన్ని ప్రోత్సహించాలి.ఆయా రంగాల వారికి ఉపాధి కల్పించాలి. అడవుల నరికివేత ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న నేటి పరిస్థితుల్లో అన్నిదేశాలు అటవీ రక్షణకు పాటుపడాలి. ప్రపంచంలోనే అతిపెద్ద అటవీ ప్రాంతం ఆమేజాన్ అడవులు నరికివేత జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖలోని రుషికొండ తవ్వకాలు ఆందోళన కలిగిస్తుంది. అనేక చోట్లఅక్రమ గనులు తవ్వకాలు జరుగుతున్నాయి.అభివృద్ధి పేరుతో అడవులు కొండలు, గుట్టలు నాశనం చేస్తున్నారు. పర్యావరణ చట్టాలకు వ్యతిరేకంగా, అంతర్జాతీయ చట్టాలకు, కాప్, ప్యారిస్ ఒప్పందాలకు వ్యతిరేకంగా నేడు అనేక దేశాలు పయనిస్తూ ప్రపంచాన్ని ప్రమాదంలో పడేస్తున్నారు. అడవులు తరచూ తగలబడటం కూడా పర్యావరణాన్ని కలుషితం చేస్తుంది. మనదేశంలో యన్.జి.టి నిబంధనలు పాటించకుండా అనేక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. దీనివెనుక ప్రభుత్వాల సహకారం, రాజకీయ నాయ కులు అండదండలు పుష్కలంగా ఉంటున్నాయి. ఇక మనదేశంలో ఉత్పత్తి అయ్యే 60 శాతం విద్యుత్, బొగ్గు ద్వారా అనగా థర్మల్ విద్యుత్ ఈ క్రమంలో అనేక రకాల వాయు, నీటి కాలుష్యం పెరుగుతూ వస్తోంది. ఇకనైనా సోలార్ విద్యుత్, పవన విద్యుత్‌పై దృష్టి సారించాలి. యూజ్ అండ్‌త్రో, రెడిమేడ్ వస్తువులు, దుస్తులు వంటివి పెద్ద పెద్ద పట్టణాలు నగరాలు నుంచి గ్రామీణ ప్రాంతాల వరకూ అందుబాటులోకి, వినియోగంలోకి రావడం ద్వారా వేస్టేజ్ భారీ స్థాయిలో పెరిగిపోయింది. పర్యావరణానికి సంబంధించి అనేక అసౌమ్యతలకు కారణం అవుతుంది. ఇటీవల కాలంలో వేస్ట్ మేనేజ్‌మెంట్ ద్వారా కొంతమేరకు ఉపశమనం చర్యలు చేపట్టారు. తడిచెత్త, పొడిచెత్త ద్వారా కొన్ని చర్యలు చేపట్టారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛ పేరుతో అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఓపెన్ డిఫికేషన్ (బహిరంగ మలమూత్ర విసర్జన) పూర్తిగా నివారించాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పర్యావరణ పరిరక్షణ కోసం, సంబంధిత శాఖలకు నిధులు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. ఆధునిక యంత్రాలు సమకూర్చాలి. ముఖ్యంగా మాన్యువల్ స్కేవేజింగ్ సమూలంగా నిర్మూలించాలి. ప్రపంచ దేశాలు అన్నీ తూ.చ తప్పకుండా ఐక్యరాజ్యసమితి, కాప్, ప్యారిస్ ఒప్పందాలు అనుసరించాలి. ఆధునీకరణ, అభివృద్ధి పేరుతో భవిష్యత్తు తరాలకు అంధకారంలో ఉండేటట్లు చేయ రాదు. పర్యావరణ రక్షణ ద్వారానే సకల ప్రాణికోటి సుఖజీవనం సాగిస్తుంది అని అందరూ గ్రహించాలి. ఆ విధంగా అందరూ పయనించాలని ఆశిద్దాం. ●

# కేంద్ర బడ్జెట్‌లో అన్నదాతలకు కలగని ఊరట

బొల్లిముంత సాంబశివరావు

మోడీ నాయకత్వాన ఉన్న ఎన్డీయే ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన మొత్తం బడ్జెట్ 45,03,097 కోట్లు. అప్పులు 17,86,816 కోట్లు కాగా, ద్రవ్యలోటు 17,86,816 కోట్లు. రెవెన్యూ లోటు 8,69,855 కోట్లు. బడ్జెట్ ప్రారంభిస్తూ అమృతకాలంలో ప్రవేశపెడుతున్న బడ్జెట్‌గా మంత్రి అభివర్ణించారు. కాని అమృతం అనే పథం కన్నా పేదల, రైతుల జీవితాల్లో కటిక చేదును నింపే కాలమంటే బాగుంటుంది. మనది ఇప్పటికీ వ్యవసాయ దేశం. 68 శాతం ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ఇప్పటికీ వ్యవసాయ రంగమే పునాది. అలాంటి రంగానికి బడ్జెట్ కేటాయింపులు చూస్తే మోడీ ప్రభుత్వానికి వ్యవసాయం అన్నా, రైతాంగం అన్నా ఎంత చిన్నచూపో తెలుస్తుంది. 2022-23 ఆర్థిక బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 1,51,521 కేటాయించగా, 2023-24 ఆర్థిక బడ్జెట్‌లో 1,44,214 కోట్లకు తగ్గించారు. రైతాంగానికి ఇచ్చే అనేక సబ్సిడీల్లో కోత విధించారు. సేద్యం ద్వారా రైతాంగం అధిక దిగుబడులు సాధించాలంటే రసాయనిక ఎరువుల వినియోగంతప్పని సరి.సేద్యంలో 80 శాతంపైగా చిన్న, సన్నకారు రైతులే. రసాయనిక ఎవరుల వినియోగం వీరికి తలకు మించిన భారంగా మారింది. సస్యవిప్లవ కాలంలో రైతాంగం రసాయనిక ఎరువుల వాడకానికి అలవాటు చేయడానికి ప్రపంచ బ్యాంకు ఎరువులపై సబ్సిడీలు ఇచ్చేందుకు భారత ప్రభుత్వానికి ఆర్థిక సహాయాన్ని అందించింది. ఎరువుల వాడకానికి రైతులు అలవాటు పడిన తర్వాత సబ్సిడీలు తగ్గించమని ప్రపంచబ్యాంక్ భారత పాలకులపై ఒత్తిడి ప్రారంభించడంతో సబ్సిడీ తగ్గింపులు ప్రారంభమైనవి. క్రమంగా ఎరువుల ధరల నిర్ణయాన్ని ఫ్యాక్టరీ యజమానులకే అప్పగించడం, పోషకాలను బట్టి ఎరువుల సబ్సిడీలు ప్రకటించడం, ఇప్పుడు సబ్సిడీల్లో కోత విధించడం ప్రపంచ బ్యాంకు సూచనల మేర జరుగుతున్నదే. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 2,25,200 కోట్లు కేటాయించగా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో 1,75,099.92కోట్లకు సబ్సిడీతగ్గించారు. కోట్ల ఎకరాల్లో సాగయ్యే వ్యవసాయాన్ని సమూలంగా మార్చేందుకు అసలు నిధులేమి లేని పథకాన్ని కేంద్రం తెస్తున్నది. ఈ పథకానికి బడ్జెట్లో నిధులు కేటాయింపులు ఉండవు. ఎరువులపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలో కొంత తగ్గించి ఈ స్కీమ్‌కు కేటాయిస్తారు. ఫలితంగా ఎరువుల సబ్సిడీలో కోత ప్రారంభమవుతుంది. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ అంతకు ముందు విడుదలచేసిన సబ్సిడీలో మిగులు చూపిన రాష్ట్రాలకు పిఎం ప్రణావ్ నిధుల్లో 50శాతం గ్రాంటుగాఇస్తారు.ఈ విధంగా ప్రతి సంవత్సరం ఎరువుల సబ్సిడీని తగ్గిస్తూ పథకానికి మళ్లిస్తారు. చివరికి పూర్తిగా ఎరువుల సబ్సిడీకి మంగళం పాడుతారు. పిఎం కిసాన్ యోజన పథకానికి 68వేల కోట్ల నుండి 60వేల కోట్లకు బడ్జెట్ తగ్గింపులు ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో ఈ పథకానికి 68 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో 60వేల కోట్లు మాత్రమే కేటాయించారు. అర్హులైన రైతులందరికీ ఈ పథకం ద్వారా పెట్టుబడిసాయం అందిస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం ఇప్పటికే చాలా మందిరైతులను వివిధ వంకలతో పథకం నుంచి తప్పించింది. పథకానికి నిధులు తగ్గించటం ద్వారా మరికొంత మంది రైతులను ఇందుకు దూరం చేస్తుంది. పిఎం ఫసల్ బీమా పథకం ద్వారా పంటల బీమా కోసం రైతులుచెల్లించాల్సిన ప్రీమియంలో రైతులు నామమాత్రంగా చెల్లిస్తే చాలని మిగతా ప్రీమియం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లిస్తాయని మోడీ ప్రభుత్వం ప్రకటించింది. రైతులందరూ ఈ పథకంలో చేరటం ద్వారా పంట నష్టపరిహారం పొందుతారని చెప్పింది.ఈ పథకంవలన రైతుల కన్నా దేశ, విదేశీ బీమా కంపెనీలు వేల కోట్లు లాభాలు గడించాయి. గత ఆర్థిక బడ్జెట్‌లో ఈ పథకానికి 15,500 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్‌లో 13,625 కోట్లు మాత్రమే కేటాయింపు జరిగింది. దీన్ని గమ నిస్తే తాను చెల్లించే ప్రీమియం తగ్గించుకుని రైతులపై భారం మోపనుంది. ఈబడ్జెట్‌లో పంటల కొనుగోళ్లకు సంబంధించిన కేటాయింపులు, మార్కెట్ యార్డులకు నిధుల కేటాయింపులకు సంబంధించిన ప్రతిపాదన లేదు. అంటే పంటల కొనుగోళ్లకు బాధ్యత వహించమని చెప్పటమే. ●

# కన్నడనాట కమల వికాసమా? విలాపమా?



అడపా నాగదుర్గా రావు

దక్షిణ భారతంలో కమల వికాసానికి రానున్న కర్ణాటక ఎన్నికలు 'శీలపరీక్ష' పెట్టనున్నాయి. దేశవ్యాప్తంగా పలుచోట్ల కమలం జైత్రయాత్ర కొనసాగుతున్నా దక్షిణభారతంలో విజయ దాహం తీరకపోవడం ఆపార్టీ అధినాయకత్వానికి సవాల్‌గా మారింది. ఒక్క కర్ణాటక రాష్ట్రం మినహాయిస్తే మిగిలిన దక్షిణాది రాష్ట్రాల్లో బాలారిష్టాలు దాటలేకపోతున్న భారతీయ జనతాపార్టీ ఈసారి కర్ణాటకలోనే సంపూర్ణ మెజారిటీ సాధించి తిరిగి అధికారాన్ని నిలబెట్టుకుంటుందా? లేదా అన్నదే సర్వత్రా ఆసక్తిరేపుతుంది. ఈ యేడాది మే లోపు జరగనున్న ఎన్నికలు కమల వికాసానికి దారితీస్తాయా? లేక కమల విలాపాన్ని మిగులుస్తాయా? అనేది జాతీయ స్థాయిలో చర్చను రేపుతుంది. ఇప్పుడు కర్ణాటక బిజెపిలో అన్ని డ్యూయల్ రోలే. డబుల్ ఇంజన్ సర్కార్ అంటూ ఎన్నికల ప్రచారం అటు 'మోడీ,షా ద్వయం, ఇటు 'యడ్డీ-బొమ్మై జోడి వెరసి కన్నడనాట ఎన్నికల నాటికి బిజెపి రక్తికట్టించే దృశ్యం. దక్షిణాదిన రాష్ట్రాల్లో బిజెపి అత్యంత బలంగా ఉన్నఏకైక రాష్ట్రం కర్ణాటక. మొట్టమొదట అధికారంలోకి వచ్చింది ఈ రాష్ట్రామే. ప్రస్తుతం తమ పాలనలో పార్టీ వెలుగులీనుతున్నది ఇక్కడే. కానీ గత కొంత కాలంగా కర్ణాటకలో అధికార బిజెపి పరిస్థితి ఏమంత ఆశాజనకంగా లేదనేది వాస్తవం. కర్ణాటకలో పార్టీ ప్రాభవంతో తెలంగాణ, ఆంధ్రాలో సత్తా చాటాలని ఊగుతున్న కమలానికి రానున్న ఎన్నికలు అగ్నిపరీక్షగా మారనున్నాయి. రాష్ట్రప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి పార్టీ నాయకత్వంలో పెరిగిన విభేదాలు, ప్రధానంగా పాలనలో అవినీతి, కొత్త పార్టీల ఏర్పాటు, సామాజిక సమీకరణాల్లో తేడా కొడుతున్న లెక్కలు వెరసి బిజెపికు గడ్డుకాలాన్ని తీసుకొచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా యద్యూరప్పను ముఖ్యమంత్రిగా మార్చిన తర్వాత మార్పు కనిపిస్తుందనుకుంటే పార్టీ జాతీయ నాయకత్వం ఆశించిన మార్పు రాకపోవడం కమలానికి ఆందోళన కలిగిస్తుంది. వాస్తవానికి బిజెపిలో నరేంద్రమోడీ అమిత్‌షా హవా పెరగకముందే కర్ణాటకలో బిజెపి ఓ స్థాయి విజయాలను అందుకోగలిగింది. 2009 లోక్‌సభ ఎన్నికల నాటికి 41.63 శాతం ఓట్లతో 19 పార్లమెంట్ స్థానాలు కైవసం చేసుకుంటే 2013అసెంబ్లీ ఎన్నికల నాటికి 19.90 శాతానికి దిగజారి కేవలం 40స్థానాలకు పరిమితమైంది. దీనికి ప్రధాన కారణం జాతీయ నాయకత్వ ప్రభ కంటే స్థానిక నాయకత్వ ఐకమత్యం హవానే ఇక్కడ ఏ ఎన్నిక ఫలితానైనా డిసైడ్ చేయగలు



గుతుందనేది ఫలితాలు చెబుతున్న సారాంశం. మొత్తం 224 అసెంబ్లీ స్థానాలకు గానూ 2018 ఎన్నికల్లో బిజెపి 36.20 శాతం ఓటింగ్ సాధించి 104 స్థానాల్లో విజయం సాధిస్తే 38 శాతం ఓటింగ్ సాధించినా కాంగ్రెస్ కేవలం 78 స్థానాలకు పరిమితమైపోయింది. జేడిఎస్ 18.40 శాతం ఓట్లు సాధించి 38 స్థానాలు గెలుచుకొని ఆ పార్టీ కింగ్ మేకర్ కావడం, చివరికి కొంతకాలం కింగ్‌కావడం కన్నడ రాజకీయాల్లో చరిత్ర సృష్టించాయి. సంపూర్ణ మెజార్టీ లేకపోయినా బిజెపి ఆడిన పొలిటికల్ గేమ్ ప్లాన్‌లో ప్రస్తుతం అధికార పీఠంలో వెలుగువెలుగుతుంది. దీనిని పూర్తిస్థాయిలో నిలబెట్టుకునేందుకు మే నెలలో అటు,ఇటు జరిగే ఎన్నికల్లో గెలిచేందుకు అన్ని మార్గాలను అధినాయకత్వం అన్వేషించి మెదడుకు పదునుపెడుతుంది. యడ్యూరప్పను దూరం పెడితే ఫలితం లేదని భావిస్తున్న ఆ పార్టీ జాతీయ నాయకత్వం ఆయనతో ఆచితూచి వ్యవహరిస్తోంది. పాలనాపరంగా ఆశించిన ఫలితాలు బిజెపి అందుకోలేకపోయిందనే విమర్శలు సామాన్య కన్నడీగులలో పెరిగిపోయాయి. ముఖ్యంగా అవినీతి, కాంట్రాక్టర్ల బిల్లుచెల్లింపులో 40 శాతానికిపైగా కమిషన్లు దండుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. కమిషన్ల ఒత్తిడితో కాంట్రాక్టర్ ఆత్మ హత్యకు పాల్పడటం,13వేల పాఠశాలలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వారు సిఎం బొమ్మై నేతృత్వంలో నేతలు భారీ అవినీతికి పాల్పడ్డారంటూ జాతీయస్థాయిలో చేసిన ఫిర్యాదులు, నేతల అనైతిక కార్యక్రమాలు ప్రభుత్వ పరువును ముంటగలిపాయి. మరోవైపు పట్టణ ప్రాంతాల్లో పార్టీకి బలమున్న ప్రాంతాల్లో కూడా కనీస సౌకర్యాలు మెరుగుపర్చకపోవడం ఆపార్టీకి దెబ్బతగిలే అవకాశం కనిపిస్తుంది. పార్టీలో యడ్డీ- బొమ్మై వర్గాల మధ్య అంతర్గత విభేదాలు చాపకిందనీరులా విజయావకాశాలను దెబ్బతీసేలా కనిపిస్తున్నాయి. 41అసెంబ్లీ స్థానాలున్న కలబురగి రీజియన్ చుట్టుపక్కల బళ్లారి, రాయచూర్, యాదగిరి, కొప్పళ్ లాంటి ప్రాంతాల్లో పట్టున్న ఆ పార్టీనేత గాలి జనార్దన్ రెడ్డి కొత్తపార్టీ ఏర్పాటు కూడా బిజెపి విజయానికి కొంతమేరకు బ్రేకులు వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఎన్నికలు సమీపిస్తున్నవేళయడ్యూరప్ప తన రాజకీయ సన్యాసంపై చేసిన వ్యాఖ్యలు కూడా కేడర్‌లో టెన్షన్ పెంచుతున్నాయి. ఇటీవల సౌత్ ఫస్ట్-పీపుల్స్ పల్స్ నిర్వహించిన సర్వేలో అధికార బిజెపి 91 స్థానాలకు పరిమితం కావచ్చని వెల్లడించింది. ఈ మొత్తం పరిణామాలను నిశితంగా గమనిస్తున్న బిజెపి అధినాయకత్వం తమ అమ్ములపొదిలో హిందూత్వ అస్త్రాన్ని పదునుపెడుతుంది. ఒకవైపుయడ్డీని బుజ్జగించుకుంటూనే ప్రత్యర్థి పార్టీలపై విమర్శల దూకుడు పెంచుతుంది. దేశభక్తులకు ఓటేస్తారా -దేశాన్ని విభజించే తుక్డే తుక్డే గ్యాంక్‌కు ఓటేస్తారా అంటూ స్లోగన్‌లు అందుకుంటుంది. గతంలో కాంగ్రెస్-జెడిఎస్ ప్రభుత్వం పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియన్ సభ్యులపై కేసుల ఉపసంహరణ లాంటి అంశాలను అనూహ్యంగా తెరమీదకు తీసుకొస్తోంది. కాంగ్రెస్ బలమైన నేత, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను టిప్పుసుల్తాన్‌తో పోలుస్తుంది. కన్నడనాట ఎన్నికల నగరాకు ముందు నెలకొన్న మొత్తంపరిణామాలు మరోసారి జెడిఎస్‌కు ఆయాచితవరంలా లాభించేలా కనిపిస్తున్నాయి. కనీసం ఓ ముప్పై అసెంబ్లీస్థానాల్లో జెడిఎస్ పాగా వేయగలిగితే రెండు జాతీయ పార్టీలకు చిక్కులు తలెత్తే అవకాశాలు లేకపోలేదు. ●



# దేశంలో 94 కోట్లకుపైబడిన రిజిస్టర్డ్ ఓటర్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** భారత్‌లో 1951నుంచి పరిశీలనచేస్తే ఆరురెట్లు ఓటర్లు పెరిగారు. తాజాగా ఓటర్లజాబితాలను రిశీలిస్తే 94 కోట్లమందివరకూ ఉన్నట్లు తేలింది. ఈ ఏడాదిజనవరి ఒకటవ తేదీనాటికి మొత్తం దేశంలోని ఓటర్లు 94,50,25,694 మంది ఉన్నట్లు కేంద్ర ఎన్నికలసంఘం ప్రకటించింది. ఏటికేడాది కొత్తగా రిజిస్టరు అవుతున్న ఓటర్లసంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఈ ఏడాది ఇప్పటివరకూ భారత్‌లో మొత్తం రిజిస్టరు అయిన ఓటర్లు 94.50 కోట్లమందివరకూ ఉన్నట్లు తేలింది. అయితే వీరిలో మూడోవంతు మంది వారి ఓటు హక్కును వినియోగించుకోవడం లేదని తేలింది. గత లోక్‌సభ ఎన్నికల్లో కూడా వీరంతా ఓటు హక్కు వినియోగించుకోలేదు. దీనితో ఎన్నికల సంఘం అవగాహన సదస్సులు నిర్వహించి ఓటర్లను పోలింగ్‌కేంద్రాలవైపు రప్పించే కార్యాచరణను అమలుచేసింది. 1951లో మొట్టమొదటి సార్వత్రిక ఎన్నికలకు రూపొందించిన ఓటర్ల జాబితా కేవలం 17.32కోట్లు మాత్రమే ఉన్నారు. వీరిలో 45.67 శాతంమంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. భారత్‌కు అప్పుడే స్వాతంత్ర్యం వచ్చినతర్వాత నిర్వహించినమొట్టమొదటి ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగం 45.67శాతం మాత్రమేనని తేలింది. 1957 ఎన్నికల్లో రిజిస్టరు ఓటర్లు 19.37 కోట్లకుపెరిగారు. 47.74 శాతంమంది వీరిలో వారి ఓటుహక్కు వినియోగించుకున్నారు. రానురాను ఓటర్లలో చైతన్యం పెరిగింది. ఇటీవలికాలంలో 75శాతం కూడా పోలింగ్ జరిగినట్లు వస్తున్న వార్తలు లేకపోలేదు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో సుమారు 30 కోట్లమంది ఓటర్లు పోలింగ్‌బూత్‌లవైపునకు రాలేదని తేలింది. పట్టణప్రాంతాల్లోని ప్రజలు, యువత, వలస జీవులు ఈ 30 కోట్ల మిస్సింగ్ ఓటర్లలో ఉన్నారు. ఇటీవలజరిగిన గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీఎన్నికల్లో పట్టణప్రాంతాల్లోనే ఎక్కువ ఓట్లు పోల్‌కాలేదని తెలుస్తోంది. ఇక వలసజీవులకోసం వారి పేర్లు ఓటర్ల జాబితాల్లో వారి సొంతరాష్ట్రాల్లో ఉన్నాయి. వివిధ కారణాలతో వారంతా స్వరాష్ట్రాలకు వెళ్లి ఓటుహక్కు విని యోగించు కోలేక పోతున్నారు. ఇటువంటి వారికోసమే ఎన్నికల సంఘం రిమోట్ వోటింగ్ టెక్నాలజీ ప్రవేశ పెట్టాలని ప్రతి పాదిం చింది. అయితే రాజకీ యంగా ఏకాభి ప్రాయ సాధన 1962 ఎన్నికల్లో 50శాతం దాటింది. 55.42శాతం ఓటు హక్కు వినియోగించు కున్నారు. 21.64 కోట్లమంది ఓటుహక్కు వినియోగించుకున్నట్లు తేలింది. 2009లో 71.70మంది ఓటర్లలో 58.21శాతం మంది ఓటుహక్కు విని యోగించుకున్నారు. 2014 ఎన్నికల్లో ఓటర్లు 66.44శాతం మంది ఓటుహక్కువినియోగించుకోగా మొత్తం రిజిస్టరు ఓటర్లు 83.40 కోట్ల వరకూ ఉన్నారు. ఇక 2019 సార్వత్రిక ఎన్మిల్లో 91.20 కోట్లమంది రిజిస్టరు ఓటర్లలో కేవలం 67.40శాతం మాత్రమే ఓటుహక్కును వినియోగించుకున్నారు.

**ఓటుహక్కు వినియోగంచుకోని ఓటర్లు 30 కోట్లు**
**అవగాహన పెంచేందుకు ఎన్నికల సంఘం కసరత్తులు**

# మోడీపై బిబిసి డాక్యుమెంటరీ నిషేధం
# 500మందికిపైగా మేధావులు విద్యావేత్తల నిరసన

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5:** దేశంలో సుమారు 500 మందికిపైగా శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు ప్రధానిమోడీపై బిబిసి రూపొందించిన లఘుచిత్రాన్ని నిషేధించడంపై తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. ఈ చర్యలు భారత సార్వభౌమత్వాన్ని, సమైక్యతను తక్కువగా అంచనావేయడమేనని డాక్యుమెంటరీని పరిశీలనపేరిట నిషేధించడం తగదని వారు పేర్కొన్నారు. రెండు భాగాలుగా వచ్చిన డాక్యుమెంటరీని తొలగించడం భారత పౌరుల స్వేచ్ఛ హక్కులను హరించడమే అవుతుందని వారన్నారు. ఇండియా ది మోడీ క్వశ్చన్‌పేరిట రూపొందించిన ఈ డాక్యుమెంటరీలో గోద్రా అల్లర్ల సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. అందుకే బిజెపి ప్రభుత్వానికి కోపం రప్పించిందని నిపుణులు పేర్కొంటున్నారు. వర్సిటీ పాలకవర్గాలు కూడా ఈ డాక్యుమెంటరీప్రదర్శనపై ఆంక్షలు విధించడం అర్థరహితమని పేర్కొన్నారు. విద్యారంగంలోని స్వేచ్ఛను, మౌలిక సూత్రాలను ఈ చర్యలు ఉల్లంఘించాయని, వర్సిటీలు బహిరంగ చర్చలకు తెరతీయాలని, సోషల్, రాజకీయరంగాలపై ప్రశ్నలు సంధించాలనిసూచించారు. ప్రజాస్వామ్య సమాజం సవ్యరీతిలో వెళుతున్నది లేనిదీ వారే ప్రశ్నించాలన్నారు. యూనివర్సిటీలు కొందరి అభిప్రాయాలను వైఖరులను స్తంభింపచేసే హక్కులు అధికారాలు లేవని, కేవలం ప్రభుత్వ ఆదేశాలమేరకే జరిగినట్లు భావించాల్సి వస్తుందన్నారు. బిబిసి డాక్యుమెంటరీ ఎలాంటిప్రాథమిక కొత్త అంశాలను లేవనెత్త లేదని, 2002లో జరిగిన సంఘటనలనే ప్రస్తావించిందని, ఇప్పటికే జాతీయ మానవ హక్కుల కమిషన్ ఒక ముగింపు ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ అల్లర్లను అణిచివేయడంలోఘోరంగా విఫలం అయిందని చెప్పిందని గుర్తుచేసారు. ప్రజలకు రాజ్యాంగంప్రసాదించిన హక్కులను పరిరక్షించడంలో రాష్ట్రం స్థూలంగా విఫలం అయిందని ప్రకటించిందని, గోద్రా విషాదంనుంచి ఈ హింస కొనసాగుతూనే ఉందని, కొన్నివారాలపాటు కొనసాగిందని పరిశోధకులు, చలనచిత్ర నిర్మాతలు, మానవహక్కుల కార్యకర్తలు కూడా ఇదేవిధమైన అభిప్రాయాలు ప్రకటించారన్నారు. ఈ అల్లర్లను ప్రేరేపించినవారు ఎప్పటికీ ఇప్పటికీ కూడా చట్టపరిధిలోనికి రాలేదని, ఇది ఎంతో బాధ్యతారాహిత్యమని వారన్నారు.



బిబిసి డాక్యుమెంటరీలో లేవనెత్తిన ప్రశ్నలు ఎంతో ముఖ్యమైవని ఈ చిత్రాన్ని నిషేధించడం అనేది కేవలం వాణిని మూగబోయేలా చేయడమేనని మేధావులు వెల్లడించారు.

ఈ డాక్యు మెంటరీలో తెరపైకి వచ్చిన వ్యక్తి టోనీ బ్లెయిర్ ప్రధానిగా ఉన్న కాలంలో విదేశాంగ మంత్రిగాపనిచేసిన జాక్‌స్ట్రా అని గుర్తుచేసిన మేధావి వర్గం ఈసీరియల్ పాత్రలో ఇరాకి ఆయుధాలు సామూహిక విధ్వంసానికి సరఫరా చేసారన్న అవాస్తవాలు ప్రసారం చేసినట్లు చూపించారని గుర్తుచేసారు. బిబిసి డాక్యుమెంటరీని ఇప్పటివరకూ వీక్షించిన వివిధ రంగాలు కూడా వారి అభిప్రాయాలను వివిధ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌పై పంచుకోవాలని, అలాగే భారతీయ పండితులు, కార్యకర్తలతో పంచుకోవాలని విజ్ఞప్తిచేసారు.



# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 42శాతానికి కరవు భత్యం పెంపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** కేంద్ర ప్రభుత్వరంగ ఉద్యోగులకు ప్రభుత్వం నాలుగు పర్సంటేజి పాయింట్లుపెంచి ప్రస్తుతం ఉన్న 38 శాతం ఉంచి 42శాతానికి డిఎ(కరవుభత్యం) పెంచుతోంది. దీనివల్లకేంద్ర ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేస్తున్న కోటిమందికిపైగా ఉద్యోగులు, పింఛన్‌దార్లకు నాలుగు పర్సంటేజి పాయింట్లుపెరుగుతాయి. తాజాగా వెలువడిన వినియోగరంగ ధరలసూచీ ఆధారంగా కరువుభత్యాన్ని పెంచారు. ప్రతినెలా కార్మికబ్యూరో వినియోగరంగధరలసూచీని ప్రకటిస్తుంది. కార్మికశాఖ పరిధిలో ఈ బ్యూరోపనిచేస్తోంది. అఃలభారత రైల్వే సమాఖ్య ప్రధాన కార్యదర్శి శివగోపాల్‌మిశ్రా మాట్లాడుతూ డిసెంబరునెలకుగాను సిపిఐ ఐడబుల్యు జనవరి 31వ తేదీ విడుదలచేసిందని కరవుభత్యంపెంపు ఆప్రకారం 4.23 శాతంపాయింట్లుపెరిగాయి. దీనితో ప్రభుత్వం నాలుగుపర్సంటేజిపాయింట్లుపెంచి 42శాతానికి చేర్చిందని ప్రకటించారు. ఆర్థికశాఖలోని వ్యయవిభాగం ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తుంది. కేంద్ర కేబినెట్ ఆమోదం పొందిన తర్వాతనే ఈ భత్యం అమలుకువస్తుంది. ఈఏడాది జనవరి ఒకటవ తేదీనుంచి ఈ డిఎపెంపు వర్తిసునందని సెక్రటరీచెప్పారు. ప్రస్తుతం కోటిమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్‌దారులకు 38శాతం మాత్రమే డిఎ అందుతోంది. గతంలో 2022 సెప్టెంబరు 28వ తేదీ కరువుభత్యం సవరణజరిగింది. జులై 1వ తేదీనుంచి అమలుకువచ్చేటట్లు అమలుచేసారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులకు కరువుభత్యాన్ని సవరిస్తూ పెంచుతుంటారు. ప్రజల జీవన వ్యయం పెరుగుతున్నకొద్దీ కార్మికశాఖ వెలువరించిన పారిశ్రామిక కార్మికులకు రూపొందించే వినియోగరంగధరలసూచీ ఆధారంగానే ఏడాది సగటును తీసుకుని కరువుభత్యం నిర్ణయిస్తారు.

# 67.62కోట్లకు పెరిగిన ప్రపంచ వైరస్ బాధితులు
# 67.71 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఫిబ్రవరి 5:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్న చిన్నదేశాలు, ద్వీపకల్పదేశాల్లో వైరస్ జాడ మరింతపెరుగుతోంది. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 67.62కోట్ల మందికి కరోనాసోకి 67.71 లక్షలమంది చనిపోయారు. మరో 41,693 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 64.86కోట్లకు పైగా నమోదు కాగా మరో 2.08 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.50కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.08 లక్షలమంది చనిపోయారు. మరో 6497 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.36 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16 లక్షలమందిచనిపోయారు. మరో 8549 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.85 కోట్లకుపైగ ఆనమోదుకాగా మరో 34.49 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.31కోట్ల మందికి కరోనాసోకి వారిలో 15.31 లక్షలమంది చనిపోయారు. మరో 15,796 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.76 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.77 కోట్లకుపైగా బాధితులు వెలుగులోకి రాగా వారిలో 13.48 లక్షలమంది చనిపోయారు. మరో 10,226 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.59 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5.08 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కేసులునమోదుకాగా వారిలో 2,58,523 మందిచనిపోయారు.

రికవరీలు 1.20 కోట్లకుపైబడ్డాయి. మరో 4,56,589 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతూ ఆసుపత్రు ల్లోనే కొనసాగుతున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 25,446 మందిచనిపోయారు. రికవరీలు 1.37 కోటకలకుపైగా నమోదయ్యాయి. వీరు కాకుండా మరో 1,36,797మందిపరిస్థితి రానురాను విషమిస్తోందని ఆదేశాలనుంచి ప్రపంచ ఆరోగ్య సంస్థకు నివేదికలువెళ్లాయి.

# బి1,బి2 వీసాలకు సత్వరమే అపాయింట్‌మెంట్లు
# కాన్సులేట్ కార్యాలయాలను నేరుగా సంప్రదించే వెసులుబాటు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** భారత్‌లోని అనేక అమెరికా దౌత్యకార్యాలయాల్లో వీసాకోసం అపాయింట్‌మెంట్ తీసుకునేందుకు వ్యవధి 500 రోజులు దాటి ఉంటుండగా ఇపుడు వాటిని సరళీకృతంచేసేందుకు అమెరికా విదేశాంగశాఖ కొత్త సంస్కరనలు తెచ్చింది. బ్యాక్‌లాగ్‌ను తగ్గించేందుకు భారత్‌లోని అమెరికా దౌత్యకార్యాలయం కొత్తప్రకటన విడుదలచేసింది. విదేశీ ప్రయాణాలకోసం దరఖాస్తుచేసుకున్న అభ్యర్థులు వీసా అపాయింట్‌మెంట్‌ను తమకు సమీపంలోని యుఎస్ కాన్సులేట్‌కార్యాలయంలో పొందవచ్చని తెలిపింది. పర్యటన, బిజినెస్ ట్రిప్పులకోసం బివన్, బిటూ వీసాలకు నేరుగాకాన్సులేట్ కార్యాలయాలను సంప్రదించవచ్చని తెలిపింది. థాయిలాండ్‌లో ఉన్న భారతీయులకోసం రానున్న నెలల్లో ఈ వ్యవస్థలను అమలుకు తెస్తున్నట్లు భారత్‌లోని అమెరికా దౌత్యకార్యాలయం ప్రకటించింది. వీసా ప్రాసెసింగ్‌కు జరుగుతున్న జాప్యం తగ్గించేందుకు అమెరికా ఇటీవలే కొత్త కార్యాచరణలు కూడా అమలుకుతెచ్చింది. మొదటిసారి దరఖాస్తుచేసుకుంటున్నవారికి ప్రత్యేక ఇంటర్వ్యూలను ఏర్పాటుచేసింది. కాన్సులర్ కార్యాలయాల్లోని సిబ్బందినికూడా పెంచింది. వీసా బ్యాక్‌లాగ్‌ను సాధ్యమైనంతగా తగ్గించేందుకు ఢిల్లీ, ముంబయి, చెన్నై, కోల్‌కత్తా, హైదరాబాద్‌లలోని కాన్సులేట్ కార్యాలయాలు ప్రత్యేక వనివారం ఇంటర్వ్యూరోజులను కూడాప్రకటించారు. గతనెల 21వ తేదీ ఈ ఇంటర్వ్యూలు కూడా నిర్వహించింది. అమెరికా విదేశాంగశాఖ ఇప్పటికే గతంలో వీసా ఉన్నవారికి ఇంటర్వ్యూలను కూడా రద్దుచేసే ప్రక్రియను అమలుకు తెచ్చింది. రెండువారాలక్రితమే భారత్‌లోని అమెరికా కాన్సులేట్‌కార్యాలయాలు 2.50 లక్షలమంది బి1, బి2 అపాయింట్‌మెంట్లను పూర్తిచేసినట్లు తెలిపాయి. యుఎస్ వీసా సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ దీర్ఘకాలం వేచి ఉండే వ్యవధిని తగ్గించేందుకు అమెరికా తన పూర్తిశక్తిని వినియోగిస్తోందని, కాన్సులర్ అధికారులను మరింతగా దేశానికి పంపించిందని, ఇతర విదేశీ ఎంబసీలను కూడా ఏర్పాటు చేస్తోందని తెలి పారు. జర్మనీ, థాయిలాండ్‌లలో కూడా భారతీయ వీసా దరఖాస్తులను ప్రాసెస్ చేస్తున్నట్లు తెలిపారు. కరోనా ఆంక్షలు ఎత్తివేసిన తర్వాత భారత్‌నుంచే అత్యధికంగా వీసాలకోసం దరఖాస్తులు అందాయి. మొదటిసారి వీసా దరఖాస్తుచేసినఅ భ్యర్థులకు కూడా సుదీర్ఘకాలం వేచి ఉండాల్సివస్తున్న ఆందోళనలు పరిగణనలోనికి తీసుకున్న యుఎస్ దౌత్యకార్యాలయం ఈ చర్యలుచేపట్టింది. బివన్ అంటే బిజినెస్, బి2 అంటే పర్యాటకరంగ కేటగిరీల వారికి సత్వరమే అపాయింట్ మెంట్లు ఇస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది అక్టోబరునాటికి బి1,బి2 వీసా దరఖాస్తుదారులకు కనీసం మూడేళ్లవెయిటింగ్ ఉందని తేలింది. దీనిపైనే దృష్టిసారించి అమెరికా దౌత్యకార్యాలయఅధికారులు ఈరెండు కేటగిరీలకు సత్వరమే అపాయింట్‌మెంట్లు కల్పించాలని నిర్ణయించారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 113
# దేశంలో మొత్తం
## కరోనా బాధితులు 4,46,83,363

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 113 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,363కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,50,801మంది కోలుకోగా 1817మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,745కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,199కి చేరగా,79,88,693 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,853కి చేరింది.అందులో 67,57,065మంది కోలుకున్నారు.71,578మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73.021 చేరింది. అందులో 40,32,568మంది కోలుకున్నారు. 40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,675కి చేరింది.అందులో 35,56,598 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# పరస్పరం బందీలను ఇచ్చిపుచ్చుకున్న ఉక్రెయిన్, రష్యా



**కీవ్, ఫిబ్రవరి 5 :** యుద్ధంలో బందీలుగా పట్టుబడ్డ సైనికులను పరస్పరం మార్చుకుంటున్నట్లు ఉక్రెయిన్, రష్యా తెలిపాయి. తమ సైన్యానికి చెందిన 116మందిని రష్యా అప్పగించిందని ఉక్రెయిన్ పేర్కొంది. ఉక్రెయిన్‌లో బందీలుగా ఉన్న తమ దేశానికి చెందిన 63మంది విడుదలయ్యారని రష్యా రక్షణశాఖ తెలిపింది. వారిలో ప్రత్యేక సిబ్బందితోపాటు సైనికులున్నారని రష్యా పేర్కొంది. అయితే, ప్రత్యేక సిబ్బంది ఎవరన్నది రష్యా స్పష్టం చేయలేదు. ఈ రెండు దేశాలు పరస్పరం బందీలను మార్చుకోవడానికి యుఎఇ మధ్యవర్తిత్వం వహించింది. యుఎఇకి రష్యా కృతజ్ఞతలు తెలిపింది.

# జోషీమఠ్‌లాంటి పరిస్థితి కాశ్మీర్‌లో లేదు
# లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా



**జమ్ము, ఫిబ్రవరి 5:** ఉత్తరాఖండ్‌లోని జోషీమఠ్‌లో ఇటీవల నేల కుంగిన ఘటనకూ, జమ్మూకాశ్మీర్‌లోని దోడాజిల్లా ఠాఠరీ ప్రాంతంలో ఇళ్లకు పగుళ్లు ఏర్పడిన ఘటనకూ పొంతన లేదని జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్‌జి) మనోజ్‌సిన్హా అన్నారు. దోడా పట్టణానికి 35 కిలోమీటర్ల దూరంలోని ఠాఠరీ ప్రాంతంలోని నయీ బస్తీలో పగుళ్ల కారణంగా మూడిండ్లు కూలిపోగా, 18 ఇండ్లకు బీటలు బారాయి. బాధితులందరికీ సహాయం అందిస్తున్నామని ఎల్‌జి తెలిపారు. ఆ ప్రాంతంలోని 100 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని వెల్లడించారు. ఇళ్లకు పగుళ్ల ఏర్పడిన ప్రాంతానికి జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా బృందం చేరుకొని కారణాలను పరిశీలిస్తోంది. పండిట్లను భిక్షగాళ్లు అనలేదు ఎల్‌జి జమ్మూకాశ్మీర్ పాలనా యంత్రాంగం కాశ్మీరీ పండిట్ ఉద్యోగుల విషయంలో అమర్యాదగా వ్యవహరిస్తోందని, వారిని బిచ్చగాళ్లుగా పేర్కొందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధానికి రాసిన లేఖపై ఎల్‌జి స్పందించారు. అలాంటి పదం తాను వాడలేదని ఎల్‌జి తెలిపారు. పండిట్ల విషయంలో సున్నితంగా పని చేస్తున్నామని, వారి సమస్యలన్నీ పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని ఎల్‌జి తెలిపారు. కాశ్మీర్ లోయ నుంచి వలస వెళ్లి జమ్మూలోని జగ్తీ కాలనీలో ఆశ్రయం పొందిన పండిట్లతో ఎల్‌జి మాట్లాడారు. జమ్మూలో వారి కోసం 6000 నివాసాలు నిర్మించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు.



# ఈ అసెంబ్లీ ఎన్నికలే నాకు చివరి ఎన్నికలు
## కర్ణాటక మాజీ సిఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, ఫిబ్రవరి 5:** కర్ణాటకలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలే తనకు చివరి ఎన్నికలని అనంతరం తాను రిటైర్ కావాలనుకుంటున్నట్లు మాజీ సిఎం కర్ణాటక శాసనసభ విపక్షనేత సిద్ధరామయ్య ప్రకటించారు. మాజీ సిఎం కూడా అయిన సిద్ధరామయ్య ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ రిటైర్ అయినా క్రియాశీల రాజకీయాల్లో కొనసాగుతానని స్పష్టంచేసారు. సిద్ధరామయ్య ఐదేళ్లపాటు పూర్తిస్థాయి ముఖ్యమంత్రిగా పనిచేసిన సంగతి తెలిసిందే. ఈ ఏడాదిమేనెలలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 224 స్థానాలకు ఈ ఎన్నికలుంటాయి. ప్రస్తుత శాసనసభ కాలపరిమితి ఈ ఏడాది మే 24వ తేదీతోముగుస్తుంది. గతంలో 2018లో ఎన్నికలు జరిగాయి. గత ఎన్నికల్లో జనతాదళ్ సెక్యూలర్, కాంగ్రెస్‌పార్టీలు సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేసాయి. హెచ్‌డికుమారస్వామి ముఖ్యమంత్రిగా కొన్నాళ్లు కొనసాగారు. ఓవైపు సిద్ధరామయ్య రిటైర్‌మెంట్‌ను ప్రకటిస్తే మరోవైపు కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్‌బొమ్మై సిద్ధరామయ్య హయాంలో రాష్ట్రాన్ని రుణాల ఊబిలోకి నెట్టివేసారని ఆరోపించారు కర్ణాటక చరిత్రలోనే సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో అత్యంత గరిష్టస్థాయిలో రుణాలు తీసుకున్నారని ఆరోపించారు. రాష్ట్ర రుణాలు మూడుల క్షలకోట్లకుపెరిగాయని, గత ఏడాది బడ్జెట్‌లో పొందుపరిచిన ప్రాజెక్టుల్లోకనీసం పదిశాతంపనులు మాత్రమే ప్రారంభించారని చేసిన మాజీసిఎం ఆరోపణలపై బొమ్మై స్పందించి ప్రతివిమర్శలు చేసారు. కెపిసిసి మేనిఫెస్టోచైర్మన్ జి.పరమేశ్వర తనను పక్కనపెట్టారన్న విమర్శలపై సిఎం స్పందిస్తూ అదిపార్టీ అంతర్గత వ్యవహారమన్నారు.

# 58యేళ్ల మహిళపై 16యేళ్ల మైనర్ లైంగిక దాడి

**రేవా(మధ్యప్రదేశ్),ఫిబ్రవరి 5:** మొబైల్‌ఫోన్ తస్కరించినసంఘటనపై పోలీసులకు ఫిర్యాదుచేసారన్న అక్కసుతో 16 ఏళ్ల యువకుడు 56 ఏళ్ల మహిళను నిర్బంధించి తీవ్రంగా కొట్టి గాయపరిచి అత్యాచారంచేయడంతోపాటు ఆమె శరీరంపై అక్కసుతో అందినచోటల్లా కొడవలితో గాయపరచడంతో తీవ్ర గాయాలతో ఆమహిళ మృతిచెందిన సంఘటన మధ్యప్రదేశ్‌లోని రేవా జిల్లాలో తీవ్ర సంచలనం కలిగించింది. గతనెల 30వ తేదీ కైలాష్‌పురి గ్రామంలోని హనుమాన పోలీస్‌స్టేషన్‌పరిధిలో ఈసంఘటన చోటుచేసుకుంది. రెండేళ్లక్రితం వరకూ ఈ బాలుడు తమ ఇంట్లోనే టివి చూసేందుకు వచ్చేవాడని, ఒక మొబైల్‌ఫోన్ తస్కరించాడన్న అనుమానంతో పోలీసులకు పిర్యాదుచేయడంతోపోలీసులు మందలించారని కుటుంబసభ్యులు తెలిపారు. ఈ సంఘటనపై గ్రామంలో తనకు ఎదురవుతున్న అవమానాలను భరించలేక ప్రతీకారంతీర్చుకోవాలని రగిలిపోయిన యువకుడు గతనెల 30వ తేదీ వరకూ వేచి ఉన్నాడు. ఆరోజు బాధితురాలి కుమారుడు భర్త బయటికి వెళ్లిన సమయం చూసుకుని ఇంట్లోప్రవేశించి మంచంపై నిద్రిస్తున్న మహిళపై పడి ఆమెను బంధించాడు. అరవకుండా ఒక పాలితిన్ సంచిని, ఒక గుడ్డను ఆమెనోటిలో కుక్కి వైరుతో ఆమె చేతులు వెనక్కి కట్టి ఆమెను అదే ఇంట్లో నిర్మాణంలో ఉన్న స్థలంలోనికి తీసుకువెళ్లి హింసించినట్లు తేలింది. ఆమెను తలుపుకు కట్టివేసి ఆమెనుపదేపదే కొడుతూ అత్యాచారంచేసాడని ఆమె స్పృహ తప్పిపడిపోగానే ఆమె ప్రైవేటు భాగాల్లోకి కర్రముక్కలను కూడా జొప్పించి హింసించాడని అదనపు సూపరిటెండెంట్ లాల్ వివరించారు. నేరం చేసిన తర్వాత ఈ యువకుడు వెయ్యిరూపాయల నగదు, ఆభరణాలను కూడా దొంగిలించుకునిపోయాడు.


# క్వెట్టాపోలీస్ లైన్స్‌లో భారీ పేలుడు
## ఐదుగురికి తీవ్రగాయాలు



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 5:** దేశంలోని క్వెట్టాపోలీస్ లైన్స్ ప్రాంతంలో ఆదివారం జరిగిన పేలుడులో కనీసం ఐదుగురు పౌరులు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈధి కర్యాకర్త జీషమ్ అహ్మద్ వెంటనే పునరావాస కార్యకలాపాలను చేపట్టి గాయాలపాలయినవారిని క్వెట్టాలోని సివిల్ ఆసుపత్రికి తరలించారు. వెంటనే సమీపంలోని పోలీసులు, ప్రభుత్వ అధికారులకు సమాచారంచేరవేయడంతో మొత్తం అధికార బృందాలు ఆప్రాంతానికిచేరుకుని ఆ పేలుడు ప్రాంతాన్ని మొత్తం తమ అధీనంలోకి తీసుకున్నారు. టటిపి ఈ దాడికి కారణమని తామే దాడిచేసినట్లుప్రకటించుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడికేవలం రక్షణసిబ్బందిని లక్ష్యంగాచేసుకుని చేసామని ప్రకటించినట్లు తేలింది. ఖైబర్ ఫక్తూన్‌క్వా పోలీసులు ముందురోజే ఉగ్రవాదం సంఘటనలు తమ ప్రాదేశికప్రాంతంలోపెరిగిపోవడంపై తీవ్రనిరసన వ్యక్తంచేసారు. అంతేకాకుండా పెషావర్ ప్రెస్‌క్లబ్‌వద్ద నిరసనప్రదర్శన నిర్వహించారు. ఈప్రాంతచరిత్రలో మొదటిసారి పోలీసులు నిరసనప్రదర్శనకు దిగి తమ వైఖరిని స్పష్టంచేసారు.

# 232 చైనా యాప్‌లపై కేంద్రం వేటు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** చైనా యాప్‌లపై కేంద్రంమరోసారి కొరడా ఝుళిపించింది. ఒకేసారి 232 చైనాయాప్‌లపై నిషేధం విధిస్తున్నట్లు ఆదివారం కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఐటిశాఖ ప్రకటించింది. వీటిలో 138 బెట్టింగ్ యాప్‌లు 98 లోన్‌యాప్‌లున్నాయి. కేంద్ర హోం వ్యవహారాలశాఖ ఆదేశాలప్రకారం వీటిపై బ్యాన్ విధించినట్లు ప్రకటించింది. చైనా లింకులు కలిగి ఉన్నట్లు గుర్తించడంతో ఈయాప్‌లపై అత్యవసర ప్రాతిపదికన నిషేధం విదిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టంచేసింది. ఈ యాప్‌లతో దేశభద్రతకు ప్రమాదంపొంచి ఉందని గూఢచర్య సాధనాలుగా మారే అవకాశం ఉందని తెలిపింది. అంతేకాకుండా ప్రజలను మరింతగా అప్పుల ఊబిలోకి నెట్టేసి దేశ ప్రజలకు ఎంతోనష్టం కలుగచేస్తుందని, మరింతగా ఆత్మహత్యలు పెరుగుతాయని స్పష్టంచేసింది. దేశప్రజల సమాచారం విద్రోహశక్తులకు చేరే అవకాశం ఉందని ఈయాప్స్‌వల్ల దేశంపై నిఘా పెట్టేప్రమాదం కూడా పెరుగుతుందని కేంద్రం వెల్లడించింది. ముప్పు ఉన్నట్లు గుర్తించడంతోనే విడతల వారీగా ప్రమాకర యాప్‌లను తొలగిస్తూ వస్తోంది. ఇప్పటికే నాలుగేళ్లలో 250కిపైగా చైనాయాప్స్‌ను తొలగించింది. టిక్‌టాక్, పబ్‌జీ, జెండర్, గారెనీ ఫ్రీఫైర్‌తోపాటు కస్టమర్ల డేటాను సేకరించే అనేక యాప్‌లపై కేంద్రం చర్యలు చేపట్టింది. మతవిద్వేషాలు, అల్లర్లకు ఈయాప్‌లు కారణం అవుతున్నట్లు వివిధ రాష్ట్రాలనుంచి కూడా కేంద్ర ఐటి శాఖకు ఫిర్యాదులు అందాయి. ఈ యాప్‌లు భారత్‌లో తమ ఉద్యోగులను నియమించుకుని సామాన్య మధ్య తరగతిప్రజలను టార్గెట్‌చేసి యాప్‌లద్వారా రుణాలుమంజూరు చేసింది.



సొమ్ములకు అత్యధిక వడ్డీ వసూలు చేయడంతో పాటు తిరిగి చెల్లించకపోతే వేధింపులకు గురిచేస్తోంది.

అసభ్యకరమైన సందేశాలు పంపించడం, మార్ఫింగ్‌చేసిన ఫోటోలు విడుదల చేసి బెదిరించడం వారి ఫోటోలను ఇతరులకు పంపించి అవమానాలకు గురిచేయడం లాంటివి చేస్తున్నాయి. బెట్టింగ్ యాప్‌లకు అలవాటుపడి ఎంతో మంది తమ సొమ్ములు పోగొట్టుకుని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

# సిఎఎ అల్లర్ల కేసు నుంచి శార్జీల్‌సహా 11 మందికి ఉపశమనం
## భిన్నాభిప్రాయానికీ, తిరుగుబాటుకూ తేడా చూడాలని ఢిల్లీ కోర్టు హితవు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** జామియానగర్ హింస కేసులో 11మంది నిందితులకు ఢిల్లీ న్యాయస్థానం ఊరట కలిగింది. అసలైన దోషుల్ని వదిలేసి బలిపశువులపై కేసులు పెట్టారని ఢిల్లీ పోలీసులనుద్దేశిస్తూ వ్యాఖ్యానించింది. ఢిల్లీలోని సాకేత్ కోర్టు అడిషనల్ సెషన్స్ జడ్జి అరుల్‌వర్మ ఈ తీర్పు ఇచ్చారు. ఈ కేసు నుంచి ఉపశమనం పొందినవారిలో విద్యార్థి నాయకులు శార్జీల్ ఇమామ్, ఆసిఫ్ ఇక్బాల్‌తన్హా ఉన్నారు. మహ్మద్ ఇలియాస్ అనే నిందితుడిపై మాత్రం అభియోగాలు నమోదు చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు. విచారణను ఏప్రిల్ 10కి వాయిదా వేశారు. పౌరసత్వ సవరణ చట్టం(సిఎఎ)కు వ్యతిరేకంగా జామియానగర్‌లో రెచ్చగొట్టే ప్రసంగం చేశారంటూ శార్జీల్ ఇమామ్‌ను ఢిల్లీ పోలీసులు 2019 డిసెంబర్‌లో అరెస్ట్ చేశారు. 2020లో ఈశాన్య ఢిల్లీలో జరిగిన అల్లర్ల కేసులోనూ శార్జీల్ నిందితుడు. ఆ కేసు ఇంకా తేలనందున ఆయన ఇంకా జైలులోనే ఉండాల్సి ఉంటుంది. సిఎఎకు వ్యతిరేకంగా 2019లో ఢిల్లీలోని విద్యార్థులు చేపట్టిన నిరసన ప్రదర్శన హింసాత్మకంగా మారి భారీ ఆస్తి నష్టానికి కారణమైంది. దేశం నుంచి ఈశాన్య రాష్ట్రాలను విడదీయాలంటూ ప్రసంగించిన ఇమామ్ తన వ్యాఖ్యలను కోర్టు తప్పు పట్టలేదు. భిన్నాభిప్రాయాలు కలిగి ఉండటానికీ, తిరుగుబాటుకూ మధ్య తేడా ఉంటుందని స్పష్టం చేసింది.

# ఒకేరోజు 13 బిసి కులాల ఆత్మగౌరవ భవనాలకు భూమి పూజ

## హాజరైన మంత్రులు గంగుల, తలసాని, శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి

### బిసి కులాల అభ్యున్నతికి సిఎం కెసిఆర్ కృషి : మంత్రుల ప్రశంసలు



బిసి కులాల ఆత్మగౌరవ భవనాల భూమిపూజలో కట్టెలు కట్టి ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు

**హైదరాబాద్ (ఉప్పల్), ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** బిసిల సంక్షేమానికి సిఎం కెసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 13 బిసి కులాల ఆత్మ గౌరవ భవనాలకు పలువురు మంత్రులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మంత్రి గంగుల కమలాకర్‌తోపాటు, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, వి.శ్రీనివాస్‌గౌడ్, చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ మధుసూధనచారి, ఎమ్మెల్యేలు బేతి సుభాష్‌రెడ్డి, ముఠా గోపాల్, బిసి సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, బిసి కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్, సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, బిసి కమిషన్ సభ్యులు ఉపేందర్, కిషోర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న బిసిలకు గత ప్రభుత్వాలు స్థలాలు ఇవ్వలేదని, బిసిల ఆత్మగౌరవాన్ని కాపాడలేదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సిఎం కెసిఆర్ బిసిలకు తగు గుర్తింపు ఇస్తున్నారన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే ఉన్నత కులాలకు బిసిలు గుర్తుకు వస్తారని, బిసిల అర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు సిఎం కెసిఆర్ కుల వృత్తులను ప్రోత్సహిస్తున్నారన్నారు. కాళేశ్వరంలో దోపిడీ జరిగిందని ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్నా యని, కాంగ్రెస్ పార్టీని మించిన దోపిడీ దారులు దేశంలో ఎవరు లేరన్నారు. బిసిల గురించి ఆలోచించే ఏకైక వ్యక్తి సిఎం కెసిఆర్ అని కితాబు ఇచ్చారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా కుల సంఘాలకు భవనాలు ఇవ్వలేదని, సిఎం కెసిఆర్ బిసిల ఆత్మగౌరవం కాపాడేందుకు ఎంతో కృషి చేస్తున్నారని, మార్కెట్ యార్డులలో రిజర్వేషన్లు కల్పించారని కొనియాడారు. కేంద్రంలో బిసిలకు మంత్రిత్వ శాఖ లేదని హెద్దేవా చేశారు. మంత్రి చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే బిసిలకు ఏ విధంగా న్యాయం చేస్తారో సిఎం కెసిఆర్ నిరూపించారని తెలిపారు. దసరా వరకు బిసిల భవనాలు ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో 13 బిసి కులాలు పూసల, నీలికుల, జాండ్ర, లక్కమారి కాపు, తెలంగాణ మరాఠ మండలి, శాలివాహన, విశ్వబ్రాహ్మణ, నకాష్, వాల్మీకి బోయ, బొందిలి, భుంజ్వా, గంగపుత్ర, కచ్చీ కుల సంఘాల భవనాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**కట్టెలు కట్టి శిలాఫలకాల ఏర్పాటుపై విమర్శలు**

ఉప్పల్ భగాయత్‌లో బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 13 బిసి కులాల ఆత్మ గౌరవ భవనాలకు భూమి పూజ కార్యక్రమం హడావిడిగా చేపట్టంపై పలు విమర్శలు వస్తున్నాయి. శనివారం వంజరి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టెంట్‌లోనే పేరు మార్పు చేసి 13 కుల సంఘాల బహిరంగ సభ ఏర్పాటు చేశారు. మొత్తం 13 కుల సంఘాలకు శిలాఫలకలు సరిగ్గా ఏర్పాటు చేయకుండా కట్టెలు అడ్డుగా పెట్టి హడావిడిగా ప్రారంభించి మంత్రులు వెళ్లిపోయారు. ఆదివారం ఉదయం భూమి పూజ ఉండగా శనివారం రాత్రి వరకు కూడా పలు చోట్ల దిమ్మెలను నిర్మించక పోవడం గమన్హారం. నలుగురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొనే బిసిల ఆత్మగౌరవ భవనాల భూమి పూజ కార్యక్రమాన్ని హడావిడిగా పూర్తి చేసి చేతులు దులుపుకోవడంపై పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. గత ఐదేళ్ల క్రితం కేటాయించిన భూములకు కేవలం భూమి పూజలు చేశారని, గతంలో కూడా కొన్నింటిని ప్రారంభించి వదిలివేశారని కొందరు కుల సంఘాల నాయకులు ఆరోపించారు.

## ధోనీకి వీరాభిమాని ముషార్రఫ్!

### పాక్‌లో భారత్ పర్యటన సందర్భంగా ధోనీని కలిసేందుకు హెలికాప్టర్‌లో వచ్చారు

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్ ముషార్రఫ్ ఆదివారం దుబాయ్‌లో మరణించిన విషయం తెలిసిందే. ముషార్రఫ్ కార్గిల్ యుద్ధానికి కారకుడు గానూ, పాక్‌లో నియంతగానూ, కరుడుగట్టిన భారత్ వ్యతిరేకుడుగానూ ముద్రపడినా ఒక విషయంలో మాత్రం భారత్‌తో సత్సంబంధాలు కోరుకున్నాడు. ఇది క్రికెట్ కావడం విశేషం. ముషార్రఫ్ పాక్ అధ్యక్షుడుగా వున్న సమయంలో భారత జట్టు పాక్‌లో పర్యటించింది. అప్పట్లో ఎంఎస్ ధోనీ ఓ సంచలనం. ధోని ఆటను ఆస్వాదించేందుకు మైదానంలో వేలాది మంది వచ్చేవారు. వన్‌డే మ్యాచ్ అయినా టెస్ట్‌మ్యాచ్ అయినా ధోని తనదైన శైలిలో ధనాధన్ ఆటతో అందరినీ అలరించేవాడు. జులపాలతో మైదానంలో ధోని వచ్చాడంటే మైదానంలో అభిమానులు ఈలలు వేస్తూ సందడి చేసేవారు. ముషార్రఫ్ జమానాలో భారత జట్టు పాక్‌లో పర్యటించగా.. ఆ సమయంలో ధోనీ ఆటను చూసేందుకు పాక్ అధ్యక్షుడుగావున్న ఆయన ప్రత్యేక హెలికాప్టర్‌లో కరాచి మైదానం వద్దకు వచ్చారు. ధోని ఆటను స్వయంగా తిలకించి ముగ్ధుడయ్యారు. అనంతరం ధోనితో ముషార్రఫ్ ప్రత్యేకంగా ఫొటో కూడా దిగారు. ధోని జులపాలను చూసి ముచ్చటపడిన ముషార్రఫ్.. 'నీవు ఈ జుట్టును ఇలాగే ఉంచుకోవాలి.. ఎవరికోసమో.. తొలగించరాదు.. నీ ఆటతోపాటు స్టైల్ కూడా నాకు నచ్చింది' అని ప్రశంసలు కురిపించారు. ఈ మ్యాచ్‌తోపాటు సీరిస్ కూడా పాకిస్తాన్ ఓడిపోయినా ముషార్రఫ్ బాధ పడలేదు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును ధోనికి ముషార్రఫ్ స్వయంగా అందజేశారు. అనంతరం భారత ఆటగాళ్లతో కలిసి ముషార్రఫ్ విందు ఆరగించారు. ఈ సందర్భంగా భారత ఆటగాళ్లతో ఆయన ఫొటోలు దిగారు. పాక్ అధ్యక్షుడు క్రికెట్ మైదానంలో కొన్ని గంటలపాటు గడపడం, భారత జట్టుతో విందు ఆరగించడం అప్పట్లో పాక్‌తోపాటు భారత్‌లోనూ సంచ లనం రేపింది. మొత్తంమీద భారత్ పట్ల విద్వేషం పెంచుకున్న ముషార్రఫ్ భారత క్రికెట్ జట్టుపై ముఖ్యంగా ధోనీపై మాత్రం ప్రేమను చాటుకున్నాడు.

## పాత పెన్షన్ అమలుచేస్తే అదనపు రుణాలు నిల్: కేంద్రం

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షను పథకాన్ని పునరుద్ధరించే రాష్ట్రాలకు అదనపు రుణాలను ఇచ్చేది లేదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు తాజాగా సర్క్యులర్ జారీ చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్రాలకు అదనపు రుణాలు ఇచ్చే విషయంలో మార్చిన నిబంధనలను ఆ సర్క్యులర్‌లో పేర్కొంది. రాష్ట్రాల రుణ అర్హత గణనలో ప్రభుత్వం ఉద్యోగి పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ డెవలప్మెంట్ అథారిటీకి చెల్లించే మొత్తాన్ని అదనపు రుణ అర్హతగా పరిగణిస్తామని తెలిపింది. జాతీయ పింఛను విధానంలో భాగమైన రాష్ట్రాలకు ఆయా రాష్ట్రాల జిఎస్‌డిపిలో 3 శాతానికి మించి అదనంగా రుణాలు తీసుకునేందుకు అనుమతి ఉంటుందని తేల్చిచెప్పింది.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 3

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 5:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 3 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,526 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 2534 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,84,20,761మందికి కరోనా పరీక్షలు నిర్వహిం చారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,383మంది కోలుకోగా (99.51శాతం) ఆదివారం ఇద్దరు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 32కు చేరింది. ఆదివారం జిహెచ్ఎంసి పరిధిలో 3 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# సీడ్స్ ఫార్మ్ పాల ధరల పెంపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** తెలంగాణ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రీమియం డీటూసీ డెయిరీ బ్రాండ్ సీడ్స్ ఫార్మ్ పాల ధరలను పెంచినట్లు ప్రకటించింది. గత కొన్ని నెలలుగా ముడి పాలు ధరలు స్థిరంగా పెరుగుతుండటంతో దాదాపు ప్రతీ డెయిరీ బ్రాండ్ తమ పాల ధరలను సవరిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే సీడ్స్ ఫార్మ్ కూడా పాల ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గెదె పాలు, స్కిమ్ మిల్క్, డబుల్ టోన్డ్ గేదె పాల ధరలను ప్యాకెట్‌కు 2 రూపాయల చొప్పున పెంచుతున్నట్లు వెల్లడించింది.

ఈ సవరించిన ధరలతో 500 మిల్లీ లీటర్ల ఏ2 గేదె పాల ప్యాకెట్ ధర 52 రూపాయలు కాగా, స్కిమ్ పాల ధర 32 రూపాయలుగా ఉంటుంది. ఇక ఏ2 డబుల్ టోన్డ్ గేదె పాల ధర 42 రూపాయలుగా ఉండనుంది. అయితే ఏ2 దేశీ ఆవు పాల ధరలో మాత్రం మార్పులు చేయలేదు. గతంలో ఉన్నట్లుగానే అర లీటరుకు 75 రూపాయలు కొనసాగిస్తున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా సీడ్స్ ఫార్మ్ ఫౌండర్ డాక్టర్ ఇందుకూరి కిశోర్ మాట్లాడుతూ వినియోగదారుకు అత్యున్నత నాణ్యత కలిగిన పాల ఉత్పత్తులను అందిస్తున్నామన్నారు. పాలు, పన్నీర్, నెయ్యి, వెన్న సరఫరాదారునిగా అందుబాటు ధరల్లో అత్యుత్తమ ఉత్పత్తులను అందించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే ముడిపాల ధరలు పెరగడం వల్ల తప్పనిసరిగా ప్యాకెట్‌కు 2 రూపాయలు పెంచాల్సి వస్తోందని చెప్పారు.

వినియోగదారులకు కాస్త భారమైనప్పటికీ అత్యున్నత ప్రమాణాలను నిర్వహించేందుకు, పెరుగుతున్న అవసరాలను తీర్చేందుకు ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదని తెలియచేశారు.

# యాసంగిని ముంచుతున్న తెగుళ్లు

### పంటలపై పురుగుల దాడి

### పప్పుధాన్యాలు, పండ్లు, కూరగాయలకు నష్టం

### ఆందోళనలో రైతాంగం

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజనులో పంటలకు తెగుళ్లు సోకి రైతులను నిండా ముంచుతున్నాయి. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో వివిధ పంటలపై పురుగులు దాడి చేస్తున్నాయి. చేలు తెగుళ్ల బారిని పడడంతో ఎన్ని మందులు వాటినా ఫలితం కనిపించక భారీగా పంట దెబ్బతింది. దీంతో లక్షలాది రూపాయలు ఖర్చు చేసినా ప్రయోజనం లేకపోగా రైతులు మరింత అప్పుల పాలు కావాల్సి వచ్చింది. ప్రధానంగా మిర్చితోపాటు, వేరుశెనగ, కంది, శెనగ, మొక్కజొన్న, మినుము, పెసర తదితర పంటలతోపాటు, బత్తాయి, మామిడి, కూరగాయల తోటలపై పురుగుల దాడి ఉధృతంగా ఉందని రైతాంగం ఆందోళన చెందుతోంది. ఒక పక్క పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, మరోపక్క మంచు, చలి, ఇంకోపక్క అకాల వర్షాలు వెరసి యాసంగి పంటలు పురుగులు, తెగుళ్ల బారిన పడుతున్నాయి. ఇప్పటికే వేసిన పైర్లను తెగుళ్లు, పురుగులు పాడు చేస్తున్నాయని పలువురు రైతులు వాపోతున్నారు. వీటి పర్యవసానంగా పూత, కాత దెబ్బతిన దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోని గద్వాల జిల్లాలో శెనగ తోటలపై ఎండు తెగులు, పచ్చపురుగు వ్యాపించాయి. అలాగే వనపర్తి, గద్వాల తదితర జిల్లాల్లో వేరుశెనగ పంటకు ఆకుమచ్చ తెగులు, ఇతర ప్రాంతాల్లో పొగాకు లద్దె పురుగు ఎక్కువగా ఉన్నాయి. వరంగల్, నిర్మల్, ఖమ్మం, కరీంనగర్, హన్మకొండ వంటి జిల్లాల్లో మొక్కజొన్న పైరు కత్తెర పురుగుకు గురైంది. ఇది కంకులు, ఆకులను పూర్తిగా తినివేస్తుండడంతో రైతులకు మింగుడు పడడం లేదు. మంచిర్యాల, ఖమ్మం, వికారాబాద్, ఆదిలాబాద్ వంటి జిల్లాల్లో కంది పంటపై శనపగపచ్చ పురుగు, మరుకా మచ్చల పురుగు, కాయ ఈగ వంటి తెగుళ్ల వ్యాపించాయి. వీటి వల్ల మొక్కలో మొగ్గ, పూత, పిందెల మీద గుడ్లు పెడుతుండగా, వీటి నుండి వచ్చిన లార్వా వాటిని తినడంతో పంట మొత్తం నష్టం అవుతున్నట్లున రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని ఖమ్మం, కొత్తగూడెం తదితర జిల్లాల్లో మిరప సాగు చేసిన రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది.

రాష్ట్రంలోనే అత్యధికంగా ఖమ్మం తర్వాత మహబూబాబాద్, వరంగల్, గద్వాల, భూపాలపల్లి, కొత్తగూడెం, తదిర జిల్లాల్లో మిర్చి పంటను సాగు చేశారు. అయితే తెగుళ్లతో మిర్చి పంట దెబ్బతింది. మిర్చి పైరు ఎదుగుదల దశలో తొలుత జెమిని వైరస్ ఆశించింది. దీనికితోడు పలు ప్రాంతాలోలన ఎండు తెగులు కూడా సోకింది. ఫలితంగా వేరు కుళ్లడం, కొమ్మలు ఎండిపోవడంతో మిర్చి తోటలు దెబ్బతిన్నాయి. అంతలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా తామర పురుగు పంటపై దాడి చేసింది. కాగా మామిడి తోటలకు వైరస్ వ్యాపించింది. దీంతో మామిడి చెట్లపై పూత లేకపోవడం, కాస్తో కూస్తో ఉన్న పూత రాలిపోతోంది. ప్రస్తుత వాతావరణ ప్రభావం, మంచు కారణంగా ఇప్పటికే మామిడి తోటలకు 15 శాతం కూడా పూత రాలేదు. దీనికితోడు మామిడి చెట్లకు తామర పురుగు వైరస్ వ్యాపించడంతో పూత రావడం లేదని పలువురు రైతులు వాపోతున్నారు. మరోపక్క కూరగాయల తోటలకు తెగుళ్ల బెడద అధికంగా ఉంది. చిక్కుడు కాయల్లో పురుగులు చేరి గింజలను తినేస్తున్నాయి. వంగ, టమోటాలపై తెగుళ్ల వ్యాపించి మచ్చలు పడుతున్నాయని అంటున్నారు. వంగ తోటల్లో కొమ్మ, కాయతొలుచు పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంది. ఇక బత్తాయి తోటలపై నల్లిపురుగు సోకి పూతకర కాత రాలుతున్నాయని దీంతో ఈ సారి దిగుబడి తగ్గి నష్టాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ఆమోదించాలి

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** అన్నిచోట్ల వర్గీకరణకు అండగా ఉండి అధికారంలోకి వచ్చాక కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వర్గీకరణ ఊసెత్తక మాదిగల ఆత్మాభిమానాన్ని దెబ్బతీసిన కేంద్రంలోని బిజెపి వైఖరికి నిరసనగా, నమూనాగా ఈనెల 13న హైదరాబాద్-విజయవాడ రెండు రాష్ట్రాల రోడ్ల దిగ్బంధనం చేపడుతామని ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చెప్పారు. ఆదివారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో యుపిఎ ప్రభుత్వం అధికారంలో ఉన్న 1994 నుంచి బిజెపి పార్టీ ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తువచ్చిందన్నారు. యుపిఎ సర్కారుకు లేఖలు రాయడం వర్గీకరణ ఉద్యమాల్లో బిజెపి పార్టీ పాల్గొంటూ వచ్చిందని మంద కృష్ణ అన్నారు. ఆనాటి నాయకుల్లో ఎల్‌కె.అద్వాని, సుష్మాస్వరాజ్, బిజెపి జాతీయ అధ్యక్షులు గడ్కరిలతో పాటు ఎందరో ఉన్నారన్నారు. కేంద్రంలో బిజెపి ఎన్డీయే సర్కారు అధికారంలోకి వచ్చి 8 ఏండ్లు గడుస్తున్నా షెడ్యూల్ కులాల వర్గీకరణ బిల్లును పట్టించుకోవడం లేదన్నారు. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు రోడ్లను దిగ్బందనం చేయడానికి మాదిగలు, ఉపకులాలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ఇచ్చిన వందరోజుల్లో వర్గీకరణ బిల్లు పార్లమెంట్ ఆమోదం కాక మాదిగలు ఎంతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలను మోసం చేస్తూ బిజెపి ముందుకు పోవాలని చూస్తోందని మాదిగల తడాఖా ఏందో చూపిస్తామన్నారు.

స్వయంగా ప్రధానమోడీ కూడా వర్గీకరణ బిల్లును ఆమోదిస్తామని హామీ ఇచ్చారని ఆ సమయంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మంత్రులు బండారు దత్తాత్రేయ, కిషన్‌రెడ్డిలు ఉన్నారని మందకృష్ణ మాదిగ గుర్తు చేశారు. వర్గీకరణకు అనుకూలంగా మద్దతిస్తూ, అనుకూల లేఖనిచ్చి వందరోజుల్లో బిల్లు పెడతామని మాదిగలను మోస చేసిన కేంద్ర బిజెపి



ఆదివారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మాట్లాడుతున్న దృశ్యం

వంచనకు నిరసనగా ఈనెల 13న తలపెట్టిన హైద్రాబాద్-విజయవాడ రహదారుల దిగ్బందనానికి పెద్ద ఎత్తున మాదిగలు, ఉపకులాలు తరలిరావాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక అనాదలంటూ లేకుండా చేస్తామని దేశం గర్వపడేలా ఒక చట్టాన్ని తెస్తామని ముఖ్యమంత్రి ప్రకటించి 7 ఏండ్ల 7 నెలల 6 రోజులైందన్నారు. ఇప్పటికి అనాథల సంక్షేమంపై ప్రభుత్వానికి పట్టింపులేదన్నారు. తల్లిదండ్రులు లేని అనాధాలకు ప్రభుత్వమే అమ్మనాన్న అవుతుందన్న హామీలకు ఇప్పటికి అతిగతిలేదన్నారు. 2022 జనవరి 2న రాష్ట్ర మంత్రివర్గ ఉప సంఘం చేసిన తీర్మానాలను మంత్రి కేటిఆర్ మీడియా ముందు అక్కడికే పరిమితమయ్యాయన్నారు. ప్రస్తుతం రూ.10 లక్షల మంది అనాథల ఉన్నారని వీరికి అండగా ఎమ్మార్పీఎస్ ఉంటుందని మందకృష్ణ మాదిగ చెప్పారు. అనాథల అరగోస పేరిట ఈ నెల 15న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందట దీక్షలను చేపడుతున్నామని మందకృష్ణ మాదిగ చెప్పారు. ఇప్పటికైనా హామీలను, మంత్రివర్గ ఉప సంఘం తీర్మానాలపై ఒక సమగ్ర చట్టం తేవాలని ఆయన డిమాండ్ చేశారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

# రైతులను ఇబ్బందులు పెట్టొద్దు

### స్పష్టమైన సమయానికి త్రీఫేజ్ విద్యుత్ అందజేయాలి

### 24 గంటల సరఫరాపై గవర్నర్ మాటలు సత్యదూరం

### వ్యవసాయానికి నిర్ధిష్ట సరఫరా వేళలు ప్రకటించండి

### ఎసిడి చార్జీలు ఉపసంహరించుకున్న సిఎండికి కృతజ్ఞతలు

### పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ప్రభుత్వం రైతన్నలను ఇబ్బందులు పెట్టకుండా చూడాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆదివారం విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో చట్ట సభలు పవిత్ర దేవాలయాలు, వాస్తవాలను మాట్లాడాల్సిన సభల్లో సత్య దూరమైన మాటలు మాట్లాడడం ఏమిటని ప్రశ్నించారు. 24 గంటలు కరెంట్ ఇస్తున్నామని, కరెంటు తీగలు పట్టుకుంటే తెలుస్తుందని మంత్రి కెటిఆర్ వ్యాఖ్యానించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రిగా ఇదేనా మీ బాధ్యత అని నిలదీశారు. 24 గంటలు ఎక్కడ సరఫరా చేస్తున్నారో సబ్ స్టేషన్ల వారీగా శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. విద్యుత్ అధికారుల డైరీ ఆవిష్కరణ సభలో సిఎండి ప్రభాకర్ రావు మాట్లాడుతూ 24 గంటలు సింగిల్ ఫేస్ ఇస్తున్నామని చెబితే వ్యవసాయానికి 24 గంటలు 3 ఫేజ్ విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పిన గవర్నర్ మాటలు సత్యదూరమని అన్నారు. శాసన మండలి సభ్యుల ప్రశ్నలకు చైర్మన్ అత్యుత్సాహంతో మంత్రిలాగా సమాధానాలు చెప్పడంపై విస్మయం వ్యక్తం చేశారు. ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ కేవలం రూ.2870 కోట్ల నష్టాల్లో ఉంటే, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ రూ.7400 కోట్ల నష్టాల్లో ఉందన్నారు. ఏసిడి చార్జీలు ఎన్పీడిసిఎల్ లో మాత్రమే ఎలా వసూలు చేస్తారని, ఉత్తర తెలంగాణపై వివక్ష చూపుతున్నారని సిఎండి దృష్టికి తీసుకెళ్లామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరాపై సిఎండితో మాట్లాడితే, విద్యుత్ కొనుగోలు చేయడంతో భారం పడుతుందని, అవసరమైనప్పుడు సరఫరా చేస్తామని, 3 ఫేజ్ నియంత్రణ చేస్తున్నామని వివరించాలని చెప్పారు. ఫిబ్రవరీలో విద్యుత్ బిల్లుల నుండి ఎసిడి చార్జీలు తొలగించిన బిల్లులు జీవన్‌రెడ్డి విలేకరుల చూపెట్టారు. వాస్తవ దృక్పథంతో ఆలోచించి విద్యుత్ వేళలు ప్రకటించాలని, ఎసిడి చార్జీలు రద్దు చేయాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేపడితే ఎస్ఈ 13 గంటలు ఇస్తామని చెప్పినా ఆదివారం ఉదయం 11.15 గంటల వరకు విద్యుత్ ఇవ్వలేదని, ఏసిడి తన పరిధిలో లేదని చెప్పారని గుర్తు చేశారు. విద్యుత్ సరఫరా హామీ క్షేత్ర స్థాయిలో అమలు చేయడం లేదన్నారు. వ్యవసాయానికి నిర్ధిష్ట వేళలు ప్రకటించి, ఆ మేరకు సరఫరా చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. వ్యవసాయానికి ఉదయం 8.00 గంటలు, రాత్రి 5.00 గంటలు మొత్తం కనీసం 13 గంటలలకు పైబడి విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని విలువలు కాపాడుకుంటూ, పాలన సాగించాలని ప్రభుత్వానికి హితవు పలికారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నం, జగిత్యాల జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి, జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు జున్ను రాజేంధర్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్, పుప్పాల అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, గుండా మధు, పట్టణ మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నేహాల్, రాజేష్, మహిపాల్, విజయ్, రజనీకాంత్, కంచర్ల లక్ష్మణాచారి పాల్గొన్నారు.

# పిల్లల్లో నైతిక విలువలు పెంచే సాహిత్యం రావాలి

- ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి
- మొట్టమొదటి రాష్ట్రస్థాయి బాలసాహిత్య సమ్మేళనం సక్సెస్




సభలో ప్రసంగిస్తున్న రమణాచారి, వేదికపై చెన్నయ్య, రామారావు, మోహన్ తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ఈనాటి బాలసాహిత్య సమ్మేళనం ఒక సంచనలమైనరీతితో చలనాత్మకంగా ఉండి, మేదస్సుతోపాటు క్రియాశీలకతత్వం దృష్టితో సాగిన, సారస్వత పరిషత్తు చేపట్టిన మంచి కార్యక్రమానికి మొదటిమెట్టు అన్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి పిల్లలకు నైతిక విలువలు, సత్ప్రవర్తన, పెద్దలపట్ల గౌరవం, మాతృభాష, సంస్కృతి, సంప్రదాయాలపై అనురక్తి వంటి అంశాలకు సంబంధించిన సమగ్ర రచనలతో కూడిన మంచి సాహిత్యాన్ని అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ఆ బాధ్యత ప్రభుత్వమా, సారస్వత పరిషత్తా, తెలుగు అకాడమా, తెలంగాణ సాహిత్య అకాడమా ... ఇకేదైనా కావచ్చు... చేయాల్సిన బాధ్యత ఉందని, కావ్యాలు, నవలలు, కథలు, నాటకాలు వస్తున్నాయని చెప్పడం కాకుండా పిల్లలకు పనికొచ్చేరీతిలో మనమేమైనా చేస్తున్నామా అని ఆలోచించకపోతే చేతులు కాలినాక ఆకులు పట్టుకున్న చందంగా మారుతుందని హెచ్చరిస్తూ... ఆధునిక సాంకేతిక పురోగతి పాఠశాల విద్యాదశలో ఉన్న విద్యార్థులు సెల్‌ఫోన్లలో అంతర్జాలంలో చూస్తున్న వివిధ మాధ్యమాలతో సమాజం భ్రష్టమయ్యే స్థితిలో ఉందని, దీనికి అడ్డుకట్టవేయడానికి ప్రభుత్వంపైకన్నా సారస్వత పరిషత్తుపైనే ఆధారపడి ఉన్నానని, ఆ బాధ్యతను పరిషత్తు భుజానికెత్తుకొని సఫలీకృతం చేస్తాదన్న ఆశాభావాన్ని డా. కె.వి.రమణాచారి వ్యక్తపరిచారు.

తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10నుండి సాయంత్రం 5గంటల వరకు బొగ్గులకుంట సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగిన మొట్టమొదటి ప్రతిష్టాత్మక తెలంగాణ బాలసాహిత్య సమ్మేళనం సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సభకు ముఖ్యఅతిథిగా పద్మభూషణ్ డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి అమ్మంగి వేణుగోపాల్, వేదకుమార్ తదితర విశిష్ట అతిథులతో కలిసి బాలసాహిత్య సమ్మేళనాన్ని లాంఛనంగా ప్రారంభించినానంతరం తెలంగాణలో బాలసాహిత్య వికాసం అనే అంశంపై మొదటి సదస్సు; మధ్యాహ్నం బాలసాహిత్య స్వరూపంపై రెండవ సదస్సు; సాయంత్రం ప్రతిభావంతులైన బాలల సృజనానుభవాలు, వివిధ అంశాలుతో మూడవ సదస్సు; పాఠశాలలు-లలితకళా వేదికలు-చర్చాగోష్ఠితో నాలుగవ సదస్సులు ఎంతో ఆసక్తి, విజ్ఞానవంతంగా సాగాయి. చివరిగా రాత్రి తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగిన సమాపనోత్సవానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథులుగా ప్రముఖ సాహితీవేత్త ఆచార్య ఎస్వీ రామారావు, సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య, గౌరవ అతిథులుగా డా. ఎం.భూపాల్, డా. దాసరి వెంకటరమణ, చొక్కాపు వెంకటరమణ, జి.అశోక్, డా. పత్తిపాక మోహన్, బైరోజు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సభకు చెన్నయ్య స్వాగతం పలుకగా ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో మే నెలలో తెలంగాణ సారస్వత పరిషత్తు 80 ఏళ్ల ఉత్సవాన్ని అనేక ప్రత్యేక కార్యక్రమాలతో నిర్వహించుకోనున్నట్లు, ఇదే సందర్భాన్ని పురస్కరించుకొని పెద్దయెత్తులో బాలల సాహిత్య సమ్మేళానాన్ని నిర్వహిస్తామని ప్రకటించారు. ఉదయం నుండి జరిగిన నాలుగు సదస్సుల్లో ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలకు పాఠశాల విద్యాదశ నుండే మంచి సాహిత్యమందించడం ద్వారా సంస్కారయుతమైన నైతిక విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించగలుగుతామని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి పెద్దసంఖ్యలో వచ్చిన బాలసాహిత్యవేత్తలు, పాఠశాలల్లో సృజనాత్మక రచయితలుగా, కళాకారులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు, బాలసాహిత్య వికాసానికి విశేష కృషిసల్పుతున్న అనేక సంస్థల ప్రతినిధులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. చివరిగా ముఖ్యఅతిథి డా. కె.వి.రమణాచారి తదితర అతిథుల చేతులమీదుగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు అందుకున్న డా. దాసరి వెంకటరమణ, డా. పత్తిపాక మోహన్, చొక్కాపు వెంకటరమణలను జ్ఞాపికలతో ఘనంగా సత్కరించడంతో మొట్టమొదటి తెలంగాణ రాష్ట్రస్థాయి బాలసాహిత్య సమ్మేళనం విజయవంతమైంది.



# ఎస్‌జిటి, ఎల్‌పి, పిఇటిల స్పౌజ్ బదలీలు చేపట్టాలి

విద్యామంత్రి సబితకు తెలంగాణ స్పౌజ్ ఫోరమ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 13 జిల్లాల్లో సెకండరీ గ్రేడ్ టీచర్స్(ఎస్‌జీటీ), భాషా పండిట్స్(ఎల్‌పీ), ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్(పీఈటీ)తోపాటు మిగిలిపోయిన స్కూల్ అసిస్టెంట్స్‌ల స్పౌజ్ బదలీలను వెంటనే చేపట్టాలని తెలంగాణ స్పౌజ్ ఫోరమ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు స్పౌజ్ ఫోరమ్ నేతలు ఆదివారం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితోపాటు ఇతర శాఖల మంత్రులు గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్, ఎంఐఎం ఎమ్మెల్యేలకు వినతిపత్రాలను సమర్పించారు. స్పందించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారని స్పౌజ్ ఫోరమ్ నేతలు తెలిపారు. భార్యాభర్తలు ఇద్దరూ కలిసి ఒకేదగ్గర పనిచేస్తేనే ఉత్పాదకత పెరుగుతుందని సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా పలుమార్లు ప్రకటించారని ఫోరమ్ నేతలు గుర్తు చేశారు. గత ఏడాది 19 జిల్లాలో స్పౌజ్ బదలీలు జరిపి 13 జిల్లాలను బ్లాక్ లిసనఉటలో ఉంచడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సంవత్సరం కాలంగా ఫోరమ్ అధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళన, పోరాటాలను చేపట్టడం జరిగిందన్నారు. ఆందోళనల నేపథ్యంలో 615 స్కూల్ అసిస్టెంట్ స్పౌజ్ బదలీలను చేపట్టారని నేతలు చెప్పారు. 2100 స్పౌజ్ దరఖాస్తుల్లో కేవలం 30 శాతం మాత్రమే బదలీలు చేట్టి డైరక్ట్ రిక్రూట్‌మెంట్ అనే సాకు చూపించి ఎస్‌జీటీ, ఎల్‌పీ, పీఈటీల బదలీలను నిలుపుదల చేశారని గుర్తు చేశారు. వాస్తవంగా ఎస్‌జీటీ విభాగంలో ప్రస్తుతం పెద్ద మొత్తంలో ఖాళీలు ఉండి మరియు ప్రస్తుత ప్రమోషన్ల తర్వాత ఇంకా ఎక్కవ ఖాళీలు ఏర్పడనున్నాయని చెప్పారు. ఇందులో 80 నుంచి 90 శాతం వరకు ఇబ్బంది పడుతున్నది మహిళా ఉపాధ్యాయులేనని.. వారు ప్రతి రోజూ 150 నుంచి 200 కిలోమీటర్ల సుదూర ప్రాంతాలకు ప్రయాణాలు చేస్తూ ఇటు కుటంబానికి అటు వారి వృత్తికి దూరమై తీవ్రమైన మానసిక ఆందోళన చెందుతున్నారని ఫోరమ్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితులు ఉన్నందున సీఎం కేసీఆర్ స్వయంగా కలగజేసుకొని 13 జిల్లాల్లోని స్పౌజ్ కేసులను త్వరగా పరిష్కరింపచేసి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని స్పౌజ్ ఫోరమ్ నేతలు కోరారు.

# రాష్ట్రాలకు రుణాలు ఇవ్వబోమన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

కేంద్ర ప్రకటనపై సిపిఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కినుక

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్న రాష్ట్రాలపై కేంద్రం కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతోందని తెలంగాణ సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్(టీసీపీఎస్ఈఏ) విమర్శించింది. సీపీఎస్ విధానంను రద్దు చేసిన రాష్ట్రాలకు అదనపు రుణాలు ఇవ్వకూడదని 2023-24 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం సర్క్యూలర్ జారీ చేయడాన్ని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల కృష్ణ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ తీవ్రంగా ఖండించారు. వెంటనే కేంద్రం సర్క్యూలర్‌ను ఉపసంహారించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకున్న నిర్ణయం సీపీఎస్‌ను రద్దు చేసే ఆలోచనలో ఉన్న రాష్ట్రాలపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. ఇప్పటికే సీపీఎస్‌ను రద్దు చేసిన రాజస్థాన్, ఛత్తీస్‌గడ్, హిమాచల్ ప్రదేశ్, ఝార్ఖండ్, పంజాబ్ రాష్ట్రాలపై ఈ సర్క్యూల్యర్ ద్వారా ఆర్థిక సమస్యలు తలెత్తుతాయన్నారు. సీపీఎస్ రద్దు కోసం ప్రయత్నం చేసే రాష్ట్రాలు తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే అవకాశం ఉందన్నారు. కేంద్రం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి ఉద్యోగుల పక్షపాతిగా నిలబడాలని కోరారు.



ఆదివారం హైదరాబాద్‌లో దిగ్గజ దర్శకుడు స్వర్గీయ విశ్వనాథ్ కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మాజీ సిఎం చంద్రబాబునాయుడు

# వ్యవసాయంపై కాంగ్రెస్ మూడో చార్జిషీట్

యాంత్రీకరణకు మంగళం పాడిన ఘనత కెసిఆర్‌ది: మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రంలో వ్యవసాయం పండగ చేస్తామని దండగ చేశారని ఏఐసిసి కార్యక్రమాలు అమలు కమిటీచైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ హామలు, వైఫల్యాలపై కాంగ్రెస్ పార్టీ వ్యవసాయం రంగంపై మూడో చార్జ్ షీట్‌ను విడుదలచేసింది. రైతుబంధు ఒక్కటే సర్వరోగ నివారణి అనుకుంటున్నారు, మరికొలు రైతుల పరిస్థితి ఏమిటో సమాధానం చెపాలన్నారు. రుణమాఫీ పూర్తికాలేదు, కొత్తరుణాలు రాక, పెట్టుబడి లేక రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. నేషనల్ క్రైమ్ బ్యూరో లెక్కలు తెలంగాణలో 2014 నుంచి ఇప్పటి వరకు ఆరు వేల మంది రైతులు చేసుకున్నారన్నారు. రాష్ట్రంలో వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, ఓ సన్నాసి, రైతుల చనిపోతే సినిమా థియేటర్‌లో టికెట్‌ల కోసం తొక్కిసలాట కూడా చస్తారనడం దారుణం అన్నారు. రైతు ఆత్మహత్యల్లో తెలంగాణ దేశంలోనే నాలుగో స్థానంలో స్థానంలో ఉండటం బాధకరం అన్నారు. కోటి ఎకరాల మాగాన్ని అన్న కెసిఆర్ మాటలు ఓ భూటకం అన్నారు. కెసిఆర్ అనాలోచిత నిర్ణయాల వల్ల వ్యవసాయం కుదేలు అయిందన్నారు. రైతు బంధు పేరుతో రైతులకు రావాల్సిన రావాల్సిన అన్ని సబ్సిడీలకు మంగళం పాడారన్నారు.

# కాసాని కుటుంబాన్ని పరామర్శించిన చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 5:** తెలంగాణ టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ కుటుంబాన్ని మాజీ సిఎం,టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కాసాని జ్ఞానేశ్వర్ తల్లి కాసాని కౌసల్య ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా ఆదివారం బాచుపల్లిలోని కాసాని జ్ఞానేశ్వర్ నివాసానికి చంద్రబాబు వెళ్లి కౌసల్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాసాని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. చంద్రబాబుతో పాటు మాజీ మంత్రి రావుల చంద్రశేఖర్‌రెడ్డి, టిటిడిపి మాజీ అధ్యక్షుడు బక్కిని నర్సింహులు తదితరులు కాసానిని పరామర్శించారు.

# తెలుగుజాతి శక్తి, సత్తా చాటిన మహనీయుడు ఎన్టీఆర్

- కేంద్ర మాజీమంత్రి టి.సుబ్బరామిరెడ్డి
- ప్రముఖ సహజనటి జయసుధకు ఎన్.టి.ఆర్ జాతీయ జీవితసాఫల్య పురస్కారం ప్రదానం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** యావత్ భారతదేశానికేకాక ప్రపంచానికి తెలుగువాడి గొప్పదనం, తెలుగుజాతిశక్తి, సత్తాచాటి నిరూపించిన మహనీయుడు, మాగ్నిఫిషెంట్, గ్రేట్ స్పెటాక్యులర్, ఫినోమినల్ పర్సనాలిటీ, అనుకున్నది చేసితీరి సాధించిన మహనీయ మహామనిషి డా. నందమూరి తారక రామారావు అన్న కేంద్ర మాజీమంత్రి డా. టి.సుబ్బరామిరెడ్డి నా జీవితంలో మరుపురాని వ్యక్తి, ఆయనకు మరణం లేదు, ఆ బ్రహ్మ మళ్లీ భౌతికంగా ఎన్టీఆర్‌ను ఎప్పుడు సృష్టిస్తారో చూడాలనిపిస్తోందన్నారు. ఎన్టీఆర్ శతజయంతిని పురస్కరించుకొని జయసుధకు ఎన్.టి.ఆర్ జాతీయ జీవనసాఫల్య పురస్కారం ఇవ్వడం చాలా సబబు సంతోషమని, ఆమె నటనలో అద్భుతంగా లీనమై సహజంగా నటించే ఒకేఒక్క నటీమణి అన్నారు. నాడు సావిత్ర, నేడు జయసుధ సహజనటీమణులని అభివర్ణించారు. వంశీ ఇంటర్నేషనల్ ఇండియా, శారద ఆకునూరి అమెరికా సంయుక్త ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ నందమూరి తారక రామారావు శతజయంతిని పురస్కరించుకొని ప్రఖ్యాత సహజనటి డా. జయసుధకు ఎన్.టి.ఆర్ జాతీయ జీవితసాఫల్య పురస్కారం ప్రదానం, శారద ఆకునూరి సమర్పణలో ఆకులో ఆకునై.. పూవులో పూవునై..... సినీసంగీత విభావరి కార్యక్రమాలు రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఆదివారం సాయంత్రం 4నుండి రాత్రి 10గంటల వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ పూర్వ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ సభాధ్యక్షతన జరుగగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. టి.సుబ్బరామిరెడ్డి, విశిష్ట అతిథులు దర్శకులు రేలంగి నరసింహారావు, వైవిఎస్.చౌదరి, శిరోమణి వంశీరామరాజు, ఆకునూరి శారద తదితరులు పాల్గొన్నారు. వంశీరామరాజు స్వాగతోపన్యాసంలో కార్యక్రమ నేపథ్యాన్ని వివరించగా, మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షోపన్యాసంలో పంచికట్టులోన ప్రపంచాన మొనగాడు, ఖండువా లేనిదే గడపదాటనివాడు, ఎవడయ్యావాడు అంటే తెలుగువాడు అన్న డా. సినారె గీతానికి ప్రతిరూపం ఎన్.టి.రామారావు అయితే పదహారణాల తెలుగు ఆడపడుచు నిలువెత్తు నిదర్శనం జయసుధ అన్నారు. మన సంప్రదాయ వస్త్రధారణ, కట్టుబొట్టుతో తెలుగుజాతిని ఈనాటికీ ప్రభావితం చేస్తున్న గొప్ప సహజ నటీమణి జయసుధ అన్నారు. ఎన్టీఆర్‌తో సినిమాల్లో నటించడమే కాకుండా 1972లో దివిసీమలో ఘోరమైన ఉప్పెన రావడం, 10వేలమంది చనిపోవడం, ఊర్లుకొట్టుకుపోయిన ఆపత్కర తరుణంలో ఎన్టీఆర్ చేసిన ఆర్థిక, సామాజిక సేవాకార్యక్రమాల్లో ఆయన చేదోడువాదోడుగా నిలిచారని గుర్తుచేస్తూ ఎమ్మెల్యే ఆమె ప్రజాసేవనూ కొనియాడారు. అనంతరం ముఖ్యఅతిథి టి.సుబ్బరామిరెడ్డి తదితర అతిథుల చేతులమీదుగా సహజనటి జయసుధను ఘనంగా సత్కరించి ఎన్.టి.ఆర్ జాతీయ జీవితసాఫల్య పురస్కారం ప్రదానం చేశారు. సభకుముందు శారద ఆకునూరి వర్ధమాన గాయకులతో కలిసి సమర్పించిన ఆకులో ఆకునై.. పూవులో పూవునై..... సినీసంగీత విభావరి ఆహుతులను సంగీతలోకంలో విహరింపజేసి మంత్రముగ్ధులను చేసింది.



ఎన్.టి.ఆర్ జాతీయ జీవితసాఫల్య పురస్కారంతో జయసుధ సత్కరిస్తున్న టి.సుబ్బరామిరెడ్డి, బుద్ధప్రసాద్, వంశీరామరాజు, శారద తదితరులు

# సీనియారిటీ జాబితాలు సమగ్రంగా రూపొందించాలి

బదలీల ప్రక్రియ ముగియగానే నియామకాలకు నోటిఫికేషన్‌ను ఇవ్వాలి: టిఎస్ యుటిఎఫ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పదోన్నతులకు అర్హత కలిగిన ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలు సబార్డినేట్ సర్వీస్ నిబంధనలకు అనుగుణంగా అన్ని జిల్లాల్లో ఒకే రకంగా సమగ్రంగా రూపొందించాలని టీఎస్ యూటీఎఫ్ పాఠశాల విద్య శాఖ అధికారులను డిమాండ్ చేసింది. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తయిన వెంటనే అన్ని ఖాళీలకు నోటిఫికేషన్‌ను జారీ చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు అందరితోపాటే పదోన్నతులు ఇవ్వాలని.. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన విధంగా 5571 ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 317 ద్వారా పొరుగు జిల్లాలకు కేటాయించబడిన ఉపాధ్యాయులను పదోన్నతుల అనంతరం ఏర్పడిన ఖాళీల్లో స్వంత జిల్లాలకు తీసుకురావాలని .. మిగిలిపోయిన 13 జిల్లాల స్పౌజ్ బదలీలను పూర్తి చేయాలని ఆదివారం జరిగిన సంఘం రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశంలో తీర్మానం చేసినట్టు చావ రవి తెలిపారు. సీనియారిటీ లిస్టులో ఉపాధ్యాయుల అభ్యంతరాలను స్వీకరించి సమగ్రమైన జాబితాలు రూపొం దిం చాలన్నారు. పదోన్నతుల సందర్భంగా ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులతో అన్ని ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ఇటీవల జరిగిన 615 స్పౌజ్ బదలీలు పదోన్నతులకు నిర్ధేశించిన పోస్టులలోనే చేసినందున తద్వారా ఆయా జిల్లాల్లో ఏర్పడిన ఖాళీలను పదోన్నతుల కోటాలోనే చేర్చాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో పైరవీ బదలీల ద్వారా సబ్జక్టేతర ఖాళీ(అగైనెస్ట్ వేకెన్సీ)లో నియమించబడిన ఉపాధ్యాయుల పోస్టులను ఆయా సబ్జెక్టుల పదోన్నతులకు ఖాళీలుగా చూపాలని రవి డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశాలలు, మోడల్ స్కూల్స్, గురుకుల ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులు చేపట్టాలన్నారు. కేజీబీవీల వారికి బదలీలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# దేశంలో మార్పులు కాదు, తెలంగాణ ప్రజల బతుకులు మార్చాలి

బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ



**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** దేశంలో భారీ మార్పులు రావాలని సిఎం కెసిఆర్ ప్రగల్భాలు పలుకుతున్నారని, కానీ మొదల తెలంగాణ ప్రజల బతుకులు మార్చాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ హితవు పలికారు. కన్న తల్లికి అన్నం పెట్టనివాడు, పిన తల్లికి బంగారు గాజులు చేయించినట్లు ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతున్న మాటలు దారుణంగా ఉన్నాయన్నారు. దేశంలో భారీ మార్పులుకాదు, తెలంగాణ పరిస్థితులుచూడాలన్నారు. తెలంగాణాలో రైతులు పిట్టలు రాలినట్లు రాలిపోతుంటే కెసిఆర్‌కు సోయి లేదన్నారు. మహారాష్ట్రలో ఆత్మహత్యలు జరుగుతున్నాయని మాట్లాడటం సిగ్గుచేటు అని మండిపడ్డారు. పక్క రాష్ట్రాల్లోకి వెళ్లి నేతలు కాదు, ప్రజలు గెలవాలని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న కెసిఆర్, తెలంగాణలో ఉన్నంత సేపు పచ్చి రాజకీయాలు చేస్తూ ప్రజలను నిండా ముంచుతున్నాడని మండిపడ్డారు.

# అదానీపై పార్లమెంట్‌లో జవాబివ్వాలి

≫ రూ.87,000 కోట్లు పెట్టుబడి ఎందుకు పెట్టాల్సి వచ్చింది.అదానీ వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ వేయాలి. అదానీ వ్యవహారాంపై పార్లమెంట్‌లో సమాధానం చెప్పి తీరాల'ని కెసిఆర్ డిమాండ్ చేశారు. ఆదివారం నాందేడ్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ బహిరంగ సభ పూర్తయిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అదానీ మీద ఉన్న ప్రేమ దేశం మీద ఉంటే దేశం బాగుపడుతుందన్నారు. మన దేశంలో విధానపరగా ఎన్నో లోపాలు ఉన్నాయని వెల్లడించారు. 6 లక్షల జనాభా ఉన్న సిక్కిం ఒక రాష్ట్రమే.... 25 కోట్ల జనాభా ఉన్న ఉత్తరప్రదేశ్ ఒక రాష్ట్రమని పేర్కొన్నారు. గోదావరి నుంచి ఏటా 2,000 నుంచి 3000 టిఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని వివరించారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో ఎన్నోసార్లు చర్చించి గోదావరిపై ప్రాజెక్టులు చేపట్టామని గుర్తు చేశారు.

**దేశంలో ప్రతి ఎకరాలకు సాగునీరు ఇవ్వొచ్చు**

చిన్న చిన్న దేశాలు కూడా అద్భుతంగా ప్రగతి సాధిస్తున్నాయని సిఎం కెసిఆర్ అన్నారు. అణుబాంబు దాడిలో నష్టపోయిన జపాన్ అద్భుత ప్రగతి సాధించిందని గుర్తు చేశారు. ఈజిప్టు,కొలంబియా,అమెరికా,చైనా లాంటి దేశాల్లో అతి పెద్ద రిజర్వాయర్లు ఉన్నాయని, మన దేశం కంటే చాలా చిన్న దేశమైనా జింబాబ్వేలో ప్రపంచంలోనే అతి పెద్దదైన రిజర్వాయర్ ఉందని, దీని సామర్థ్యం 6533 టిఎంసీలు అని తెలిపారు. అదే విధంగా ఆఫ్రికాలో నైలు నదిపై,రష్యాలో అంగారా నదిపై,చైనాలో యాంగ్జే నదిపై,అమెరికాలో కొలరాడో నదిపై 3000 నుంచి 5000 టిఎంసీల రిజర్వాయర్లు రూపుదాల్చాయన్నారు. ఇంతటి విశాల భారతంలో కనీసం 2000 టిఎంసీల రిజర్వాయర్ ఎందుకు లేదు. దేశ జల విధానాన్ని పూర్తిగా మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశంలో గుణాత్మక మార్పు తీసుకురావడమే బిఆర్ఎస్ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ‘ దేశంలో ప్రజలకు సరిపడా సహజ వనరులు ఉన్నాయి. దేశంలో ఏటా 1.40 లక్షల టిఎంసీల మేర వర్షం కురుస్తోంది. దేశంలో సాగు కోసం 40వేల టిఎంసీలు సరిపోతాయి. ప్రభుత్వం తలుచుకుంటే దేశంలో ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వొచ్చు అని కెసిఆర్ అన్నారు.

**దేశ ప్రగతి కోసం అవుట్ ఆఫ్ బాక్స్ ఆలోచనలు కావాలి**

2004లో వేసిన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇప్పటి వరకు నీటి వాటాలు తేల్చలేదని కెసిఆర్ అన్నారు. ఇప్పటికీ రాష్ట్రాల మధ్య నీటి యుద్ధాలు ఎందుకు? సరిపడా జలాలు ఉన్నా, రాష్ట్రాలు ఎందుకు కొట్టుకుంటున్నాయి? భారీ రిజర్వాయర్ల నిర్మాణం గురించి కేంద్రం ఎందుకు లేదు. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే రాష్ట్రాల మధ్య కొట్లాటలు లేని జాతీయ నీటి విధానం తెస్తుందన్నారు. దేశ ప్రగతి కోసం అవుట్ ఆఫ్ బాక్స్ ఆలోచనలు కావాలి. దేశ జల విధానం పూర్తిగా మారాలి. మన దేశానికి 4.10 లక్షల మెగావాట్ల విద్యుత్ స్థాపిత సామర్థ్యం ఉంది. అయినా,అనేక రాష్ట్రాలు విద్యుత్ కొరతతో ఇబ్బంది పడుతున్నాయి.‘ దేశ రాజధాని ఢిల్లీలో కూడా నీరు,, విద్యుత్ కొరత ఉంది.దేశంలో 24 గంటల విద్యుత్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ. న్యూయార్క్ లండన్‌లో కరెంట్ పోవచ్చుగానీ, హైదరాబాద్‌లో పోదు' అని కెసిఆర్ అన్నారు.

**ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ ఆస్తుల అమ్మకం**

స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ల గడిచినా ఎన్నో విషయాల్లో భారత్ వెనుకబడి ఉందని కెసిఆర్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నాయకులంతా సమస్యల పరిష్కారం వదిలేసి మాటలతో కాలం గడుపుతున్నారని అన్నారు. బిఆర్ఎస్‌కు అధికారమిస్తే జల విధానం పూర్తిగా మార్చేస్తామని చెప్పారు. దేశంలో కీలక ప్రాంతాల్లో భారీ నీటి ప్రాజెక్టులు నిర్మిస్తామన్నారు. వ్యాపారం ప్రభుత్వ విధానం కాదని మోడీ చెబుతున్నారనీ, ప్రభుత్వం ఎందుకు వ్యాపారం చేయకూడదని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ సంస్థలను అమ్ముతున్నారని ఆరోపించారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వ సంస్థలను కూడా విక్రయించారని విమర్శించారు. అన్నీ ఉన్నట్టే ఉంటుందని కానీ దేశ ప్రజలకు ఏం అందదని, ప్రభుత్వానికి వచ్చిన ఏయిర్ ఇండియాను తిరిగి టాటాకు అప్పజెప్పింద్రని పేర్కొన్నారు.

**బొగ్గు దిగుమతిపై మతలబు ఏంటీ?**

దేశంలో పుష్కలంగా బొగ్గు లభ్యమవుతుండగా విదేశాల నుంచి ఎందుకు కొనాలని కెసిఆర్ ప్రశ్నించారు. విదేశాల నుంచి బొగ్గు ఉత్పత్తి వెనకున్న మతలబు ఏంటని అన్నారు. దేశంలో 360 టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయన్న కెసిఆర్... మన దేశ బొగ్గు నిల్వలతో 125 ఏళ్ల పాటు దేశమంతటకీ విద్యుత్ ఇవ్వొచ్చని చెప్పారు. విద్యుత్ రంగలో ప్రైవేటు సంస్థలను కేంద్రం ఎందుకు ప్రోత్సహిస్తోంది. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక 90శాతం విద్యుత్ ఉత్పత్తి సంస్థలు ప్రభుత్వం చేతుల్లోనే ఉంటాయి అని కెసిఆర్ అన్నారు. దేశంలో 24 గంటలు విద్యుత్ ఇచ్చే రాష్ట్రం తెలంగాణ అని కెసిఆర్ పేర్కొన్నారు,

మహిళ ప్రాతినిధ్యం ఉన్న సమాజం అద్భుత ప్రగతి సాధిస్తుందన్న కెసిఆర్.. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. మహిళల కోసం బిఆర్ఎస్ కొత్త విధానం తెస్తుందని, దేశం అభివృద్ధి చెందాలంటే దేశ ఆర్థిక విధానం మారాలన్నారు. చైనా నుంచి వెళ్లిపోతున్న కంపెనీలకు భారత్ ఎందుకు ఆకర్శించడం లేదని ప్రశ్నించారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. లాభాల్లో ఉన్న ప్రపంచంలోనే అతి పెద్ద బీమా సంస్థ ఎల్ఐసిని ఎందుకు అమ్ముతున్నారని కెసిఆర్ ప్రశ్నించారు.‘ రీ ఇన్వెంటెడ్ ఇండియా-రీ ఓరియెంటెడ్ ఇండియా' పేరుతో సిఎం కెసిఆర్ మీడియాకు డాక్యుమెంట్ అందించారు.

# పెద్దగట్టుకు పోటెత్తిన భక్తులు

- ఐదు రోజులపాటు జాతర నిర్వహణ
- ఆసియాలో రెండో అతిపెద్ద జాతర

**నడిగూడెం ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం దురాజ్‌పలిల్ల పెద్దగట్టు లింగమంతుల జాతరకు భక్తులు పోటెత్తారు. భేరీల మోత.. గజ్జెల లాగుల చప్పుడు.. ఓ లింగ ఓ లింగ నామ స్మరణతో గొల్లగట్టు మార్మోగింది. ఈ నెల 9వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జాతర కొనసాగనుంది. ఆదివారం అర్ధరాత్రి దేవరపెట్టెకు కేసారం గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గొల్లగట్టుకు చేర్చారు. అనంతరం జాతర వైభవంగా ప్రారంభమైంది. సుమారు 15 నుంచి 20లక్షల మంది భక్తులు జాతరకు తరలిరానున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

ఆసియాలో రెండవ అతిపెద్ద జాతర.. ఆరు రాష్ట్రాల నుండి లక్షలాదిగా భక్తులు తరలివస్తారు. ఇసుకేస్తే రాలనంతరద్దీ ఉంటుంది. మూడు శతాబ్దాల చరిత్ర కలిగిన జాతర. ప్రతి రెండు సంవత్సరాల కొకసారి జాతరను నిర్వహిస్తారు. యాదవులకు ఆరాధ్యదైవం, ఐదురోజులపాటు అత్యంత ఘనంగా భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. లింగమంతులస్వామి, పెద్దగట్టు జాతర. యాదవుల ఇలవేల్పు లింగమంతులస్వామి. సూర్యపేట జిల్లా చివ్వెంల మండలం దురాజ్‌పల్లిలో కొలువైన లింగమంతులస్వామి జాతర ఐదు రోజులు ఘనంగా జరుగుతుంది. పెద్దగట్టు జాతరగా గుర్తిపు పొందింది. రాష్ట్ర కూట వంశానికి చెందిన ధృవుడు అనే రాజు తన పేరున ఇక్కడ గ్రామాన్ని నిరి ్మంచడంతో దురాజ్‌పల్లిగా పేరొందినట్లు చెపుతుంటారు. ఆదివారం ప్రారంభమైన ఈ జాతర గురువారంతో ముగియనుంది. భక్తులు మొక్కులు తీర్చుకుంటున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, బీహార్, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల నుండి సుమారు 15నుండ 20 లక్షల వరకు భక్తులు వచ్చి లింగమంతులస్వామిని దర్శించుకొని కోరిన కోర్కెలు తీరాలని మొక్కుకుంటారు. భక్తులు ఒకరోజు ముందుగానే ఎడ్లబండ్లు, ఆటోలు, ట్రాక్టర్లపై గొల్లగట్టు జాతరకు చేరుకున్నారు. వలింగా, వలింగా నామస్మరణతో పెద్ద గట్టు, గొల్లగట్టు జాతర మార్మోగుతుంది. ఎక్కడ చూసినా అదే నామస్మరణ వినిపిస్తుంది. ఈ నేపధ్యంలో జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. గంపల ప్రదర్శనతో జాతర ప్రారంభమైంది. మొదటిరోజైన ఆదివారం కేసారంగ్రామం నుండి చౌడమ్మపల్లి దేవరపెట్టెను ఆలయానికి తీసుకువచ్చి బోనాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. రెండవరోజు చౌడమ్మతల్లికి బోనాలు సమర్పిస్తారు. ప్రత్యేక పూజలలో పాల్గొంటారు. మూడవరోజుస్వామివారి కళ్యాణోత్సవంలో భాగంగా చంద్రపట్నం నిర్వహిస్తారు. బియ్యంపిండి, పసుపు కలిపిన పదార్ధాలతో ఆలయాల ముందు ముగ్గు వేసి నాలుగు వైపులా ముంత గురువులు పెట్టిదీపాలు వెలిగిస్తారు. నాల్గవరోజు నెలవారంకార్య క్రమం చేపడతారు. కేసారం నుండి పాలు తీసుకు వచ్చి బోనం కుండలలో పాలుపోస్తారు. దిష్టిపూజ రోజుపెట్టిన దేవరపెట్టెను తొలగించి గట్టు సమీపంలోని కేసారం గ్రామానికి తీసుకెళ్లి తిరిగి వచ్చే జాతరకు పట్టుకువస్తారు. ఐదవరోజ స్వామివారిని ప్రత్యేకంగా అలంకరిసా ్తరు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొకు ్కకుంటారు. జాతర ప్రారంభానికి ముందు జనవరి 22న యాదవులు తమ యొక్క సంప్రదాయం ప్రకారం జాతరకు దిష్టిపూజను నిర్వహిస్తారు. ఆ తర్వాత జాతరను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు ఒకటొకటిగా చేపడతారు. ఆలయ కమిటీ, దేవాదాయశాఖ ఆద్వర్యంలో జాతర ఏర్పాట్లు పూర్తిగావించారు. ఈ నేపథ ్యంలో జాతర విజయవంతంలో భాగంగా పలు శాఖల అధికారులకు పనులు కేటాయించగా వారు ఆయా పనుల్లో నిమగ్నమయ్యారు. జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు, ఎస్పి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఎప్పటికపుడు పర్యవేక్షణ కొనసాగుతంది. సౌకర్యాలను ఎప్పటికపుడు సమీక్షిస్తున్నారు. ఆలయాన్ని ఆకర్షణీయంగా అలంకరించిన మీదట జాతరకువచ్చే భక్తులకు నీటిసౌకర్యం, చలువ పందిళ్లు, రవాణా సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించారు. జాతరను ఏడు జోన్లుగా విభజించి పలువురు అధికారులకు బాధ్యతలను అప్పగించారు. వారు భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూస్తునా ్నరు. లింగమంతుడు శాఖాహారి కావడంతో ఆయనకు నైవేద్యం సమర్పిస్తారు. మిగిలిన దేవతలకు మొక్కులను చెల్లించుకుంటారు. మహిళలు తడి బట్టలతో పసుపు కుంకుమ, పూలదండలు, అగరు ఒత్తులతో అలంకరించిన గంపనెత్తిన పెట్టుకొని నడుస్తారు. సంతానం లేని మహిళలు జాతరలో తడిబట్టలతో ప్రదక్షణాలు చేస్తే సంతానప్రాప్తి జరుగుతుందని నమ్మకం. కాకతీయుల కాలంలో ఉంద్రుకొండపై శివకేశవుల ఆలయాలు ఉండేవని, ప్రతి ఏటా అంగరంగ వైభవంగాఉత్సవాలు నిర్వహించేవారు. ఈసందర్భంగా మొక్కులు చెల్లించేందుకు గుట్టకు వచ్చిన ఒక గర్భిణీ గుట్టపై ఎక్కుతుండగా జారిపడి మృత్యువాత పడటంతో సంఘటనకు చలించిన స్వామివారు భక్తులకు వీలుగా పాలశేర్లయ్య గుట్టపై లింగమంతులస్వామిగా వెలిశారని చెపుతుంటారు. ప్రతిఏటా ఈ జాతర యొక్క ప్రాధాన్యత పెరుగుతుంది. పెద్ద ఎత్తున భక్తులు వస్తుండటంతో ట్రాఫిక్‌ను కూడా అధికారులు మళ్లీస్తునా ్నరు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ జాతర విజయవంతానికి కృషి చేస్తునా ్నరు. ఇప్పటికే ఎంతో మంది భక్తులు చౌడమ్మతల్లి దేవరపెట్టెను తీసుకొని ఆలయాన్ని సందర్శించి జాతరలో పాల్గొన్నారు.



## అమ్మాయిలు కుటుంబ సభ్యులతో కలిసి చూడాల్సిన సినిమా: అల్లు అరవింద్

యువనటుడు సుహాస్ హీరోగా ఛాయ్‌బిస్కెట్ సినిమాస్ బ్యానర్‌పై తెరకెక్కిన తాజా ఫ్యామిలీ యాక్షన్ ఎమోషనల్ మూవీ రైటర్ పద్మభూషణ్.. టీనా శిల్పరాజ్ హీరోయిన్‌గా నటించింది. ఈమూవీని అనురాగ్‌రెడ్డి, శరత్‌చంద్ర కలసి నిర్మించారు. కీలకపాత్రలో రోహిణి, ఆశిష్ విద్యార్థి, గౌరీ ప్రియ, గోపరాజు రమణ తదితరులు కీలకపాత్రలు చేశారు. శేఖర్ చంద్ర



మ్యూజిక్ అందించిన ఈ మూవీ పోస్టర్స్, ట్రైలర్, టీజర్ అన్ని కూడ ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి.. మూవీపై మంచి అంచనాలు పెంచేశారు. భారీ అంచనాలతో రిలీజైన ఈచిత్రం సక్సెస్ అందుకుంది.. ఇక తమ మూవీ ఆడియెన్స్ ఎంతో బాగా ఆదరణ లభించటంతో మూవీ యూనిట్ హైదరాబాద్‌లో థాంక్స్ మీట్ నిర్వహించింది.. ప్రత్యేక అతిథిగా ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సినిమాలోని తన పాత్రలో హీరో సుహాస్ చాలా బాగా నటించాడని అన్నారు. అలాగే దర్శకుడు షణ్ముఖ ప్రశాంతన అద్భుతంగా తెరకెక్కించాడని అన్నారు. అమ్మాయిలు చక్కగా వారి ఫ్యామిలీ మెంబర్స్‌తో కలిసి వెళ్లి ఈచిత్రాన్ని చూడవచ్చని తెలిపారు.. ఆద్యంతం ఆకట్టుకునే మంచి కథ, కథనాలతో తెరకెక్కిన ఈచిత్రాన్ని నిర్మించిన అనురాగ్, శరత్ చంద్రతోపాటు యూనిట్‌కు అభినందనలు అన్నారు.

## షూటింగ్‌లో దర్శకురాలికి గాయాలు



స్టార్ డైరెక్టర్ సుధా కొంగర తాజాగా తమిళ బ్లాక్‌బస్టర్ మూవీ సూరరై పొట్రు రీమేక్ అయిన అక్షయ్ కుమార్‌తో తన హిందీ సినిమా షూటింగ్‌లో ఉన్నారు ఈచిత్రంలో రాధికా మదన్ హీరోయిన్‌గా నటిస్తోంది. షూటింగ్ సమయంలో డైరెక్టర్ గాయపడినట్టు సమాచారం.. ఆమె ఇదే విషయాన్ని సోషల్ మీడియాలో వెల్లడించారు కూడ.. సోషల్‌మీడియాలో రెండు ఫొటోలను షేర్ చేశారు. తన విరిగిన చేతిని చూపిస్తూ, ఇది చాలా పెయిన్‌గా ఉందని, చిరాకుగా ఉన్నట్టు తెలిపారు.. అంతేకాకుండా ఇందుకు నెల రోజుల విశ్రాంతి అవసరం అని పేర్కొనాు్రు. ఎలా జరిగిందనే విషయాలు తెలియరాలేదు.. వర్క్‌ఫ్రంట్‌లో సుధా కొంగర కోలీవుడ్ స్టార్ హీరో సూర్యతో మళ్లీ ఓసినిమా చేయాల్సి ఉంది.

## 'వేద' నుంచి సాంగ్ రిలీజ్

ప్రముఖ నిర్మాణ భాగస్వామ్యమైన వివేక్ కూచిబొట్ల కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ నటించిన వేద చిత్రంలోని పాటనురిలీజ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. డిసెంబర్‌లో కన్నడలో రిలీజై మంచి విజయం అందుకున్న వేద సినిమాను కంచి కామాక్షి కలకత్తా కాళీ క్రియేషన్స్ పతాకంపై రాధాకృష్ణగారు తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారని అన్నారు. ఈపాట చాలా



బాగుందన్నారు. ఈ చిత్రంపెద్ద విజయంసాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కాగా ఈచిత్రం ఫిబ్రవరి 9న తెలుగులో విడుదల కానుంది. ఈచిత్రం గురించి మెగాపవర్‌స్టార్ ట్వీట్ చేస్తూ యూనిట్‌కు అభినందనలు తెలిపారు. ఈచిత్రానికి ఎ.హర్ష దర్శకత్వం వహిస్తున్నారు. యాక్షన్ డ్రామాగా తెలుగు ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది.

## నిర్మాత ఎఎం రత్నం బర్త్‌డే సెలబ్రేషన్స్




పవర్‌స్టార్ పవన్ కల్యాణ్‌తో ఖుషి వంటి బ్లాక్‌బస్టర్ మూవీతోపాటు ఆతర్వాత బంగారం మూవీ ని నిర్మించి మంచి పేరు సొంతం చేసుకున్న సీనియర్ నిర్మాత ఎఎం రత్నం ..ఇపుడు కొంత గ్యాప్ తర్వాత పవన్ కల్యాణ్ తో హరిహరవీరమల్లు చిత్రాన్ని నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈచిత్రానికి క్రిష్ జాగరమూడి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. తాజాగా ఎఎం రత్నం పుట్టిన రోజు సందర్భంగా ముంబైలోని ఎన్‌డి స్టూడియోస్ లో ఆయన బర్త్‌డే ను గ్రాండ్‌గా నిర్వహించారు యూనిట్ సభ్యులు. ఈ వేడుకల్లో డైరెక్టర్ క్రిష్‌తోపాటు కీలకపాత్ర చేస్తున్న టాలీవుడ్ నటుడు బాబీడియోల్‌తోపాటు పలువురు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు ఇపుడు వైరల్ అవుతున్నాయి.

## ఇండియాలో పాక్‌మూవీ రిలీజ్ డేట్

పాకిస్థాన్‌కు చెందిన తాజా చిత్రం జాయ్‌ల్యాండ్.. విమర్శకుల ప్రశంసలు సైతం అందుకుంది.. ఇపుడు ఇతర దేశాల్లో థియేటర్లలో విడుదలకు రెడీ అయ్యింది.. నయీమ్ సాదిక్ దర్శకత్వంలో వహించారు. ఈచిత్రాన్ని ఆస్కార్ అవార్డుల కోసం పాక్ తరపున అధికార ప్రవేశంగా పంపటం జరిగింది.. అయితే తుది నామినేషన్లలో స్థానం సంపాదించటంలో విఫలమైంది. .ఈచిత్రాన్ని ప్రముఖ మల్టీప్లెక్స్ చైన్ పివిఆర్ సినిమాస్ భారత దేశంలో రిలీజ్ చేయనుంది. దీంతోపాటు 6 ఇతర దేశాల్లో వేర్వేరు తేదీల్లో విడుదల చేయనుంది.. కాగా ఇండియాలో ఈచిత్రాన్ని మార్చి 10న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. విడుదలకు సంబంధించి మరిన్ని వివరాలను వెల్లడించనున్నారు. అబ్దుల్లా సిద్ధికీ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలో ఆలీ జునేజో, రస్తీ ఫరూక్, ఆలీనా ఖాన్, సర్వత్ గిలానీ , సల్మాన్ ఫిర్జాదా కీలకపాత్రల్లో నటించారు.




## హీరో అశోక్ గల్లా కొత్త చిత్రం ప్రారంభం

'శ్రీ హీరో' చిత్రంతో సినీఅరంగేట్రం చేసిన సూపర్‌స్టార్ మహేష్‌బాబు మేనల్లుడు, సూపర్‌స్టార్ కృష్ణ మనుమడు యంగ్ హీరో అశోక్ గల్లా తన రెండో ప్రాజెక్టు అశోక్ గల్లా2 తో రాబోతున్నారు. క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్‌వర్మ ఈచిత్రానికి కథ అందించారు. అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నారు..లలితాంబిక ప్రొడక్షన్స్ నెంబర్1గా ఎన్నారై (ఫిలిం డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. కె.సాగర్ సహనిర్మాతగా , నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. కమర్షి యల్ ఎంటర్ టైనర్‌గా రాబో తోంది.. ఆదివారం ఈచిత్రం గ్రాండ్ గా లాంచ్ అయ్యింది.. తొలి సన్ని వేశానికి వెంకటేష్ క్లాప్ ఇచ్చారు. నమ్రతా శిరోద్కర్ కెమెరా స్విచ్చాన్ చేశారు. బోయపాటి శ్రీను గౌరవ దర్శకత్వం వహించారు. మిర్యాల రవీందర్‌రెడ్డి, సాహు గారపాటి స్క్రిప్టును అందించారు. ఆదిశేషగిరిరావు, బివిఎస్ రవి, గల్లా జయదేవ్ తదితరులు పాల్గొన్నారు. బుర్రాసాయిమాధవ్ డైలాగులు అందిస్తున్నారు.








## 'సిరిమల్లెపువ్వా' ప్రీరిలీజ్ ఈవెంట్

ప్రజలను దోచుకోవటం కాదు. ప్రజలను కాపాడుకునే నాయుడిగా, గెలవాలని నిలవాలని తపించే ఓ నిస్వార్థ నాయకుడి రాజకీయ జీవన ప్రవాసంలోకి, ఆయన కొడుకు హృదయంలోకి అడుగు పెట్టిన ఓఆడవి మళ్లి జీవితంలోకి మరోక దుష్టరాజకీయ నాయకుడి చెరను ఛేధించుకుని ఆయన కబంధ హస్తాల నుంచి బయటపడి ఓ స్వచ్ఛమైన సిరిమల్లెలా ఎలా విరిసి వికసించిందనే అంశాలతో, గిరిజన నేపథ్యంలో సాగిన చిత్రం సిరిమల్లె పువ్వా.. షకీరా మూవీస్ పతాకంపై శ్రీకర్ కృష్ణ, శ్రావణి నిక్కీ, అజయ్ ఘోష్, జయనాయుడు, అమ్మ రమేష్, షఫీ క్వాద్రి నటీనటులుగా గౌతమ్ మైలవరం దర్శకత్వంలోకౌసర్ జహాన్ నిర్మించారు.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని ఫిబ్రవరి 10న విడుదలకు సిద్ధమైంది. ఈనేపథ్యంలోప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఫిలిం ఛాంబర్‌లో సినీపెద్దల సమక్షంలోగ్రాండ్‌గా జరిగింది..ప్రముఖ దర్శకుడు చంద్ర



మహేష్, డైరెక్టర్ సముద్ర, ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ తుమ్మల ప్రసన్నకుమార్ ఈచిత్రంలోని పాటలను, టీజర్‌ను విడుదల చేశారు. ఇంకా మాణిక్, నిర్మాత పద్మిని నాగులపల్లి, నైజాం డిస్ట్రిబ్యూటర్ రాజేంద్రతోపాటు తెలంగాణ, ఎపి నుంచి వచ్చిన పలువురు డిస్ట్రిబ్యూటర్లు, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. చిత్ర నిర్మాత కౌశర్ జహాన్ మాట్లాడుతూ, దర్శకుడు గౌతమ్ ఈసినిమా ద్వారా సమాజానికి మంచి మెసేజ్ ఇవ్వాలనే ఆలోచనతో, ఆశయంతో వచ్చి నాకు స్టోరీ చెప్పారని, కథ నచ్చటంతో ఓకే చేశామన్నారు. మంచి కథతో ఈనెల 10న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందని, అందరూ ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో హీో శ్రీకర్ కృష్ణ, హీరోయిన్ నిక్కీ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## యుఎస్‌లో భారీవసూళ్లతో రికార్డు

బాలీవుడ్ స్టార్ హీరోషారూఖ్ ఖాన్ హీరోగా సిద్ధార్థ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కిన స్పై యాక్షన్ థ్రిల్లర్ పఠాన్.. స్టార్ హీరోయిన్ దీపికా పడుకొనే హీరో యిన్‌గా నటించింది. ఈ చిత్రంలో జాన్‌అబ్రహం కీలకపాత్రలో నటించారు. తాజా సమాచార ప్రకా రం.. యుఎస్‌లో అత్యధిక వసూళ్లను రాబట్టిన హిందీ మూవీగా పఠాన్ నిలి చింది., ఈచిత్రం 11 రోజుల్లో 13 మిలియన్ డాలర్లకు పైగా వసూళ్లను రాబట్టి సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.. ఇప్పటికే ఈ చిత్రం అమీర్‌ఖాన్ దంగల్ రికార్డును క్రాస్ చేయటం జరిగింది.. ఈచిత్రం యూకే, యుఎస్‌ఎ, ఆస్ట్రే లియా వంటి దేశాల్లో భారీ వసూళ్లను రాబడు తోంది. లాంగ్ రన్‌లో ఈచిత్రం మరిన్ని రికా ర్డులు నెలకొల్పే అవకాశం ఉందని తెలుస్తోంది. సల్మాన్ ఖాన్ అతిది పాత్రలోనటించారు. ఈచిత్రంలో డింపుల్ కపాడియా, అశుతోష్ రాణా తదితరులు కీలకపాత్రల్లో కన్పిస్తారు. విశాల్, శేఖర్ సంగీతం సమకూర్చిన సంగతి తెలిసిందే.



## 'రౌడీ' హీరోతో స్టార్ డైరెక్టర్...

విజయ్ దేవరకొండ తాజా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన లైగర్ మూవీ ద్వారా ప్రేక్షకులముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.. అనన్య పాండే ఈచిత్రంలో హీరోయిన్‌గా నటించింది.. కాగా విజయ్ దేవర కొండ తాజాగా యువ దర్శకుడు శివ నిర్వాణ దర్శ కత్వంలో ఖుషి మూవీ చేస్తున్నారు. స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ఈచిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది .మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది.. అతి త్వరలో తదుపరి షెడ్యూల్ జరుపుకోనుంది.. తాజాగా మ్యూజిక్‌సిట్టింగ్స్‌లో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా విజయ్ దేవర కొండ, దర్శకుడు శివ నిర్వాణ, మ్యూజిక్ డైరెక్టర్ అబ్దుల్ వాహబ్‌తో కలిసి ఓ పిక్ దిగారు.. సోషల్‌మీడియాలో ఇది వైరల్ అవుతోంది.. ఆకట్టుకునే కథ, కథనాలతో మంచి రొమాంటిక్ , లవ్, ఎమోషనల్ ఎంటర్ టైనర్‌గా ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.






## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా 'మాచర్ల నియోజకవర్గం'

టాలీవుడ్ హీరో నితిన్ హీరోగా, డైరెక్టర్ రాజశేఖరరెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన పొలిటికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మాచర్ల నియోజకవర్గం.. ఈచిత్రం థియేటర్లలో విడుదలై ప్రేక్షకలను, అభిమానులను ఆకట్టుకుంది.. శ్రేష్ట్ మూవీస్ పతాకంపై సుధాకర్‌రెడ్డి ,నిఖితరెడ్డి సంయుక్తంగా నిర్మించిన ఈచిత్రంలో కృతిశెట్టి,కేథరిన్‌థ్రెస్సా లేడీ లీడ్ రోల్స్‌లో నటించారు. తాజాగా ఈచిత్రం వరల్డ్ టెలివిజనన ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమైంది.. త్వరలో ఈచిత్రం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా జీ తెలుగులో ప్రసారం కానుంది. ఈచిత్రంలో సముద్రఖని, రాజేంద్రప్రసాద్, మురళిశర్మ, వెన్నెల కిషోర్, ఇంద్రజ, యాంకర్ శ్యామల నటించారు.. మహతి స్వరసాగర్ సంగీతం అందించారు.

# వృథాతో అలంకరణ..

బిర్యానీ, రకరకాల స్వీట్లను ఇప్పుడు చిన్నచిన్న కుండల్లోనూ విక్రయిస్తున్నారు. ఇటువంటివి డోర్ డెలివరీ తెప్పించుకున్నప్పుడు ఇంట్లో వృథాగా పేరుకుంటున్నాయి అనుకోవద్దు. గృహాలంకరణలో వీటిని వినియోగించి చూడండి. గదిగదికీ కొత్త అందాన్ని తెచ్చినవాళ్లవుతారు.



ఒకే పరిమాణం ఉన్న కుండలను ఎంపిక చేసి లేత లేదా ముదురు రంగు పెయింటింగ్ వేసి ఆరనివ్వాలి. వీటిలో మట్టి నింపి ఇండోర్, కాక్టస్ వంటి మొక్కలనుంచాలి. ఆ తర్వాత వీటిని క్రాస్‌గా వచ్చేలా రంగురంగుల దారాలు కలిపిన తాడుకు కట్టాలి. ఇప్పుడీ తాడును బాల్కనీ లేదా వరండాలో గోడకు ఓ మూలగా తగిలిస్తే చాలు.



**ఆర్చ్‌లా...** వెడల్పు తక్కువగా, పొడవెక్కువగా ఉన్నచెక్కపై ఆర్చ్‌లా వచ్చేట్లు మూడు చోట్ల రంధ్రాలు చేసిన పొడవైన గొట్టాన్ని వంచి అతికేలా ఏర్పాటు చేయాలి. కుండల్లో మట్టి నింపి ఒకే రకమైన లేదా రెండుమూడు రకాల్లో ఇండోర్ మొక్కలను నాటాలి. వీటిని ఉట్టి తాడు లాంటి దాంట్లో ఉంచి ఆర్చ్‌కు చేసిన రంధ్రాల్లోంచి వరుసగా వచ్చేలా కిందకు వేలాడేలా కట్టాలి. అలాగే కింద ఉన్న చెక్కపైన కూడా ఒక కుండను ఉంచి చుట్టూ అందమైన గులక రాళ్లను సర్దితే చాలు. దీన్ని ఏ గదిలో ఉంచినా అందంగా అనిపిస్తుంది. మొక్కల వల్ల గదుల్లో గాలి శుభ్రపడి ఆరోగ్యాన్ని అందిస్తాయి.



**పెయింటింగ్‌తో..** రెండు మూడు కండలకు ఆకుపచ్చ, నీలం, ఎరుపు వంటి ముదురు వర్ణాల్లో పెయింటింగ్ వేసి ఆరనివ్వాలి. ఆ తర్వాత ప్రతి కుండపై లేత వర్ణాల పెయింట్‌తో చిన్న చిన్న ముగ్గులు లేదా పూల డిజైన్ వేసి ఆరబెట్టాలి. వీటిలో మట్టి నింపి తలా ఒకదాంట్లో మొక్క లుంచి చూడండి. వీటిని భోజనబల్లపై ఉంచినా చాలు. ❑

# ఫొటో దిగిన క్షణాల్లో ప్రింట్ కూడా..

మనం ఏదైనా ఫంక్షన్‌కో.. శుభకార్యానికో.. వెళతాం. అక్కడ మన స్నేహితులతో, బంధువులతో ఫొటో దిగి.. క్షణాల్లో ప్రింట్ కూడా చేతికి వస్తే ఆశ్చర్యమే కదా..! ఫొటో ప్రింటింగ్‌కు మెషీన్ లెర్నింగ్ సాంకేతికత జోడించి క్షణాల్లో ప్రింట్ తీసుకునే ఇలాంటి సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు 'పీపుల్ ఆఫ్ ప్రింట్స్' వ్యవస్థాపకురాలు నేహా షా. ఫొటోలను సృజనాత్మకంగా, వివిధ రూపాల్లో ప్రింట్ తీయడంతో పాటు గోడలకు డ్యామేజ్ కాకుండా వాటిని అంటించేందుకు వివిధ రకాల మ్యాగ్నెటిక్ ఉత్పత్తులను కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో తన బిజినెస్ జర్నీ గురించి తెలుసుకుందాం...



నేను పుట్టింది ముంబయిలోనే అయినప్పటికీ.. పెరిగిందంతా హైదరాబాద్‌లోనే. నగరంలోని సెయింట్ ఫ్రాన్సిస్ కళాశాల నుంచి డిగ్రీ పూర్తి చేశాక. నేషనల్ లా స్కూల్‌లో న్యాయవిద్య పూర్తి చేశా. లా చదువుతున్నా ఎప్పటికైనా వ్యాపారవేత్తగా మారాలనే ఆలోచన ఉండేది. అందుకే వ్యాపార నైపుణ్యాలు పెంచుకునేందుకు ఐఎస్‌బితో పాటు బెంగళూరులోని ఐఐఎం నుంచి అంత్రప్రెన్యూర్‌షిప్ కోర్సు చేశా. చదువు ముగిసిన తర్వాత కొన్నాళ్లు పని చేయాలనుకున్నా. కానీ నాన్న ఉద్యోగం వద్దని, ఏదైనా సొంతంగా అంకుర సంస్థ ప్రారంభించాలని సూచించారు. ఆయన మాటలతో నేను మరో మార్గం ఎంచుకోవాల్సి వచ్చింది. ఈ క్రమంలో మధ్యలో ఓ కంపెనీలో ఉద్యోగంలో చేరినా.. నా ఆలోచనలన్నీ వ్యాపారం వైపే ఉండటంతో 9 నెలల్లోనే ఉద్యోగానికి రాజీనామా చేశా.

**అలా మొదలైంది....** ఈ క్రమంలో ఎక్కువ ఖర్చుతో, ఏదైనా వినూత్నంగా ఉండే వ్యాపారం ప్రారంభించాలనుకున్నా. 2009లో హైదరాబాద్‌లో పిల్లలకు సమ్మర్ క్యాంపుల నిర్వహణ చేపట్టా. నగర వ్యాప్తంగా 25 కేంద్రాలు నడిపాను. అయితే ఈ విషయాలపై అంతగా అనుభవం లేకపోవడంతో.. ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలో తెలియక ఇబ్బందిపడ్డా. రెండేళ్లపాటు నిర్వహించి తర్వాత విరమించుకున్నా. అనంతరం కార్పొరేట్ గిఫ్టింగ్ వ్యాపారం ప్రారంభించాను. ఈ క్రమంలో కొన్ని ఈవెంట్స్‌కు వెళ్లినప్పుడు అక్కడ కొంతమంది ఫొటోలు తీసుకుని, వెంటనే వాటి ప్రింట్ కూడా కావాలనుకోవడం గమనించాను. ఈ నేపథ్యంలో ఫొటో తీసిన క్షణాల్లోనే ప్రింట్ తీసుకునే సౌకర్యం ఉంటే బాగుంటుంది కదా.. అనే ఆలోచన వచ్చింది. ప్రస్తుతం మొబైల్ ఫోన్లలో మంచి నాణ్యతతో కూడిన కెమెరా ఉంటోంది. అలాగే పిల్లల నుంచి వృద్ధుల వరకు వాట్సాప్ వినియోగం తెలుసు. ఫోన్‌లో ఫొటో తీసుకుని.. దాన్ని వాట్సాప్ చేస్తే చాలు.. ప్రింట్ అయ్యేలా సాంకేతికత రూపొందించాలనుకున్నా. ఈ క్రమంలో కొంతమంది ఫ్రెండ్స్‌తో కలిసి, మెషీన్ లెర్నింగ్ సాంకేతికతను ఉపయోగించి.. సాధారణ ప్రింటర్‌నే స్మార్ట్ ప్రింటర్‌గా రూపొందించాం. దీని సాయంతో ఫోన్‌లో తీసుకున్న ఫొటోను నేరుగా.. నిర్దేశిత నంబరుకు వాట్సాప్ చేస్తే చాలు ప్రింటర్ నుంచి ప్రింట్ వస్తుంది. ప్రత్యేకంగా ఒక వ్యక్తిని కేటాయించి ప్రింట్ చేయించాల్సిన అవసరం ఉండదు. అలాగే దీనికోసం ఎలాంటి యాప్స్ ఇన్‌స్టాల్ చేసుకోవాల్సిన అవసరం లేదు. ఇన్‌స్టాగ్రాం, ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేసే ఫొటోలు సైతం క్షణాల్లోనే ప్రింట్ తీసుకోవచ్చు.




**వివిధ నగరాల్లో......** పార్టీలు, ఫంక్షన్లు.. ఇలా వివిధ సందర్భాలలో వాటిని నిర్వహించే వ్యక్తులు మమ్మల్ని సంప్రదించినప్పుడు ఈ పిఒపి ప్రింటర్‌ని ఆ వేదికగా ఏర్పాటుచేస్తాం. ఉపయోగించే సమయాన్ని బట్టి ఛార్జీలు వర్తిస్తాయి. ఒకవేళ వినియోగదారుల వద్ద సాధారణ ప్రింటర్ ఉన్నా దానికి మా టెక్నాలజీని అనుసంధానించి వాట్సాప్ సహాయంతో ఫొటోలు ప్రింట్ చేసుకునేలా కూడా పిఒపి సాంకేతికతను అభివృద్ధి చేశాం. కరోనా సమయంలో కొన్నాళ్లు ఇబ్బందులు ఎదుర్కొన్నా.. ప్రస్తుతం దేశంలోని వివిధ నగరాల్లో జరిగే ఈవెంట్స్ నుంచి పిలుపు అందుకుంటున్నాం. పెళ్లిళ్లలో ఫొటోగ్రఫీ కోసం లక్షల కొద్దీ డబ్బు ఖర్చు పెట్టలేని వారికి మా పిఒపి టెక్నాలజీ చక్కటి ప్రత్యామ్నాయం అని చెప్తా.

**ప్రింట్లు ఎందుకన్నారు?** తొలుత వీహబ్‌లో కొంతకాలం ఇంక్యుబేట్ అయ్యాక సికింద్రాబాద్‌లో కార్యాలయం ప్రారంభించా. మొదట్లో ఆర్థిక వనరుల సమీకరణకు చాలా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తూ ముందుకు వెళ్లాను. ప్రస్తుతం నలుగురం కలిసి పని చేస్తున్నాం. నెలకు సుమారు 500 ఆర్డర్ల వరకు వస్తున్నాయి. వ్యాపారం ప్రారంభించిన మొదట్లో ఫొటో ప్రింటింగ్ అనేసరికి ఈ రోజుల్లో ప్రింట్లు ఎవరు తీసుకుంటారనే మాటలు వినిపించాయి. కానీ వివిధ ఈవెంట్లలో పాల్గొన్నప్పుడు వందల సంఖ్యలో ఫొటోలు తీసుకునేవారు. అప్పటికప్పుడు ఇచ్చిన ప్రింట్స్ చూసుకుని మురిసిపోయేవారు.

**అవే మా ప్రత్యేకతలు....** ప్రస్తుతం మా పిఒపి సాంకేతికత సహాయంతో ఫొటోలను మినీ కార్డులు, పోస్ట్ కార్డులు, క్యాలెండర్లు, కాన్వాస్ ఫొటోల రూపంలో ప్రింట్ తీస్తున్నాం. అలాగే వినియోగదారుల అభిరుచికి తగ్గట్టుగా ఫొటోలను వివిధ డిజైన్లలో కస్టమైజ్ చేసిస్తాం. వీటితో అలాగే వినియోగదారుల అభిరుచికి తగ్గట్టుగా ఫొటోలను వివిధ రకాల మ్యాగ్నెటిక్ ఉత్పత్తులను కూడా అందుబాటులోకి తీసుకొచ్చాము. వీటిని ఉపయోగించడం ద్వారా గోడలకు మేకులు కొట్టాల్సిన అవసరం ఉండదు. ఫలితంగా గోడలు పాడవకుండా ఉంటాయి. భవిష్యత్తులో పిఒపి సాంకేతికతను మరింత విస్తరించాలని ఆశిస్తున్నాం. ❑

# మోచిప్పల నలుపు



మృదువుగా కనిపించే చేతుల వెనుక మోచేయి కూడా అదే రంగులో ఉంటేనే చూడటానికి బాగుంటుంది. అలాకాక నల్లగా ఉంటే కాస్త ఎబ్బెట్టుగా అనిపిస్తుంది. మోచిప్పల నలుపు డ్రస్ అందాన్ని తగ్గిస్తుంది. దీన్ని తగ్గించే కొన్ని చిట్కాలివి...

**కారణాలు :** చర్మంలోని మృతకణాలు ఒక్కచోట చేరిపోవడం, హైపర్ పిగ్మెంటేషన్ లేదా సూర్యకిరణాల ప్రభావం వల్ల కూడా అక్కడి చర్మం నలుపుగా మారుతుంది. కుటుంబనియంత్రణ మాత్రం వినియోగం, గర్భం దాల్చడం లేదా సొరియాసిస్ వంటి చర్మవ్యాధుల వల్ల ఈ సమస్య ఎదురవుతుంది. దీన్ని సహజసిద్ధమైన వాటితోనే పోగొట్టొచ్చు.

**కలబంద గుజ్జుతో..** రోజుకి రెండు సార్లు తాజాగా తీసిన కలబంద గుజ్జును లేపనంలా రాసి అరనివ్వాలి. 20 నిమిషాల తర్వాత చన్నీటితో శుభ్రం చేస్తే చాలు. క్రమేపీ నలుపు తగ్గుతుంది. చర్మాన్ని మెరిసేలా చేసే గుణాలున్న వంటసోడాను చెంచాడు తీసుకుని అందులో కొంచెం నీటిని కలిపి, ఈ మిశ్రమాన్ని నలుపు ఉన్నచోట రాసి పావుగంట తర్వాత కడిగితే చాలు. ఆ నలుపుపోతుంది. ❑

# కథలు చెబుతున్నారా ?



ఒకప్పుడు పిల్లలకి తినిపించాలన్నా, నిద్ర పుచ్చాలన్నా, అలక తీర్చాలన్నా అమ్మలు బయటకు తీసే అస్త్రమిదే. ఇంకా.. అమ్మమ్మ, తాతయ్యలుంటే వాళ్లతో బోలెడు కబుర్లు చెప్పేస్తుంటారు. ఇవన్నీ ఒకప్పటివని తీసి పారేయకండి. వాళ్ల మానసిక పరిణతిపై ప్రభావం చూపే గొప్ప మార్గాలంటున్నారు నిపుణులు.

చిన్నారుల్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలంటే వాళ్లకి ఊహ తెలిసిన ప్పటి నుంచి చక్కటి నీతి కథలు చెబుతుండాలి. అవి ఆలోచింప జేయడంతోపాటు ఆచరించాలన్న ప్రేరణనూ కలిగిస్తాయి. ▸ స్కూల్లో ఎవరు నీ స్నేహితులు? ఏ టీచర్ అంటే ఇష్టం? ఎందుకిష్టం? ఫలానా కథ/సినిమా ఎందుకు నచ్చింది - ఇలా సిసింద్రీల ఆసక్తుఉ, అభిరుచులు గురించిన ప్రశ్నలు అడగాలి. ఇది వాళ్లలో ఉత్సాహాన్ని నింపడంతోపాటు లోతుగా ఆలోచించే తీరును అలవాటు చేస్తుంది. ▸ కొత్త విషయాలను విన్నప్పుడు చిన్ని బుర్రల్లో సందేహాలు సహజమే! అలాంటప్పుడు విసుక్కోకుండా జవాబులు చెప్పండి. అప్పుడే వాళ్ల ఊహాశక్తి విస్తృతమవుతుంది. ప్రశ్నించే తీరూ అలవాటవుతుంది. పిల్లలకు ఊహాశక్తి ఎక్కువ. వాళ్లు చంద్రమండలంలో స్కిప్పింగ్ ఆడగలరు. పాతాళంలో హెలికాప్టర్ నడపగలరు. మీతో పంచుకుంటుంటే వినండి. చిన్నచూపు చూడకండి. దేన్నైనా పంచుకునే మనస్తత్వం అలవాటయ్యేది ఇక్కడే. ▸ పిల్లల ముందు బంధుమిత్రులను విమ ర్శించడం, చులకన చేయడం వద్దు. వాళ్లూ అదే తీరు అలవాటు చేసుకుంటారు. చిన్న చిన్న సమస్యలు చెప్పి.. అయితే ఏం చేస్తావని అడగండి. వాళ్ల మేధస్సు, ఆలోచనా పరిధి పెరుగుతాయి. ❑

# పోహారోటీ

అటుకులు, జొన్నపిండి పోహారోటీ - ఆమ్లెట్ రోల్స్



తయారీ రోటీ, ఆమ్లెట్ తిని బోర్ కొట్టింది! ఇలా వెరైటీగా అటుకులు, జొన్నపిండితో రొట్టె చేసుకుని.. ఆమ్లెట్ రోల్స్ చేసుకుని తింటే టేస్ట్‌అదిరిపోద్ది.

**పోహా రోటీ-ఆమ్లెట్ రోల్స్.....** కావలసినవి: గుడ్లు-3, అటుకులు- 2 కప్పులు. జొన్నపిండి-పావు కప్పు, నెయ్యి-టేబుల్ స్పూన్, గోరువెచ్చని నీళ్లు-సరిపడా, ఉప్పు-తగినంత, నూనె-సరిపడా.

**తయారీ....** ముందుగా అటుకులు మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. ▸ జొన్నపిండి, ఉప్పు, నెయ్యి వేసుకుని, గోరువెచ్చని నీళ్లను కొద్దికొద్దిగా కలుపుకుంటూ.. ముద్దలా చేసుకోవాలి. ▸ 15 నిమిషాల పాటు పక్కన పెట్టుకుని, తర్వాత చిన్న చిన్న ఉండలుగా చేసుకోవాలి. ▸ ఆ ఉండలను చపాతీల్లా ఒత్తుకోవాలి. ▸పాన్‌పై సరిపడా నూనె వేసుకుని ఇరువైపులా దోరగా వేయించుకోవాలి. ▸ఒకవైపు ఆమ్లెట్ వేసుకుని.. సర్వ్‌చేసుకునే ముందు. నచ్చిన మసాలా క్రీతో రోల్స్ చేసుకుంటే రుచిగా ఉంటాయి. ❑

# ఓట్స్‌తో బరువు తగ్గండి !



**కావలసినవి పదార్థాలు :**
ఓట్స్: 4/4 కప్పులు , చియా సీడ్స్: 1 టేబుల్ స్పూను, వెన్న తీసిన పాలు: 1/2 కప్పులు, పెరుగు/గ్రీక్ యోగర్ట్ : 2 టేబుల్ స్పూన్లు , తేనె : 1 టేబుల్ స్పూను , తురిమిన క్యారట్ : 1/2 కప్పులు, దాల్చిన చెక్క పొడి : 1/4 కప్పులు, ఎండు ద్రాక్ష : 1 టేబుల్ స్పూను , వాల్‌నట్స్ : 1 టేబుల్ స్పూను.

**తయారీ విధానం :** ఒక గ్లాస్ జార్‌లో ఓట్స్, చియా సీడ్స్ వేయాలి. అందులో పాలు, పెరుగు, తేనె, దాల్చిన చెక్క పొడి వేసి, తురిమిన క్యారట్ వేయాలి. చివరగా ఎండు ద్రాక్ష, వాల్‌నట్స్‌తో గార్నిష్ చేయాలి. ఈ గ్లాస్ జార్‌ను రాత్రంతా ఫ్రిజ్‌లో ఉం చితే ఉదయాన్నే హెల్దీ మరియు టేస్టీ బ్రేక్‌ఫాస్ట్ రెడీ..!

ఇందులోని దాల్చిన చెక్క బదులు చాకో చిప్స్‌నీ, ఎండు ద్రాక్ష, వాల్ నట్స్ బదులు బాదం,పిలస్తాలనీ, క్యారట్‌కి బదులుగా అరటి పండునీ చేరిస్తే మరో ఓవర్ నైట్ ఓట్స్ రెసిపీ సిద్ధం..

**ఓవర్ నైట్ ఓట్స్ ప్రత్యేకత ...**
● ఎన్నో పోషక విలువలతో పాటు ఓట్స్ ఫైబర్‌లను అధికంగా కలిగి ఉంటుంది. వీటిలోని ప్రొటీన్లు శక్తికీ, ఫైబర్‌లు మెటబాలిజం మెరుగు పరచడానికి సహాయ పడతాయి. ● చియా సీడ్స్‌లోని ఒమేగా ఫ్యాటీ ఆమ్లాలు అధిక బరువును తగ్గిస్తాయి. ● పాలు ఎముకలను దృఢంగా ఉంచుతాయి, ● పెరుగు శరీరానికి కావలసిన ప్రొటీన్లు, కాల్షియం అందించడంతో పాటు, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ● తేనె, ఐరన్ కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి ఆవశ్యక ఖనిజాలనూ కలిగి ఉంటుంది,బ్రేక్‌ఫాస్ట్‌లో మంచి పోషకాలను తీసుకోవడం వల్ల రోజంతా ఉత్సాహంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాకుండా సీజనల్‌గా దొరికే పండ్లను, డ్రైఫ్రూట్స్‌ను ఇందులో చేర్చడం వల్ల అద్భుతమైన లాభాలు పొందవచ్చు. ❑

## చెలి చిట్కా

బల్లపై పడిన క్యాండిల్ మైనం తొలగాలా? అయితే ఇలా చేసి చూడండి. అది పడిన చోట పేపర్ వేసి దానిపై ఐరన్ బాక్స్‌తో వేడయ్యాక కొద్దిగా రుద్దండి. మైనమంతా కరిగి కాగితానికి అతుక్కుంటుంది. ❑



# శివతాండవమంటే..



యావత్ విశ్వానికి లయకారకుడు పరమేశ్వరుడు. శివ అంటే సంతోషం లేదా శుభకరం. ఓం, శివ అనే పదాలకు అర్థం ఒకటే. మాండుక్య ఉపనిషత్‌లో శాంతమ్ శివమ్ అద్వైతం అని ఉంది. దేశంలో శివారాధన వేల సంవత్సరాలుగా పరంపరంగా కొనసాగుతోంది. శివుడిని లింగ రూపంలో ఎక్కువగా చూస్తుంటాం. శైవ సంప్రదాయంలో శివునికి 25 కంటే ఎక్కువ రూపాలు ఉన్నాయని తెలుస్తోంది. పరమేశ్వరుడు ఎర్రటి శిరోజాలతో హిమాద్రిపై చేసే నృత్యమే శివతాండవం. శివుని దమరుకం నుంచి వెలువడ్డ శబ్దాలే భాషగా మారిందంటుది సనాతనధర్మం. శివతాండవంలో ఉదయించే సూర్యుడు, సముద్రపు ఘోష, గ్రహాల భ్రమణం, పళయకాల ఉరుములు, మెరుపుల ధ్వనులుంటాయి.



ఆయనకున్న నాలుగు చేతులు నాలుగు దిక్కులను సూచిస్తాయి. భగవంతుడు సర్వాంతర్యామి. భగవంతుని చేతులలో ఒక దానిలో డమరుకం ఉంటుంది. దీని ద్వారా నాదం వలువడుతుంది. అందుకే తత్వశాస్త్రంలో ఉమాపతిని నాద బ్రహ్మణ అంటారు. మరోచేయి అర్ధచంద్రముద్రలో కనిపిస్తూ జ్వలించే అగ్నిని కలిగివుంటుంది. అగ్ని అన్నింటిని దహించివేస్తుంది. మరోచేయి అభయ ముద్రలో ఉంటుంది. సమస్త ప్రాణికోటికి అభయాన్నిస్తుంది. మరో చేయి స్వామి పాదాలను సూచిస్తుంది. ఆయన చరణాలను నమ్ముకుంటే చాలు రక్షణ లభిస్తుంది. శివతాండవం లోక సంక్షేమాన్ని కోరి చేసే నాట్యం. కాల్పనిక మాయలో ఉన్న మన జీవితాలను విముక్తి చేస్తుంది. ఆ నృత్యంతో అంధకారంతోపాటు లోక కంటక శక్తులు నశిస్తాయి. ప్రాణులు జ్ఞానశుద్ధి సాధించాలంటే చుట్టూ ఉన్న అజ్ఞానం నశిం చాలి. అందుకే ఆ పరమేశ్వరు ని తాండవం తో చీకట్లు తొలగి పోతాయి.

ఆధ్యాత్మికం

# వంటగ్యాస్‌తో జాగ్రత్తలు



▸గ్యాస్ స్టవ్ వద్ద కిరోసిన్, కట్టెలపొయ్యి కిరోసిన్ స్టౌ పెట్రోలు వగైరా ఇంధనాలు పెట్టకూడదు. ▸స్టవ్ రెండున్నర అడుగుల ఎత్తయిన బల్లపైకాని, రాతితో కట్టిన అరుగుపైగాని పెట్టాలి. స్టౌవ్ పెట్టుకొనే స్టాండుతో సహా ఉపయోగించడం మంచిది. సిలిండర్‌ని స్టౌ వున్న బల్లకింద కాకుండా పక్కగా రెండు అడుగుల దూరంలో ఉంచడం మంచిది. అగ్గిపుల్ల కాల్చి పారేసేటప్పుడు మంట ఏర్పడే ప్రమాదం ఉంది కాబట్టి సిలిండర్ని ఎప్పుడూ నిలబెట్టి ఉంచాలి పడుకోబెట్టడం పక్కకు వొరిగించటం చేయరాదు. ▸ చాలామంది రెగ్యురేటర్ స్విచ్ వదిలి స్టౌవ్‌నే, కట్టేస్తారు ఇది తప్పు ఎందుచేతనంటే కట్టివేసినంత మాత్రాన గ్యాస్ ఆగదు రెగ్యులేటర్ కూడా కట్టివేయాలి. కొంతమంది స్టౌను అలాగే విడిచి రెగ్యులేటర్ నాబ్ మాత్రం కట్టేస్తారు. ఈ పద్ధతి ప్రమాదకరం. ▸ ఒకవేళ రబ్బరు ట్యూబ్ ఎలుకలు కొరికినా, మెత్తబడినా, లీక్ అయినా మనకు తెలియకుండా గ్యాసు బయటకు వచ్చినప్పుడు అగ్గిపుల్ల గీస్తే గదిలోనున్న గ్యాస్ అంటుకొని మండే ప్రమాదం ఉన్నది. ▸ సిలిండర్ని ఎప్పుడూ మీరే ఊడదీయకూడదు. ఊడదీసినా దొర్లించకూడదు. ఏదైనా లోపం ఉన్నట్లు అనిపిస్తే డీలర్‌కి తెలియ చేయాలి. వారు మెకానిక్‌ను పంపుతారు. ▸ప్రతి మహిళ తప్పకుండా వంటగది దగ్గర ఒక బకెట్‌గాని, ఒక కెజీ నిప్పునార్పే యంత్రంగాని ఉంచుకోవాలి. ▸ స్టౌవ్ వెలిగించేటప్పుడు అగ్గిపుల్లకన్నా లైటర్ వాడకం శ్రేయస్సు. వంటగదిలోకి వెళ్లగానే గ్యాసు వాసన వచ్చినట్లయితే ఎక్కడ లీక్ అవుతున్నదో చూద్దాం అని అగ్గిపుల్ల, లైటర్ వెలిగించకూడదు. లైట్ వేయకూడదు. అలా చేస్తే గ్యాస్ మండే ప్రమాదం ఉంది అందువల్ల వెంటనే డీలరుకు కబురు చేయడం మంచిది. ❑




# ముంబయి ఇండియన్స్ మెంటార్‌గా దిగ్గజ మాజీ పేసర్ ఝులన్‌గోస్వామి

**ముంబయి:** టీమిండియా దిగ్గజబౌలర్ భారత మహిళల క్రికెట్‌జట్టు మాజీ పేసర్ ఝులన్‌గోస్వామి మహిళల ఐపిఎల్‌లో కాలుమోపుతోంది. క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్లనుంచి తప్పుకున్న ఝులన్ వుమన్‌ప్రీమియర్‌లీగ్‌లోముంబయి ఫ్రాంచైజీ మెంటార్‌గా బౌలింగ్‌కోచ్‌గా నియమితురాలయింది. ఫ్రాంచైజీ యాజమాన్యం ఆదివారం అధికారికంగా వెల్లడించింది. ఝులన్‌తోపాటు మరో ముగ్గురిని కూడా కోచింగ్ ఇతరత్రా సిబ్బందిలో చేర్చుకుంది. చార్లెట్ ఎడ్వర్డ్స్‌ను హెడ్‌కోచ్‌గా నియమించింది. భారతజట్టు మాజీ ఆల్‌రౌండర్ దేవిక పల్షికార్‌ను బ్యాటింగ్‌కోచ్‌గాను, మహిళల క్రికెట్‌జట్టు మాజీ మేనేజర్‌తృప్తి భట్టాచార్యను టీమ్‌మేనేజర్‌గా నియమించుకుంది. ఫ్రాంచైజీ యజమాని నీతా అంబాని మాట్లాడుతూ ముంబయి ఇండియన్స్ వమిళల టీమ్ ఛార్లెట్‌నేతృత్వంలోను, ఝులన్ మెంటార్‌గాను దేవిక బ్యాటింగ్ గైడ్‌లైన్స్ ఫాలో అవుతూ తమ పురుషుల టీమ్ లెగసీని కొనసాగిస్తుందని తెలిపారు. 43ఏళ్ల ఛార్లెట్ ఎడ్వర్డ్స్ ఇంగ్లండ్ మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్‌గా రెండుదశాబ్దాలు కొనసాగింది. రిటైర్మెంట్ తర్వాత ఆమె ఇంగ్లండ్, ఆస్ట్రేలియా దేశాల్లో పలుజట్లకు కోచ్‌గా వ్యవహరించారు. 2022లో ఐసిసి హాల్‌ఆఫ్‌ఫేమర్‌గా ఎంపికైన ఎడ్వర్డ్ వమిళల బిగ్‌బాష్‌లీగ్, ది హండ్రెడ్ లీగ్‌ల్లో జట్లకు కోచ్‌గా కూడా పనిచేసారు. ఝులన్‌గోస్వామిపరంగా అంతర్జాతీయ మహిళల క్రికెట్‌లో అత్యధిక వికెట్ల ఘనత ఆమెపేరిట ఉంది. మూడు పార్మాట్లలోకలిపి ఆమె ఖాతాలో 350కిపైగా వికెట్లున్నాయి. గత ఏడాది ఇంగ్లండ్‌సిరీస్ తర్వాత ఝులన్ ఆటకు వీడ్కోలుచెప్పింది.

## టెస్టుప్రారంభానికి ముందే ఆసీస్‌కు వరుస షాకులు!



**నాగ్‌పూర్:** భారత్‌తో టెస్టుప్రారంబానికి ముందు ఆస్ట్రేలియాకు ఎదురుదెబ్బ తగిలింది. పేసర్‌జోష్ హేజిల్‌వుడ్ మొదటిరెండు టెస్టులకు దూరం అయ్యే అవకాశం ఉంది. గతనెలలో సిడ్నీ టెస్టులో బౌలింగ్‌చేస్తుండగా ఆతడి ఎడమకాలికి గాయమైంది. ఆ గాయంనుంచి ఆతడు ఇంకా కోలుకోలేదు. బెంగళూరు శివార్లలోని ఆలూరులో ఆసీస్ ఆటగాళ్లు ప్రాక్టీస్ సెషన్‌లో ఉండగా హేజిల్‌వుడ్‌తన టీమ్‌మేట్స్‌కు సహకరించాడేకానీ ప్రాక్టీస్ సెషన్‌లో చురుకుగా లేడు. దీనితో నాగ్‌పూర్‌లో జరిగే తొలిటెస్టుకు హేజిల్‌వుడ్ దూరం అవుతాడని అంచనా. అదేజరిగితే స్కాట్‌బోలాండ్‌కు తొలి ఓవర్సీస్ టెస్టు ఆడే ఛాన్స్‌వస్తుంది. ఢిల్లీ వేదికగాజరిగే రెండో టెస్టులోనూ హేజిల్‌వుడ్ ఆడటం అనుమానంగానే ఉంది. బోర్డర్ గావస్కర్‌ట్రోఫీ తొలిటెస్టుకు ఇప్పటికే మిచెల్‌స్టార్క్ దూరం అయ్యాడు. ప్రధానపేసర్లు ఇద్దరు లేకుండానే ఆసీస్ తొలిటెస్టులో బరిలోకి దిగుతోంది. ఆల్‌రౌండర్ కేమరాన్‌కూడా తొలిటెస్టు ఆడే అవకాశాలు కనిపించడంలేదు. గాయాలకారణంగా హేజిల్‌వుడ్ గడచిన రెండేళ్లలో నాలుగు టెస్టులు మాత్రమే ఆడాడు. ఏసిరీస్‌లోనూ ఒక్కమ్యాచ్‌కు మించి ఆడలేదు. పెర్త్‌వేదికగా వెస్టిండీస్ మ్యాచ్‌లోకూడా హేజిల్‌వుడ్ ఆ తర్వాత సైడ్ నొప్పికారణంగా మూడు మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. సిడ్నీవేదికగా దక్షిణాఫ్రికాతోజరిగిన టెస్టులో ఆడినా వర్షం కారణంగా ఆటంకం కలిగింది. ఆయినా ఆటెస్టులో హేజిల్‌వుడ్ గాయపడ్డాడు.

# వినోద్‌కాంబ్లీపై భార్య ఫిర్యాదు

### పోలీసులు కేసు నమోదు




**ముంబయి:** సచిన్ బాల్యమిత్రుడు, టీమిండియా మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీపై కేసు నమోదుఅయింది. ఆయన భార్య ఆండ్రియా హెవిట్ ఫార్యదుమేరకు బాంద్రాపోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ రిజిస్టరుచేసారు. కాంబ్లీ మద్యం సేవించి తనను బూతులు తిట్టాడని, కొట్టాడని ఆండ్రియా తన ఫిర్యాదులో పేర్కొంది. ఆమె ఫిర్యాదుమేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు కాంబ్లీని మాత్రం అరెస్టుచేయలేదు. మాజీ క్రికెటర్‌కు నోటీసులు పంపించినపోలీసులు ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డుచేయనున్నారు. బాంద్రాలోని ఇంట్లో కాంబ్లీ ఆండ్రియా దంపతులమధ్య గొడవకాగా వంటగిన్నె హ్యాండిల్‌ను కాంబ్లీ తనమీదకు విసిరాడని, తన తలకు బలమైన గాయం అయిందని ఆండ్రియా ఆరోపించింది. ఆదివారం ఉదయం వినోద్ కాంబ్లీ ఇంటికి వెళ్లిన పోలీసులు సిఆర్‌పిసి 41 ఎ సెక్షన్ కింద నోటీసులు ఇచ్చారు. స్టేట్‌మెంట్ రికార్డు చేసేందుకు పోలీసుల ముందుకురావాలని నోటీసులో వెల్లడించారు. వినోద్‌కాంబ్లీచేసిన దాడిలో ఆండ్రియా గాయపడిందని పోలీసులు ప్రకటించారు. చెడు అలవాట్లకు బానిసగా మారిన కాంబ్లీ చివరకు బిసిసిఐ ఇచ్చే పెన్షన్ మీదే కుటుంబాన్ని నడపాల్సి వచ్చింది. కోచ్‌గా పనిచేయడానికి సిద్ధపడిన కాంబ్లీకి అవకాశాలు కనించలేదు. పరిస్థితులు మారడంతో భార్యతో గొడవపడిన కారణంగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాల్సి వస్తోంది.




# స్లిప్స్ ఫీల్డింగ్‌పైనే టీమ్‌ఫోకస్

### -కోచ్ రాహుల్ ద్రావిడ్

**ముంబయి:** ఆస్ట్రేలియాతో టెస్టుసిరీస్‌కోసం భారత్‌జట్టు పటిష్టం అవుతోంది. విసిఎ మైదానానికి చేరుకున్న టీమ్ ప్రాక్టీస్ ప్రారంభించింది. టీమిండియా హెడ్‌కోచ్‌రాహుల్ ద్రావిడ్ తమ ప్రాక్టీస్ విధానాలు వివరించాడు. తాము ముఖ్యంగా ఫీల్డింగ్‌పై ఫోకస్‌పెట్టామన్నాడు. స్లిప్స్‌లో పీల్డింగ్ క్యాచ్‌లు ప్రాక్టీస్‌చేస్తున్నట్లు తెలిపాడు. కొంతకాలంగా భారత్‌ను ఫీల్డింగ్ ఆందోళన కలిగిస్తోంది. టెస్టుల్లో అయితే స్లిప్స్‌లో ఫీల్డింగ్ అంతగా లేదు. దీనిపై పలువురుమాజీలు కూడా విస్తుపోయే వ్యాఖ్యలుచేసారు. స్లిప్స్‌లో అత్యధిక క్యాచ్‌లు అందుకున్న ద్రావిడ్‌కిందప్రాక్టీస్‌చేస్తూ భారత ఆటగాళ్లు ఇలా స్లిప్స్‌లో ఫెయిలవడం ఏమాత్రం బాగోలేదన్నారు. ఈనేపథ్యంలోనే ఇపుడు భారత్‌జట్టు ఫీల్డింగ్‌పై ఫోకస్‌పెట్టింది. తొలిటెస్టుమ్యాచ్‌కు ముందు భారత జట్టులో స్లిప్స్ ఫీల్డింగ్ విభాగాన్ని బలోపేతంచేయడానికి ప్రయత్నిస్తున్నట్లు ద్రావిడ్ తెలిపాడు. అందరూ మంచి షేప్‌లో ఉన్నారని, టెస్టుటీమ్ అంతా ఒకచోటకు చేరుకోడం చాలా బాగుందని, ఎక్కవగా పరిమిత ఓవర్ల క్రికెట్‌మాత్రమే ఆడామని ద్రవిడ్ చెప్పాడు. కొంతమంది తమ ఆటతీరును మార్చుకోవాల్సి ఉందని దీనికోసం నెట్స్‌లోప్రాక్టీస్ మరింతచేయాలని ఇక్కడి పిచ్‌లు కూడా చాలా బాగున్నట్లు ద్రవిడ్ వివరించాడు. విదర్భ క్రికెట్ అసోసియేషన్‌స్టేడియంలోప్రాక్టీస్‌చేస్తోంది. విసిఎ జంథా స్టేడియంలో గురువారమే భారత్‌ఆస్ట్రేలియా మధ్య తొలిటెస్టు మొదలవుతుంది. ఆటలో ఫీల్డింగ్ కూడా చాలా ముఖ్యంకావడంతోముందు ఆవిభాగంపై దృష్టిసారించారు.

# ఒకే ఓవర్‌లో ఆరు సిక్సర్లు

### పాక్ మంత్రికి చుక్కలు చూపించిన ఇఫ్తికార్

**కరాచి:** పాకిస్థాన్ క్రీడా మంత్రి వాహబ్‌రియాజ్‌కు అదేదేశానికి చెందిన అంతర్జాతీయ ప్లేయర్ ఇఫ్తికార్ అహ్మద్‌చుక్కలుచూపించాడు. పాకిస్థాన్ సూపర్‌లీగ్ 2023 సీజన్ ప్రారంబానికిముందుజరిగిన ఓ ఎగ్జిబిషన్‌మ్యాచ్‌లో వాహబ్‌రియాజ్‌బౌలింగ్‌లో ఇఫ్తికార్




వరుసగా ఆరుబంతుల్లో ఆరు సిక్సర్లు బాదేశాడు. క్వెట్టా గ్లాడియేటర్స్ తరపునన ఆడిన ఇఫిఇకార్ 50 బంతుల్లో 94 నాటౌట్‌గా నిలిచాడు. పెషావర్ జల్మీ తరపున ఆడిన వహబ్ రియాజ్‌పై నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడ్డాడు. దీనితో ఇఫ్తికార్‌ప్రాతినిధ్యం వహించిన క్వెట్టా గ్లాడియేటర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 184 పరుగులుచేసింది. అర్థసెంచరీపూర్తి చేసేందుకు 42 బంతులు తీసుకున్న ఇఫ్తికార్ ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో 36 పరుగులు తీసి 94 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఇఫ్తికార్ సిక్సర్ల సునామికి సంబంధించిన విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఈ విడియోపై పాక్‌క్రికెట్ ఫ్యాన్స్‌తోపాటు ఆ జట్టు క్రికెటర్ సాదాబ్‌ఖాన్ కూడా ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. మా చిన్న అన్న ఇఫ్తికార్ క్రీడామంత్రి అని కూడా చూడకుండా ఉతికి ఆరేసాడు. మినిష్టరు కూడా తిరిగి పుంజుకుంటాడు అంటూ ట్వీట్‌చేసాడు. వాహబ్‌రియాజ్ ఇటీవలే పాకిస్థాన్‌లోని పంజాబ్‌ప్రావిన్స్‌కు క్రీడామంత్రిగా నియమితులయ్యారు. ఆయన బంగ్లాప్రీమియర్‌లీగ్‌లో ఆడుతుండగానే పాక్‌ప్రభుత్వంప్రకటించింది.



# దుబాయ్‌కేపిటల్స్ కెప్టెన్‌గా యూసుఫ్ పఠాన్

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ టి20 లీగ్‌లో దుబాయి క్యాపిటల్స్ తన కీలకనిర్ణయం ప్రకటించింది. తమ జట్టు కెప్టెన్సీ బాద్యతలనుంచి వెస్టిండీస్ స్టార్ ఆటగాడు రోవ్‌మాన్ పావెల్‌ను తప్పించింది. ఆతడిస్థానంలో టీమిండియా మాజీ ఆటగాడు యూసుఫ్ పఠాన్‌ను తమ జట్టు కొత్తకెప్టెన్‌గా ప్రకటించింది. దుబాయ్ కేపిటల్స్ మేనేజ్‌మెంట్ తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో ఈ సమాచారం ప్రకటించింది. ఇంటర్నేషనల్ టి20లీగ్‌లో మిగిలిన మ్యాచ్‌లకు దుబాయ్‌కేపిటల్స్‌కు యూసుఫ్ పఠాన్ సారథ్యం వహించనున్నాడు. కేపిటల్స్ ఆదివారం తమ చివరిలీగ్‌మ్యాచ్‌లో ముంబయి ఎమిరేట్స్‌తో తలపడుతోంది. ప్రస్తుతంపాయింట్లపట్టికలో ఐదోస్థానంలో ఉన్నట్లు దుబాయ్ కేపిటల్స్ ప్రకటించింది. ఈ టోర్నీలో రోవ్‌మాన్ పావెల్ అద్భుత వ్యక్తిగత ప్రదర్శనలతోపాటు జట్టును కూడా విజయపథంలో నడిపించాడు. అయినాకూడా పావెల్‌ను జట్టుపగ్గాల నుంచి దుబాయ్ మేనేజ్‌మెంట్ ఎందుకు తప్పించిందో వెల్లడించలేదు. ఇక యూసుఫ్ పఠాన్ విషయానికి వస్తే ఈ టోర్నీలో 8 మ్యాచ్ ఆడిన పఠాన్‌కేవలం 56 పరుగులుమాత్రమేచేసాడు.

# యుపిఐ లావాదేవీలు ఆల్‌టైమ్ రికార్డ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** ఐటి సేవల విభాగంలో భారత్ ముందంజలో ఉంది. టెక్నాలజీ వినియోగంలోనూ దూసుకుపోతోంది. జియో ఎంట్రీతో సామాన్యుడికి కూడా డిజిటల్ సేవలు




అరచేతిలోకి వచ్చేశాయి. ఐదేళ్ల క్రితంతో పోలిస్తే పేమెంట్స్ విధానంలో విపరీతమైన మార్పులు వచ్చాయి. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) ప్రవేశంతో చెల్లింపుల దిశ మారి పోయింది. ఎంతగా అంటే 2021-22లో దేశంలో జరిగిన అన్ని డిజిటల్ లావాదేవీల్లో సగానికిపైగా యుపిఐ ద్వారా చేసినవే అంటే అర్థం చేసుకోవచ్చు. తీరా ఈ విధానాన్ని ప్రవేశపెట్టింది కేవలం 6యేళ్ల క్రితమే కావడం విశేషం. ఈ సారి బడ్జెట్ ముందు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేను గమనిస్తే, భారతీయుల జీవితాల్లోకి యుపిఎ ఎంతగా చొచ్చుకుపోయిందో తెలుస్తోంది. 2019లో మొత్తం 3వేల కోట్ల డిజిటల్ లావాదేవీలు జరగ్గా, యుపిఐ వాటా 17శాతం. కానీ 2022లో జరిగిన దాదాపు 9వేల కోట్ల డిజిటల్ చెల్లింపుల్లో యుపిఐ వాటా ఏకంగా 52శాతం. అంటే 126 లక్షల కోట్ల రూపాయల ట్రాన్సాక్షన్స్ ఈ పద్ధతి ద్వారా జరిగాయన్న మాట. 2019-2022 మధ్యకాలంలో జరిగిన లావాదేవీల్లో 115 శాతం పెరుగుదల నమోదైంది. ట్రాన్సాక్షన్స్ విలువ 121 శాతం పెరిగింది. డిసెంబరు 2022లో అత్యధికంగా 782 కోట్ల లావాదేవీలతో, 12.8 లక్షల కోట్ల విలువైన నగదు బదలీలు జరిగినట్లు సర్వే వెల్లడించింది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి 9 నెలల్లోనే దాదాపు 3వేల కోట్ల లావాదేవీలు జరిగి నట్లు తెలిపింది. వీటి విలువ 21.7లక్షల కోట్ల కంటే ఎక్కువని పేర్కొంది. గతేడాది చివరి నాటికి 380 కంటే ఎక్కువ బ్యాంకులు యుపిఐలో భాగం కాగా, ఐదేళ్ల క్రితం కేవలం 35 మాత్రమే ఉన్నాయంది. ఈవై సర్వే ప్రకారం, 87 శాతం ఫిన్‌టెక్ స్వీకరణ రేటుతో భారత్ ముందంజలో ఉంది. ప్రపంచ సగటు 64తో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. ప్రభుతనం, ఆర్‌బిఐ తీసుకుంటున్న చర్యలే ఇందుకు కారణమని తెలుస్తోంది. రిటైల్ ఫ్లాట్‌ఫారంలు, ఇ-కామర్స్ లావాదేవీలతో సహా సెక్యూరిటీలలో చెల్లింపులకు యుపిఐను అనుమతిస్తున్నారు. పది దేశాలకు చెందిన ఎన్ఆర్ఐలు కూడా మొబైల్ నంబర్ లేకుండా యుపిఐ వినియోగించు కోవచ్చని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తాజాగా ప్రకటించింది.

# ఆ 3 బ్యాంకుల నుంచే అదానీకి రూ.40వేల కోట్లు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ సంస్థలపై అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఇచ్చిన నివేదిక సంచలనం రేపుతున్న విషయం విదితమే. అవకతవకలు జరిగా యన్న నివేదికతో అదానీ గ్రూప్ సంస్థల షేర్లు భారీగా పతనమై గౌతమ్ అదానీ సంపద లక్షల కోట్లు కరిగి పోయింది. ప్రపంచ కుబేరుల జాబితాలోనూ పడిపోయారు. ఈ క్రమం లో అదానీ గ్రూప్ సంస్థలకు దేశీయ బ్యాంకులు ఇచ్చిన రుణాలు, పెట్టుబ డులపై చర్చ జరుగుతోంది. వేల కోట్లు



నష్టపోయే ప్రమాదం ఉందన్న వార్తల నేపథ్యంలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రంగంలోకి దిగింది. ఈ మేరకు ఓ ప్రకటన చేసింది. అదానీ గ్రూప్‌లోని వివిధ సంస్థలకు దేశంలోని మూడు పెద్దబ్యాంకులు కలిపి మొత్తం రూ.40వేల కోట్లు రుణాలు అందించినట్లు వెల్లడించింది. అయితే అదానీ సంక్షోభంతో సమస్య తలెత్తుతుందని అటు బ్యాంకులు, ఇటు ఆర్‌బిఐ ఎలాంటి ఆందోళన చెందక పోవడం విశేషం. అదానీ గ్రూప్ కంపెనీలకు మూడు అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకులు వాటి రుణాల్లో మొత్తం 0.8 శాతం అందించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. దేశీయ అతిపెద్ద లెండర్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఒక్కటే అదానీ గ్రూప్ సంస్థలకు రూ.27 వేల కోట్లు ఇచ్చినట్లు వెల్లడించింది. అలాగే బ్యాంకు ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంకు వరుసగా రూ.5,380 కోట్లు, రూ.7వేల కోట్లు అందించాయి. అయితే ఎస్‌బిఐ, పిఎన్‌బిలు అదానీ గ్రూప్‌కు తమ ఎక్స్‌పోజర్‌ను స్పష్టంగా చెప్పగా, బ్యాంకు ఆఫ్ బరోడా దానిని వెల్లడించడానికి నిరాకరించింది. అయితే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అనుమతించిన గ్రూప్ ఎక్స్‌పోజర్‌లో ఇది నాలుగవదిగా పేర్కొంది.

# వాణిజ్యం

# ట్విట్టర్ బ్లూటిక్ సబ్‌స్క్రైబర్లకు ఆదాయం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 5:** ట్విట్టర్ తన బ్లూటిక్ చందాదారులకు సంతోషకర విషయం చెప్పింది. ట్విట్టర్ బ్లూ టిక్ సబ్‌స్క్రిప్షన్ తీసుకున్న వారి పేజీల నుంచి వచ్చే ప్రకటనల ఆదాయంలో వారికి కూడా కొంత పంచనుంది. ఈ విషయాన్ని ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్ ప్రకటించారు. ట్విట్టర్ క్రియేటర్లకు ఆదాయాన్ని పెంచడం కోసం మస్క్ ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. "నేటి నుంచి ట్విట్టర్ ప్రకటనల రూపంలో వచ్చే ఆదాయాన్ని క్రియేటర్లకు, వారి రిప్లయ్ థ్రెడ్స్‌లో ప్రదర్శితమయ్యే ప్రకటనల రూపంలో పంచనున్నాం. దీనికి అర్హత పొందాలంటే సంబంధిత ట్విట్టర్ యూజర్ తప్పనిసరిగా బ్లూటిక్ వెరిఫైడ్ అయి ఉండాలి" అని మస్క్ ట్వీట్ చేశారు. ట్విట్టర్ బ్లూటిక్ అన్నది చెలినంపుల సేవ. ఈ పెయిడ్ చందాదారులకు 60 నిమిషాల దీర్ఘ నిడివి విడియోలు అప్‌లోడ్ చేసుకోవడంతో పాటు అధిక రిజల్యూషన్ ఫోటోలు, 2జిబి సైజ్ ఉన్న ఫైల్స్‌ను అప్ లోడ్ చేసుకునేందుకు అనుమతి ఉంటుంది. ట్విట్టర్ తాజా నిర్ణయాన్ని సానుకూల చర్యగా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ నిర్ణయం కేవలం ట్విట్టర్ క్రియేటర్లకే కాకుండా ప్లాట్ ఫామ్‌కు కూడా లాభిస్తుందని భావిస్తున్నారు. ఆదాయం పంచడం వల్ల మరింత మంది క్రియేటర్లు




ట్విట్టర్ ప్లాట్‌ఫామ్‌కు ఆకర్షితులు అవుతారని చెబుతున్నారు.

# గ్రాట్యుటీ పొందాలంటే అయిదేళ్లు పనిచేయాల్సిందే !

**ముంబై, ఫిబ్రవరి 5:** పది మంది కన్నా ఎక్కువ ఉద్యోగులు ఉన్న ప్రైవేట్ కంపెనీలో పని చేసే ఉద్యోగి, ఐదేళ్లపాటు నిరంతరం సేవలు అందించిన తర్వాత గ్రాట్యుటీ ప్రయోజనాలను క్లెయిమ్ చేసుకోవచ్చని గ్రాట్యుటీ




చెల్లింపుల చట్టం 1972 చెబుతోంది. అంటే ఒక ఉద్యోగి ప్రభుత్వ లేదా ప్రైవేట్ రంగంలో అయిదేళ్ల కంటే ఎక్కువ కాలం పనిచేస్తే, అటువంటి పరిస్థితిలో అతను గ్రాట్యుటీ ప్రయోజనం పొందే అవకాశం ఉంటుంది. ఈ మొత్తాన్ని ఉద్యోగి పదవీ విరమణ లేదా ఉద్యోగాన్ని విడిచిపెట్టినప్పుడు తీసుకోవచ్చు. గ్రాట్యుటీ చట్టం 1972 ప్రకారం ఒక వ్యక్తి ఒక కంపెనీలో అయిదేళ్లు నిరంతరాయంగా పని చేయకుంటే గ్రాట్యుటీ పొందలేరు. అయితే 5 సంవత్సరాల వ్యవధిని పూర్తి చేయకుండానే, ఉద్యోగి గ్రాట్యుటీ మొత్తాన్ని పొందవచ్చు. కానీ కొన్ని నియమాలు ఉన్నాయి. ఒక ఉద్యోగి ప్రమాదం కారణంగా మరణిస్తే అలాంటి పరిస్థితుల్లో గ్రాట్యుటీ మొత్తాన్ని పొందవచ్చు. అంతేకాకుండా ఒక ఉద్యోగి ప్రమాదంలో అంగవైకల్యం పాలై, మళ్లీ పని చేయలేక పోతే అతను గ్రాట్యుటీ మొత్తాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు. ఉద్యోగంలో చేరేటప్పుడు, కంపెనీ ప్రతి ఉద్యోగికి ఫారమ్ ఎఫ్ ఇస్తుంది. దీని తర్వాత మీరు గ్రాట్యుటీని క్లెయిమ్ చేసుకోవచ్చు. మరోవైపు ఫిక్స్‌డ్ టర్మ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఒక యేడాది సర్వీస్ అందించిన తర్వాత గ్రాట్యుటీ క్లెయిమ్ చేసుకునేలా కేంద్ర ప్రభుత్వం మార్పులు చేస్తోందని తెలిసింది. ఇదే నిజమైతే ప్రైవేట్ ఉద్యోగులు ఒక యేడాది సర్వీస్ పూర్తి కాగానే గ్రాట్యుటీని క్లెయిమ్ చేసుకునే అవకాశం ఉంటుంది.

# అదానీని వణికిస్తున్న హిండెన్‌బర్గ్

**ముంబై, ఫిబ్రవరి 5:** ఆయన ప్రపంచ కుబేరుడు, ఆసియాలోనే రిచెస్ట్ పర్సన్ అదానీ అంటూ ప్రకటనలు వచ్చిన విషయం విదితమే. అయితే కాదు అతనిది సక్రమ సంపాదన కాదు అంతా అక్రమ సంపాదనే అంటూ ఓ రిపోర్ట్ బయటకొచ్చిన విషయం విదితమే. ఓ సంస్థ రెండేళ్లపాటు రీసెర్చ్ చేసి అదానీ అక్రమ ఆస్తులకు సంబంధించి రిపోర్టును బయటపెట్టింది. దీంతో అదానీ షేర్లు భారీగా పడిపోయాయి. దీంతో ఇప్పుడు ఆ సంస్థ, ఆ సంస్థను స్థాపించిన వ్యక్తి పేరు ప్రపంచవ్యాప్తంగా వినబడుతోంది. అదానీ గత 30యేళ్లుగా అనేక దేశాల్లో మనీలాండరింగ్‌కు పాల్పడుతూ సెల్ కంపెనీలను సృష్టించి తప్పుడు డాక్యుమెంట్లతో తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తూ వచ్చాడంటూ హిడెన్‌బర్గ్ రీసెర్చ్ వివరాలతో పాటు బయటపెట్టింది. దీంతో ఒక్కసారిగా అదానీ షేర్లు భారీగా పడిపోయాయి. భారీగా నష్టం వాటిల్లింది. దీంతో హిడెన్‌బర్గ్ రిపోర్టు పేరు ప్రపంచవ్యాప్తంగా వినబడుతోంది. అంతేకాకుండా, తప్పుడు పత్రాలు సృష్టించి ఇన్వెస్టర్లను మోసం చేసి షేర్ విలువను పెంచుకునే లిస్టెడ్ కంపెనీలకు హిడెన్‌బర్గ్ రిపోర్ట్ అనేది ఒక డెత్ వారెంట్ లాగా మారింది. అమెరికాలోని న్యూయార్క్‌కు చెందిన నాదర్ అండెర్ సన్ అనే 37 యేళ్ల వ్యక్తి హిడెన్‌బర్గ్‌ను స్టార్ట్ చేశాడు. స్టాక్ మార్కెట్లో జరిగే మోసాలను బయటపెట్టి ఇన్వెస్టర్లను కాపాడడమే ఈ హిడెన్‌బర్గ్ లక్ష్యం. నికోలా, క్లోవర్ హెల్త్, కండి, లార్డ్ స్టాన్ మోటార్స్, టెక్నో గ్లాస్ కంపెనీల మోసాలను కూడా బయటపెట్టి ఇన్వెస్టర్లను కాపాడింది ఈ హిడెన్ బర్గ్.



అదానీ గ్రూప్‌పైన కూడా ఈ హిడెన్‌బర్గ్ రీసెర్చ్ చేసింది. మొత్తం రెండేళ్లపాటు రీసెర్చ్ ఆధారాలతో సహా మొత్తం 106 పేజీల రిపోర్ట్‌ను జనవరి 24న బయటపెట్టింది. దీంతో అదానీ గ్రూప్ షేర్లు క్షీణిస్తూ వస్తున్నాయి. కేవలం 3 రోజుల్లోనే అదానీ గ్రూప్ షేర్లు రూ.5 లక్షల కోట్లు నష్టపోయాయి. దీంతో హిడెన్‌బర్గ్ పేరు, దానిని స్థాపించిన నాదన్ పేరు కూడా ప్రపంచ వ్యాప్తంగా వినబడుతోంది. నాదర్ అండెర్ సన్ కనెక్టికట్ యూనివర్సిటీ నుంచి ఇంటర్నేషనల్ బిజినెస్‌లో చదివాడు. ఫాక్ట్ సెట్ రీసెర్చ్ సంస్థలో అండెర్ పనిచేశారు. నాదర్ అండెర్ సన్ అంబులెన్స్ డ్రైవర్‌గా కూడా పనిచేశాడు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.